Vol. I

Book – 4

28th June, 1984
(Thursday)
7 Ashadh, 1906, S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. | Oral Answers To Questions | 327 |
| 2. | Short Notice Questions And Answers | 354 |
| 3. | Written Answers To Questions | 362 |
| 4. | Business of The House | 377 |
| 5. | Announcement<br>Re: Arrest and release of Sri B. Seshaseyana Reddy, M. L. A. | 379 |
| 6. | Business Of The House | 379 |
| 7. | Matter Under Rule: 329<br>Re: collection of Donations in T. T. Is and I. T. TS. | 384 |
| 8. | Calling Attention Matters | |
| | Re: Transfer of Teachers in Vinukonda Samithi | 393 |
| | Re: Filling Up the Posts and Enquiry into the Expenditure of Srikrishna Devaraya University | 403 |
| 9. | Papers Laid on the Table | 407 |
| 10. | Paper Placed on the Table | 408 |

(Contd. on 3rd Cover)

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
At Janatha Printers, ONGOLE.

THE

ANDHRA PRADESH LAGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | ...... | Sri T . Satyanarayana |
| Deputy Speaker : | ...... | Sri A.Bheem Reddy |
| Panel of Chairman | ...... | 1. Sri D. Narayana Swamy<br>2. Sri E. Vasudeva Rao<br>3. Sri M. M. J. Thomas Chowdary<br>4. kumari K. Prasuna<br>5. Sri Mandali VenKata Krishna Rao<br>6. Sri P. Ramachandra Reddy |
| Secretary | ...... | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries | ...... | Sri C. VenKatesan<br>Sri N. Pattabhi Rama Rao |
| Assistant Secretaries | ...... | 1. Sri P. Satyanarayana Sastry<br>2. Sri P . V . K . LN. V . Raghava sarma<br>3. Sri K.V.N . Appa Rao<br>4. Sri V. V. Subrahmanyam<br>5. Sri V V. Bhaskara Rao<br>6. Sri S. Suryanarayana Murthy |
| Chief Reporter | ...... | Smt. M. V. S. JayalaKshmi |

## C O N T E N T S — (Contd.)

Government Bills

Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess Bill, 1984. (Introduced)

Andhra Pradesh (Andhra Area) Drugs (Control) Repeal Bill, 1984 (Introduced)

Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1983 (withdrawn)

Short Discussion on the Statement Made By the Chief Minister on 25-6-1984 on His Visit to United States of America.

—.—

# THE
# ANDHRA PRADESA LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REAORT

Fourth Day of the Fifth Session of
The Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, The 28th June, 1984

The House met at Half-past Eight of the Clock

( Mr Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS

### Bus Shelters

1—

★4339 (R) Q — Sarvasri G Venkataswamy Naidu, (Kadiam), :. Vasudeva Rao (Visakhapatnam-II), A. Venkata Satyanarayana Palakole) and N. Venkataratnam (Guntur-II) :— Will the Minister or Transport be pleased to state :

(a) whether it is a fact that the public are experiencing inconvenience for want of minimum facilities where the R. T. C. Shelters are provided in the villages; if so, the action taken by the Government;

(b) whether the boards showing the timings of arrival and departure of the buses are displayed at the R. T C. Shelters; if not, the action taken by the Government;

(c) whether it is a fact that the R. T. C. buses are being stopped in villages according to the will of the driver-conductor; if so, the action to be taken by the Government; and

(d) whether it is a fact that a Controller is posted at some important bus shelters; if it is done so, unemployment problem can be solved to certain extent in the State; what is the decision to be taken by the Government in this regard ?

రవాణాశాఖమంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణ) :—

ఎ) రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల కోసం వేచివుండే ప్రయాణీకులు ఎండా, వానవల్ల ఇబ్బందులకు గురికాకుండా వారికి రక్షణ కల్పించేందుకు ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలలో మార్గ మధ్యంలో గల గ్రామాలలో, రోడ్డుప్రక్క షెల్టర్లు మాత్రమే నిర్మిస్తున్నది, షెల్టర్లు నిర్మించిన గ్రామాలలో ఇతర సౌకర్యాలు సమకూర్చుదానికి వీలుకాదు. ఆ షెల్టర్లు నిర్మించి వాటిని శుభ్రంగా ఉంచే విషయంలో కృషిలో గ్రామపంచాయతీలపై బాధ్యతకూడా ఉంది. కాబట్టి, పంచాయతీలు ఇతర సౌకర్యాలుకూడా కల్పించే విషయంలో శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది.

బి) ముఖ్యమైన గ్రామాలలోను రాకపోకలు ఎక్కువగా వుండే కేంద్రాల వద్ద బస్సుల రాకపోకల సమయాలను తెలిపే బోర్డులను సంస్థ ఏర్పాటు చేసింది. సంస్థ నిర్మించిన బస్ స్టేషన్ల వద్ద మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలు నిర్వహించే బస్‌స్టాండుల వద్ద ఇటువంటి బోర్డులు ఉన్నాయి.

సి) లేవండీ. బస్సులను నిర్ణీత స్టాపులలో మాత్రమే ఆపాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

డి) రోడ్డు రవాణా సంస్థ పెద్ద కూడళ్లలో బస్సులను క్రమబద్ధంగా నడిపించుటకు కంట్రోలర్లను నియమించడం అయినది. తరువాత రోడ్డు రవాణా సంస్థలలో బస్సులతో పోల్చిన ఎడల మన రోడ్డు రవాణా సంస్థలో వుద్యోగులు ఎక్కువగా వున్నారు. ఈ నిష్పత్తి తగ్గించుటకు మన ఆర్. టి. సి. వారు అన్ని విధాల ప్రయత్నం చేయుచున్నారు. డ్రైవర్లు, కండక్టర్లు తప్ప తదితర కాటగరీలలో తీసుకోవడం లేదు. అందువలన కంట్రోలర్ల సంఖ్యను పెంచుటకు సాధ్యపడదు.

శ్రీ జి. వెంకటస్వామినాయుడు :— అధ్యక్షా, ఇప్పుడు గ్రామాలలో ముఖ్యమైన కేంద్రాలలో బస్సు షెల్టర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ షెల్టర్లను ఏర్పాటు చేసేటప్పుడు కూడా నాలుగు గ్రామాలకు సెంటర్ అయిన గ్రామాలలోనే ఈ షెల్టర్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాంటి షెల్టర్స్‌లో ముఖ్యంగా మరుగు సౌకర్యం కావలసిన అవసరం వుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు కావలసిన మరుగు సౌకర్యాలు చేయవలసినదిగా కోరుతున్నాను. ఇట్లాంటివి ఏమీ ఏర్పాటు చేయడం లేదని మంత్రివర్యులు అన్నారు. చాలా అవసరం కాబట్టి ఆ విషయాన్ని మరొక్కసారి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా గ్రామాలలో ప్రతి షెల్టర్ దగ్గర టైమ్ టేబుల్ చాలా అవసరం. టైమ్‌టేబుల్ లేక

ప్రయాణీకులు చాలా ఇబ్బందిపడుచున్నారు. ఆ విషయాన్ని కూడా అలోచించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, ప్రతి షెల్టరు దగ్గర ఒక ఉద్యోగిని నియమించడం సాధ్యపడదు. ఈపాటికే ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా వున్నది. ఇకపోతే టైమ్ టేబుల్ తెలిపే బోర్డులుమాత్రం స్టార్టింగ్ పాయింట్‌లో ఎలాగైనా ఉంటుంది. ఎండింగ్ పాయింట్ ఎక్కడో అక్కడ కూడా ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటస్వామినాయుడు :— ఈ షెల్టర్స్ దగ్గర కాపలా అంటూ లేకపోతే షెల్టర్సును చూసేది ఎవరు? షెల్టర్‌ను శుభ్రపరచేది ఏవరు?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అందుకే గ్రామపంచాయితీలకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నాము. ఇప్పుడు షెల్టర్స్ కట్టాలన్నా గ్రామ పంచాయితీలకే డబ్బు ఇవ్వడం జరుగుతున్నది. వారే దాని యాజమాయిషీకూడా చూసే ఏర్పాటు చేశాము. ప్రతి అడవులలో కూడలివద్ద వున్న ఈ షెల్టర్సు రేకులు ఇవన్నీ పోతున్నవి. రక్షణ లేకుండా వున్నది. అందుకని ఆ విధంగా చేస్తే బాగుంటుందనే అభిప్రాయంతోటి నిర్ణయం తీసుకున్నాము.

శ్రీ ఏన్. వెంకటరత్నం (గుంటూరు-2) :— అధ్యక్షా, ఈ ప్రయాణీకుల సౌకర్యం విషయంలో మన కార్పోరేషన్‌వాళ్ళు చూపుతున్న అశ్రద్ధ చాలా విచారకరంగా, దారుణంగా ఉన్నది. వీటిమీద ఏమన్నా కంప్లైంట్స్ చేస్తే అక్కడ కార్పోరేషన్ వాళ్ళకు వ్రాస్తే కనీసం వాళ్ళు సమాధానం కూడా ఇవ్వరు. మంత్రిగారు చెప్పినా ఆయనమాట కూడా వినరు. దీని పరిష్కారం ఏమిటో కనబడటం లేదు. దీనికి అడ్వయిజరీ కమిటీలు వున్నాయి. అందులో నాన్ అఫిషియల్స్ ఎవరు లేరు. అంతా అఫిషియల్సే. అందులో వుంటే ప్రజల సౌకర్యాలు, అసౌకర్యాలు వాళ్ళకు చెప్పే నాథుడే వుండరు. కాబట్టి అమెండుమెంటు చేయవలసిన అవసరం వున్నది. ఇక్కడ 'సి' లో నిర్ణీతమైన స్టాపుల దగ్గరే బస్సులు ఆపుతున్నామని చెప్పారు. నిర్ణీతమైన స్టాపు అంటే ఆర్. టి. సి. లో పనిచేసే స్టాఫ్ గనుక బస్సు ఎక్కాలన్నట్లయితే ఎక్స్‌ప్రెస్ బస్సు అయినా సరే ఎక్కడబడితే అక్కడ ఆగుతుంది. అదే ప్రయాణీకులు గనుక అత్యవసరమైన పని వుండి ఒక్క నిమిషం బస్సు ఆపమని అడుగుతే ఇది ఏమన్నా ఎద్దులబండి అనుకున్నావా, ఎక్కడపడితే అక్కడ ఆపడానికి అని ఆపకుండా బస్సును తీసుకువెళ్ళతారు. ప్రయాణీకుల విషయంలో కార్పోరేషన్ వాళ్ళు ఈ రకమైన పద్ధతిలో ప్రవర్తిస్తున్నారు. వీటన్నిటికి మంత్రిగారు

ఒక మార్గం చెప్పాలి. వాళ్లు మంత్రిగారితో ఏ మాట చెప్పుతారో అదే చేసేటట్లు ఉండాలి. కాబట్టి ఆ కమిటీని ఇప్పటికి రీ కాన్స్టిట్యూట్ చేసి నాన్ అఫిషియల్స్కు అందులో ప్రవేశం ఇస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, క్యూలో ఇబ్బందులు, మర్యాద శ్రద్ధాశక్తులు కల్పించేందుకు ఇప్పుడు ఆర్. టి. సి. వారు ఆలోచిస్తున్నారు. ఈ సంవత్సరం అదే విధంగా పనిచేస్తున్నారు. ఇకపోతే కమిటీలో నాన్ అఫిషియల్స్ను వేసే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఇది ప్రాసెసింగ్లో వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. వెంకటరత్నం :— ప్రాసెసింగు అంటే సమావేశం మొదలయి నప్పుడే ప్రాసెసింగులో పెట్టారు. ఎంతకాలం ప్రాసెసింగు? ఎంత కాలానికి అవుతుంది?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— కొద్దిరోజులలో అయిపోతుంది.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :— అధ్యక్షా, పెద్ద, పెద్ద బస్సు స్టాపులలో బస్ షెల్టర్సు వున్నాయి. కొన్ని రోడ్సైడ్ గ్రామాలలో కూడా బస్సు సెల్టర్సు వున్నవి. ఎన్ని బస్సు షెల్టర్సు ఉన్నాయో మంత్రిగారికి తెలుసు. ఈ బస్సు షెల్టర్సు విషయం గ్రామ పంచాయితీలకు అప్పగించామని చెబుతున్నారు. ఎప్పటి నుంచి అప్పగించారు? కనీసం యూరినల్స్కు పోవడానికి కూడా అవకాశం లేని బస్సు షెల్టర్సు ఎన్నో వున్నాయి. మరి అటువంటిచోట్ల ఒక పథకం ద్వారా కనీస సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా యోచన చేస్తున్నదా? రెండవది ప్రభుత్వం వారు లగేజ్ చార్జెస్ పెంచారు. లగేజ్ చార్జెస్ పెంచినందు వలన ప్రయాణీకుల మీద ఎక్కువభారం పడింది. బస్సులు అడవి ప్రాంతాలలో నుండి వస్తూ ఉన్నప్పుడు డ్రైవర్స్ అక్కడవున్న కర్రలు, వంట చెరకు బస్సుమీద వేసుకుని రావడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది. ఇప్పటికయినా ప్రజల కనీస అవసరాలను దృష్టిలోపెట్టుకుని ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— ఆర్. టి. సి. లో లోపాలు వున్న విషయం వాస్తవమే. అవన్నీ సరిచేయడానికి ఆ సంస్థ పని చేయుచున్నది. ఇప్పుడు ఇచ్చే షెల్టర్లు అన్నీ కట్టించడం, శుభ్రపరచడం మొదలయినవన్నీ గ్రామ పంచాయితీల ద్వారానే చేసే ఏర్పాట్లు జరుగుచున్నవి. ఈసారి 12 లక్షల రూపాయలు కేటాయించి

నారు. ఇకపోతే షెల్టర్సు తక్కువున్నవని అన్నారు. అది నిజమే. పోయిన సంవత్సరం 4 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ సంవత్సరం 8 కోట్ల రూపాయలు ఈ సౌకర్యాలకొరకు అదనంగా కేటాయించడం జరిగింది.

శ్రీ జె. సత్యనారాయణరాజు (గజపతినగరం) :— అధ్యక్షా, ఉదాహరణకు విజయనగరంలో కాంప్లెక్స్ ఒకటి కట్టారు. కాంప్లెక్స్‌లోని ఎంక్వయిరీ కౌంటర్‌లో మనిషిలేడు. ఏదయినా ఎంక్వయిరీ కావలసి వెళ్ళి అడిగితే ఆర్. టి. సి. డిపోకు వెళ్ళి అడగమంటున్నారు. అలాగే విశాఖపట్టణం కాంప్లెక్స్‌కు వెళ్ళి అడగమంటున్నారు. ఈ కాంప్లెక్స్‌లో కనీసం యూరినల్స్, లావెట్రీస్ క్లీన్‌చేసే వాళ్లు లేరు. యూరినల్స్‌కు వెళ్ళినవాళ్ళు చాలా బాధపడుచున్నారు. దానిని ఏమైనా రెక్టిపై చేసే ప్రతిపాదన వుందా ?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— పరిశీలిస్తాము.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :— అధ్యక్షా, మొదటి విషయం ఏమిటంటే పి. డబ్ల్యు. డి. రోడ్ల మీద రోడ్లను బాగుచేయడానికి గ్యాంగ్‌మెన్ వుంటున్నారు. వారికి రోడ్ల మీద బస్ షెల్టర్లు బాగుచేసే పని అప్పగించకూడదా ? రెండవ విషయం మునిసిపాలిటీలలోను గ్రామపంచాయితీలలోనూ, వున్న బస్ షెల్టర్లను వాళ్లు విధిగా పరిశుభ్రంచేసే విధంగా పెడితే తప్పు జరుగదు, కాబట్టి ఆ పద్ధతి తీసుకు వస్తారా ? వరంగల్ మునిసిపాలిటీ, నరసంపేట వంటి గ్రామ పంచాయితీలలో బస్ డిపోస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. బస్ షెల్టర్సు మొదలు పెట్టడం మధ్యలో నిర్మాణం ఆగిపోవడం జరుగుతోంది. కారణం డబ్బు లేదంటున్నారు. వీటిని ఏవిధంగా ఎంతకాలంలో పూర్తిచేస్తారు ?

శ్రీ యస్. సత్యనారాయణ :— అధ్యక్షా, ఓంకార్‌గారు చెప్పిన సలహా బాగుంది. గ్యాంగ్‌మెన్‌కు అప్పగించే విషయం ఆలోచన చేస్తాము. చట్టపరంగా కూడా గ్రామ పంచాయితీలకు యిచ్చే ఏర్పాట్లకు కూడా ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. మధ్యలో చాలా వాటి నిర్మాణం ఆగిపోయింది కట్టలేదంటున్నారు. డబ్బులోపం బాగా వుంది. 1977 నుంచి 1979 వరకూ వేసినవి వరుసగా నిలుపు కుంటూ వస్తున్నాము. సాధ్యమయినంత త్వరలో కుంటుపడిన పనులను పూర్తి చేస్తాము.

శ్రీ యస్. రాఘవరెడ్డి (నెక్కెకల్) :— డిపోకు బస్సులను బట్టి యిన్ని కిలో మీటర్లు రన్ చేయాలనే సూత్రం పెట్టారు. దీనివల్ల ఏం జరుగుతుందంటే వల్లె

టూరుకు వున్నదే ఒక ట్రిప్, అదికూడా ప్రొద్దున వెడితే సాయంత్రం వస్తుంది, అలాంటి ట్రిప్పులు పది రద్దుచేసి ఒకటే ట్రిప్ హైదరాబాదుకు వేస్తారు. అలా ఐతే కిలోమీటర్లు కలిసి వస్తాయి. అంతే తప్ప పల్లెటూర్లకు ఉన్న ఒకే ఒక ట్రిప్ రద్దు చేస్తే ఎంత యిబ్బంది అవుతుందనేది ఆలోచించరు. పల్లెటూళ్ళకు బస్ నడపడం డ్రైవర్లకు కూడా యిష్టం వుండదు. అందువల్ల పెద్ద పెద్ద టౌన్లకు బస్‌లు వేసి దాన్ని పూడ్చుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే ట్రిప్ వున్న పల్లెటూరికి ఎలాంటి పరిస్థితులలోనూ ఆ ట్రిప్ కాన్సిల్ చేయకూడదని ఆదేశాలు యిస్తారా? అలా చేస్తే శిక్షిస్తామని ఆదేశాలు యిస్తే తప్ప అమలు జరిగే పరిస్థితిలేదు. ఈ కిలోమీటర్ పద్ధతి పెట్టి యిన్ని కిలోమీటర్లు పూర్తి చేయాలనేది సక్రమమైనది కాదు. రోజూ నడిచే బస్‌లు తప్పక నడపాలనే ఆదేశాలు యిస్తే తప్ప యీ పద్ధతిలో మార్పు రాదు.

శ్రీ యస్. సత్యనారాయణ :— తప్పకుండా ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. దీనికి కమ్మర్షియల్ మరియు సర్వీస్ యీ రెండూ చేయవలసిన అవసరం వుంది. ఈ రెండింటిని కాపాడుకొనవలసిన బాధ్యత ఆర్. టి. సి. కి వుంది. వీటిని కాపాడుకొనే పరిస్థితి కల్పించడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— కమర్షియల్ అని అన్నారు. ఆ పేరుతో వున్న ఒక్క ట్రిప్ క్యాన్సిల్ చేస్తే ఆ గ్రామ పరిస్థితి ఏమిటి?

శ్రీ యస్. సత్యనారాయణ :— ఇప్పుడు పెద్ద పెద్ద గ్రామాల మధ్య మెయిన్ రూట్లమీద షటిల్సు నడపాలనే నిర్ణయం ఆర్. టి. సి. తీసుకుంది. అందుకు అవసరమయ్యే కార్యక్రమం జూలై నుంచి మొదలు పెడుతున్నాము. రాఘవరెడ్డిగారు సూచించిన విధంగా తప్పకుండా ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. పల్లెటూళ్ళకు ట్రిప్పు క్యాన్సిల్ రాకుండా చూస్తాము.

శ్రీ కె. పి. రెడ్డయ్య (ఉయ్యూరు) :— ఈ ఆర్. టి. సి. వాళ్ళకు ఆర్. అండ్ బి. డిపార్టుమెంటువాళ్ళకు అవినాభావ సంబంధం లేనట్లుగా కనబడుతుంది. ఎందుకంటే మేము ఎన్నిసార్లు ఉత్తరాలు వ్రాసినా మంత్రిగారు గానీ, డిపార్టుమెంటు వారు గాని యీ రోడ్డు మంచిగా లేకపోవడంవల్ల బస్‌లు నడపలేక పోతున్నామంటారు. ఈ ఆర్. టి. సి. మరియు యీ ఆర్ అండ్ బి వాళ్ళ ఒక దగ్గర కూర్చొని యీ రోడ్డు ముఖ్యమైనది, దీనిమీద ఫలానా బస్ నడపడానికి రోడ్డు రిపేర్

చేసి యిస్తారా అని, అడగడానికి ఏమైనా యిబ్బంది వున్నదా ? ఇక రెండవది షెల్టర్సు ఎన్నోచోట్ల లేవు అంటున్నారు. షెల్టర్సు వున్న చోట్ల సౌకర్యాలు సరిగా లేవు అంటున్నారు. షెల్టర్సు లేనిచోట తప్పక షెల్టర్సు కడతారా ? ఉదాహరణకు మా మంతెన, మహదేవపల్లిలో షెల్టరు లేదు. ఈ షెల్టర్సు నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తారా ?

శ్రీ యస్. సత్యనారాయణ :— ఆ ప్రయత్నం లోనేకదండీ పోయిన సంవత్సరం రూ. 4 కోట్లు వుంటే యీ సంవత్సరం రూ. 6 కోట్లు కేటాయించాము. తాహతుకు మించిన అవసరం వుంది కాబట్టి ఆ అవసరాన్ని అందుకునే ప్రయత్నం సంస్థ చేస్తున్నది. గౌరవ సభ్యులు సలహా యిచ్చినట్లు జిల్లా పరిషత్ సభలో మీటింగ్‌లో వారందరూ వుంటారు కాబట్టి అక్కడే విషయం చర్చిస్తే సమన్వయం ఏర్పడుతుందని నా అభిప్రాయం.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో లగ్జరీ బస్‌లు నడపడం లేదు. రాష్ట్రంలోని యితర ప్రాంతాల్లో నడుపుతున్నారు. వుదాహరణకు భద్రాచలం నుంచి నిజామాబాద్, హైదరాబాద్ నుంచి అదిలాబాద్ అలాంటి దూర ప్రదేశాలు వున్నాయి. ఈ ప్రాంతాలలో లగ్జరీ బస్ ఒకటికూడా లేదు. మంత్రిగారు ఈసారి అయినా మా తెలంగాణా ప్రాంతంలో లగ్జరీ బస్‌లు వేయాలని కోరుతున్నాను.

శ్రీ యస్. సత్యనారాయణ :— అటువంటిది ఏమీ లేదండి. తప్పకుండా యిక్కడ కూడా నడిపించే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) :— మంత్రిగారు జూలై నుంచి గ్రామాలకు బస్‌లు నడుపుతామంటున్నారు. జూలైలో వర్షాల సంగతి వారికి తెలియదా, వారి డిపార్టుమెంటుకు తెలియదా ? నాకు ఒక విషయం అర్థం కావడంలేదు. అసలు బస్‌లు నడిచేదే జనవరి నుంచి జూన్ వరకు. మీకు మనవి చేసేది ఏమిటంటే విలేజ్ డెవలప్‌మెంటు స్కీము క్రింద చెన్నారెడ్డిగారి కాలంలో గ్రామ గ్రామానికి బస్సు పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. ఆ బస్‌లను ఎట్టి పరిస్థితిలోనూ క్యాన్సిల్ చేయకూడదని డైరెక్టుగా మీ క్రింది అధికారులకు ఆదేశాలు యిస్తారా, కావాలంటే హైదరాబాదు ట్రిప్ క్యాన్సిల్ చేసుకోండి. గ్రామాలకు వున్న ఒక్క ట్రిప్ క్యాన్సిల్ చేస్తే ప్రయాణీకులు బస్ షెల్టర్లలో ఎంతో గొడవ చేస్తున్నారు. ఈ విలేజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ స్కీము పునరుద్ధరించి డ్రైవర్ జీతాలు పోయినా కండక్టర్ జీతాలు పోయినా మీరు చెప్పిన ప్రకారం సంపాదనలో శిక్షణాలం మేము కడుతున్నాము కాబట్టి

ఈ బస్ ఈ రూట్‌లో పోవాలా వద్దా అనేది ఒక నియమం లేకుండా, మినిమంలేకుండా పోయింది కాబట్టి మీరు గ్రామాలకు బస్‌లు రద్దు చేయకుండా తప్పకుండా నడపాలని ఆదేశాలు యిస్తారా ?

శ్రీ యస్. సత్యనారాయణ :— అధ్యక్షా, స్కీములకేమి, బహుళంగా వేసు కోవచ్చు. ఇంటింటికి దీపం, గ్రామ గ్రామానికి బస్సు, యివన్నీ చేయడానికి తాహతు సరిపోవద్దా ? అయినా అవి వారికాలంలోనే కుంటుపడ్డాయండీ. ఇప్పుడు ఈ ప్రభు త్వం వచ్చాక చాలా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది; రోడ్లు బాగుపడిన ప్రదే శాలకు బస్‌లు వెడుతున్నాయండి. జూలై నుంచి వేసే బస్‌లు ఆగవు. తప్పకుండా ప్రతికాలంలోనూ బస్‌లు నడిచేలా చూస్తాము.

శ్రీ సి. జంగారెడ్డి :— అధ్యక్షా, మరొక విషయం ఈ విలేజ్ లింక్ బస్‌లు ప్రత్యేకంగా జర్మనీ నుంచో లేక జపాన్‌నుంచో తెప్పించడం లేదుకదా. ఆర్. టి. సి. వారు రోడ్డు బాగాలేదని వ్రాసిన చోటనే ప్రయివేటువారు బస్‌లు నడుపుతున్నారు. వాట్ ఈజ్ ది కాజ్.

శ్రీ యస్. సత్యనారాయణ :— సర్కార్ బస్‌కు ప్రయివేటు బస్‌కు కొంత తేడా వుంటుంది.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని బూర్గంపహాడు, అశ్వారావుపేట మండల కేంద్రంగా కూడా కాబోతోంది. అక్కడ బస్ షెల్టర్లు కట్టడానికి, డబ్బుకూడా కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. డి. వో. లెటర్ పంపాము. కానీ సమాధానం లేదు. ఆరు నెలనుంచీ పంచాయత్ బోర్డు డబ్బు ఇస్తామన్నా, స్థలం ఇస్తామన్నా ఏమీ ఫలితము మాత్రం లేదు. కొత్తగూడెంలో పోస్ట్ ఆఫీసు సెంటర్ ముఖ్యమైనది. అక్కడి బస్‌స్టాండు కూలిపోయింది. రిపె యిర్స్ చెయ్యాలి. మనుషులు నిలబడడానికే వీలులేకుండా ఉంది. అటువంటి ముఖ్యమైన సెంటర్లలో అయినా బస్ షెల్టర్లను బాగుచేయాలి.

శ్రీ యస్. సత్యనారాయణ (సుజాతానగర్) :— అధ్యక్షా, సభ్యుడు వివ రాలు పంపితే చర్య తీసుకుంటాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ (సుజాతానగర్) :— అధ్యక్షా, మూడుమాసాల క్రితం ఇదే అసెంబ్లీలో జిల్లావారీగా రవాణా సౌకర్యాలు మెరుగు పరచడానికిగాను అదనంగా బస్సులు వేస్తామని చెప్పారు, కానీ ఇంతవరకూ ఏమీచర్య మాత్రంలేదు.

కాలదోషం పట్టినట్లుగా ఉంది. ఖమ్మం డిపోనుండి బస్సులలో ఇసుక రద్దీ వున్న బందించబడి జైలులో కూర్చున్న విధంగా రావలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తామని చెప్పడమే కానీ ఆచరణలో మాత్రం శూన్యంగా ఉంది. పరిస్థితి ఆందోళనకరమైనది. జనం రిలీఫ్ చెయ్యవలసిన ఫండ్స్ అన్నీ చేశారా లేదా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, గత సంవత్సరం లేలాండ్, అల్విన్ వారు ఇవ్వవలసిన బస్సులు సమయానికి ఇవ్వలేదు. ఇప్పుడు ఇస్తున్నారు. ఈనెల నుంచి ఆరంభమైంది. సరిపోను బస్సులు పెడుతున్నాము. 1500 బస్సులు కట్టిస్తున్నాము. అసౌకర్యం రూపుమాపడమే ప్రభుత్వ ఉద్దేశము. ఆ ప్రయత్నంలోనే ఉన్నాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— అధ్యక్షా, ఖమ్మం డిపోలో ఓ-క్స్ బస్సులలో మాకు రిజర్వేషన్ సౌకర్యం కూడా లేదు.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, మనంకూడా అందరితో కలసి ఉండాలనే ఆలోచన ఉండాలి. సభ్యులు కావాలంటే తప్పకుండా చూస్తాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— అధ్యక్షా, మాకు స్పెషల్ ప్రివిలేజ్ అక్కరలేదు. సామాన్య ప్రజానీకానికి అసౌకర్యంగా ఉంది.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— ఇవాళే పరిశీలిస్తాము. ఎంత ట్రాఫిక్ ఉందో అదనంగా ఎన్ని బస్సులు కావాలో తెలుసుకుని చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. మోహనరెడ్డి (సిరిసిల్లా) :— అధ్యక్షా, జిల్లావారీగా బస్సులు నడుపుతామని అన్నారు. ఓల్డు ఎం. ఎల్. ఏ. హాస్టల్‌నుంచి పిల్లలను స్కూలుకి పంపాలంటే నాంపల్లి వరకూ ఒకటే బస్‌రూటు ఉంది. వేరే బస్సులు లేవు. కనుక ఏ ప్రాంతానికైనా బస్సు సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— పరిశీలిస్తాను.

డాక్టర్ ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి) :— అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఖిలా ఘనాపూర్ చాలా పెద్ద బస్‌రూట్. 15 రోజులనుండి కండక్టర్ ఎవరో కూలీతో తగవు పెట్టుకున్న కారణంగా బస్సులు బంద్ అయినాయి. ప్రయివేటు సర్వీసులు నడుస్తున్నాయి. ప్రయివేటు వారికి లాభం కలిగించడానికే అధికారులు కుమ్మక్కైనట్లుగా తెలిసింది. నేను డి. ఎం.తో మాట్లాడి బస్సులు తక్షణం నడపాలని కోరాను.

మంత్రిగారికి కూడా ఈసంగతి చెప్పాను. తక్షణం ఆ రూట్‌ని రీ ఇన్‌స్టేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, ఆ విషయం నిన్ననే మాట్లాడాను. కండక్టరు కూలీతో కొట్లాట పెట్టుకోవడం వల్ల జరిగింది. అదికూడా అయిపోతుంది.

SUPPLY OF ORIYA TEXT - BOOKS

32—

★2328 Q. - Sri Dr. M. V. Krishna Rao (Echapuram) :— Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that Text Books printed in Telugu are being supplied to Oirya children in Oriya elementary schools in Andhra Pradesh ;

(b) whether these Oriya children can read and write Telugu Language ; and

(c) the steps taken by the Government to supply Text Books printed in Oriya to Oriya children ?

THE MINISTER FOR EDUCATION (Sri P. Aanda Gajapathi Raju) :—

(a) No Sir,

(b) The Oriya children who have studied Telugu as Second language can read and write Telugu language.

(c) The Printing work of non-language Text Books in Oriya language has been entrusted to M/s. Sarada Press, Berhumpur, Orissa. As soon as the Books are received from the printers the same will be supplied to the concerned.

శ్రీ యం. వి. కృష్ణారావు :— అధ్యక్షా, మన రాజ్యాంగంలో గల ఒరియా ఎలిమెంటరీ స్కూల్సు సంఖ్య ఎంత ? ఎంతమంది విద్యార్థులున్నారు. టెక్స్ట్ బుక్స్ సిలబస్ ట్రాన్స్‌లేషన్‌కి ఎవరిని నియమించారు ?

SRI P. ANANDA GAJAPATHI RAJU :— Regarding the num-
pe of children who study in that language, this was not part of the question and I do not have the information. I will pass on the nformation to the Hon. Member. Regarding the text - books for Classes III to V Non - language subjects, these could not be printed because nobody was taking up the work. First of all the Government of India Text Book Press, Berhampur was approached and

they refused to print. Then the Director of Printing & Stationery, Orissa was asked, they also refused and subsequent'y on persuasion they requested one M/s. Sarada Press, Berhempur and order was placed on 24-3-1984 but it could not be implemented. The order was revalidated for 1984-85 Stating that within four months-the books should be supplied.

శ్రీ ఎం. నారాయణరావు (సోంపేట) :— అధ్యక్షా, ఒరిస్సా నుంచి ఒడిస్సా అసోసియేషన్స్ ప్రింటింగ్ వర్క్ అండర్‌టేక్ చేస్తామని చెప్పిన మాట వాస్తవమా ?

P. ANANDA GAJAPATAI RAJU :— I do not recol'ect anybody approaching me for ptinting work. All I can say is that the Director, Printing and Stationery, Publication, Orissa entrusted this work to Messrs. Sarada Press because they are the only Press printing Oriya Text books.

శ్రీ యం. నారాయణరావు :— అసోసియేషన్స్ వారు వస్తే ఇస్తారా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU :— If they approach, we will see what they will have to say.

## WARANGAL AGRICULTURAL MARKET

33—

*4343 (1)-Q. Sarvasri C. Janga Reddy, B. Sammaiah, A. Narender (Himayatnagar), Indrasena Reddy (Malakpet) and M. Venkaiah Naidu (Udayagiri) :— Will the Minister for Agriculture and Co-operation be pleased to state :

(a) whether it is a fact that the agricultural market at Warangal is in conjusted area has come to the notice of the Government;

(b) if so, is there any proposal in the Government to shift the agricultural Market near by Corrakunta or Enumamula area as proposed by KUDA (Kakatiya Urban Development Authority) Warangal; and

(c) if so, when it materialise ?

ఎ) అవునండి.

బి) లేదండి.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కావడం లేదు.

శ్రీ సి. హెచ్. జంగారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు అన్నిటికీ నో అంటే ఎట్లా? హుడా నుంచి, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్‌కి, ప్రభుత్వానికి ప్రపోజల్ పంపారా అంటే లేదన్నారు. నాకు బాధగా వుంది. కలెక్టరుగారు గవర్నమెంటుకి వ్రాశారు. డైరెక్టరుకి వ్రాశారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి వ్రాశారు. హుడా నుంచి ప్రభుత్వానికి ప్రపోజల్ లేదని తప్పుడు సమాచారం వచ్చినందుకు ఏమి చర్య తీసుకుంటారు? 14 జూన్‌న ఎంక్వయిరీకి వెళ్లారు. రెండు సంవత్సరాల నుంచి ప్రతిపాదన ఉన్నా ఎందుకు చర్య తీసుకోలేదని అడుగుతారు కనుక మంత్రిగారు 'నో' అని సమాధానం చెప్పారు. ప్రభుత్వం వద్ద ప్రతిపాదన లేదని టెక్నికల్‌గా మంత్రిగారు సమాధానం చెప్పవచ్చును. డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్‌కి వ్రాస్తే ప్రభుత్వానికి వ్రాసినట్లు కాదా?

శ్రీ కె. జానారెడ్డి :— వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధ సంస్థ ఉద్దేశించిన ప్రతిపాదన (అల్‌రెడీ ఉద్దేశించినది) ప్రభుత్వ పరిశీలనలో ఉందా అంటే లేదన్నాను. పరిశీలనలో లేదు. కాని ప్రతిపాదన ఉద్దేశించబడడం వాస్తవమే. ప్రభుత్వానికి ప్రతిపాదన వచ్చింది. ఆ ప్రతిపాదన పరిశీలనలో లేదని అన్నాను. ఎందుకంటే ఇప్పుడు 31 ఎకరాల మార్కెటింగ్ యార్డు అక్కడ ఉంది. దాని ప్రక్కన 28 ఎకరాలకు పైన కన్విక్షన్ చేయాలని, కంజెస్టెడ్‌గా ఉన్నదానిని తొలగించాలని ఉద్దేశం వుంది. దీనిలో అర్బన్ సీలింగు ఉండడంవల్ల 15 ఎకరాల 14 గుంటలు అర్బన్ సీలింగ్ క్లియరెన్సు అయి, డి. ఎన్. డి. డి. పబ్లికేషను అయి, రెడీగా వుంది. మిగతాది అర్బన్ సీలింగ్ క్లియరెన్సు కాకుండా వుంది. ఈ 15 ఎకరాల భూమి దీనికి కలిపి, కన్‌జెస్టెడ్ కాకుండా చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. మిగతాది కూడా తీసుకునే ప్రయత్నం చేస్తాను. కోర్టులో వుంది. ఇదంతా అయితే అక్కడున్న ఇరుకు పోతుంది. ప్రతిపాదన ఏమంటే, కొత్రెకుంట, ఇనుమాముల ప్రాంతంలో 100, 200 ఎకరాల భూమి ఇప్పిస్తాము. అది తీసుకుని 15 ఎకరాలు వదిలేయాలని. ఆ 15 ఎకరాలు లారీలు ఆగడానికి కావాలన్నారు. అది దూరం అవుతుందని ఆలోచిస్తున్నాము. అందువలనే ప్రభుత్వ పరిశీలనలో లేదన్నాను. తప్పనిసరిగా ఇవ్వవలసి ఉంటే రైతాంగానికి అనుకూలంగా కొత్రెకుంట, ఇనుమాముల వద్ద తీసుకోవడానికి అభ్యంతరం లేదు. పరిశీలించి, చర్య తీసుకోమని ఆదేశాలు నిన్ననే ఇచ్చాను.

శ్రీ బి. సమ్మయ్య :— వరంగల్ వ్యవసాయ మార్కెట్ స్థలం ఇరుగ్గా వున్నదని మంత్రిగారు ఒప్పుకున్నారు. అది రెసిడెన్షియల్ ఏరియా. అక్కడ

గోడౌన్‌లో మిర్చిని స్టాక్‌చేసి వుంచడంవల్ల అక్కడున్నవారికి క్రానిక్ బ్రోన్‌కైటిస్ వచ్చి అక్కడ నుండి షిఫ్ట్ చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు. అక్కడ 9-30 A.M.
నుండి షిఫ్టు చేయడానికి దాని ప్రక్కనే 15 ఎకరాలు ఎక్వైర్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు వరంగల్ జనాభా పెరిగింది. అర్బన్ అథారిటీవారు పది మైళ్ళ వరకూ బౌండరి పెంచడం కూడా జరిగింది. కొర్నకుంట, ఇనుమాముల ప్రాంతం కూడా దూరంగా లేవు. అక్కడ ఇండస్ట్రీస్ వస్తున్నాయి. టెక్నికల్‌గా సమాధానం చెప్పకుండా ఆరోగ్య దృష్ట్యా మార్కెటును ఆ ప్రాంతానికి మార్చడానికి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచిస్తుందా ?

శ్రీ కె. జానారెడ్డి :— అది దూరంగా వుంది, రైతాంగానికి ఇబ్బంది కలుగుతుందేమో ఆ విషయాన్నీ సమగ్రంగా విచారించవలసిందని నేను అధికారులకు ఆదేశం ఇచ్చాను. ఆ స్థలం మార్కెటుకు అనుకూలంగా వుంటే తప్పక ఎక్వైర్ చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ బి. సమ్మయ్య :— గ్రామాల నుండి వచ్చే రైతులు, వారు సిటీలో వుండరు. ఆ ప్రాంతానికి రోడ్డు సౌకర్యం వుంది. రైతులకు యిబ్బంది వుండదు కనుక చూస్తాము అని అనడము సబబుకాదు. మంత్రి గారు యిప్పటికయినా ఒప్పుకుంటే బాగుంటుంది.

శ్రీ సి. హెచ్. జంగారెడ్డి :— మంత్రిగారికి తప్పుడు రిపోర్టు వచ్చింది. ఇప్పుడున్న మార్కెటు ప్రక్కనే ఒక్క అంగుళం స్థలం కూడా దొరకదు. రైలు కట్ట అవతల ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో వుంది. అది రెసిడెన్షియల్ ఏరియా కనుక అక్కడ మిర్చి మార్కెటు పెట్టడానికి వీలులేదని డిప్యూటీ కలెక్టరు వ్రాశారు. మూడా వారు ఇక్కడ స్థలం లేదు కనుక కొరవికుంటకు మార్చుకోవాలని చెప్పారు. అలా మారుస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— కొరవికుంట, ఎనుమాముల ప్రాంతం రైతులకు, మార్కెటుకు అనుకూలంగా వుంటుందా లేదా పరిశీలించవలసిందని వ్రాశాము. అది అనుకూల ప్రదేశం అయితే అక్కడ భూమి ఎక్వయిర్ చేయడానికి యేర్పాట్లు చేస్తాము.

## MISAPPROPRIATION IN CHENNARAOPET CREDIT SOCIETY

34—

★4328 – (1) B-Q-Sarvasri B. Sammaiah, D. L. Ravindra Reddy,

(Mydukur, and K P. Reddaiah :— Will the Minister for Agriculture and Co-operation be pleased to state :

(a) wheather it is a fact that the President and Secretary misappropriate the society funds in Large Scale Grameena Credit Society, Channaraopet of Narasampet Taluq in Warangal District;

(b) is it a fact that the D. R. D A. Project Officer was misappropriated the funds allotted for weaker sections for buying cattle etc., on subsidy basis on forgery signatures; and

(c) if so, the action taken ?

(శ్రీ కె. జానారెడ్డి) :—

(ఎ) చెన్నారావుపేటలోని పెద్దతరహా సహకార సంఘం వ్యవహారాలను గురించి దర్యాప్తు చేయడానికి ఒక విచారణాధికారిని నియమించడ మయింది.

(బి) లేదండి.

శ్రీ బి. సమ్మయ్య :— ప్రిలిమినరీ రిపోర్టులో ఎంత మొత్తం దుర్వినియోగం అయినదని తెలుపబడింది ? విచారణకు కమిటీ ఎప్పుడు వేశారు ? దానిలో మెంబర్సు ఎవరు ? ఆ విచారణ ఎప్పటికి పూర్తి అవుతుంది ?

శ్రీ కె. జానారెడ్డి : విచారణకమిటీ అనేది లేదు. విచారణకు జాయింట్ రిజిష్ట్రారు ఒక్కరినే నియమించడం జరిగింది. 21-4-1984 న విచారణ ఆఫీసరును నిర్ణయించడం జరిగింది. అయన భార్యకు ప్రెసిడెంటుకు రిలేషన్‌షిప్ వుందని ఆయన విత్‌డ్రా అయ్యారు. ఆ తరువాత వేరొక ఆఫీసరును 24-5-1984 న ఎప్పాయింటుచేయడం జరిగింది. ఆయన 26-5-1984 న వెళ్ళి డివిజనల్ కోపరేటివ్ ఆఫీసరునుండి రికార్డ్సు స్వాధీనం చేసుకోవడం జరిగింది. 15-6-1984 న విచారణకు పెట్టగా నాకు టైమ్ కావాలని అవతలవ్యక్తి కోరారు. అందువల్ల తిరిగి 25-6-1984 న పెట్టారు.

శ్రీ బి. సమ్మయ్య :— ప్రిలిమినరీ రిపోర్టులో ఎంతమొత్తం దుర్వినియోగం అయిందని తెల్పారు ? ఆ సంఘంయొక్క అధ్యక్షులు, కార్యదర్శి ఎవరు ? రెండవ ఆఫీసరును వేశామని చెప్పారు. ఆయనెవరు ? విచారణ రిపోర్టు ప్రభుత్వానికి ఎప్పటిలోగా అందచేయాలని ఆదేశించారు ?

శ్రీ కె. జానారెడ్డి :— ఎంక్వయిరీ యింకా మొదలుకాలేదు గాబట్టి ప్రిలిమినరీ

రిపోర్టు అనే సమస్యలేదు. ఇచ్చిన పిటీషనుమీద స్టేటుమెంట్సు రికార్డుచేస్తున్నారు. ఆతరువాత ప్రిలిమినరీ అనేది ఎస్టాబ్లిష్ అవుతుంది.

శ్రీ బి. సమ్మయ్య :— అదికాదు. పిటీషన్ యిచ్చినపుడు 5 లక్షలో పది లక్షలో దుర్వినియోగము జరిగినట్లు అనుమానంగా వుందని ప్రభుత్వానికి రిపోర్టు రాకుండానే దుర్వినియోగం జరిగిందని ప్రభుత్వమేచేసిందా ? ఆ ఆఫీసరును తీసి మరో ఆఫీసరును ఎంక్వయిరీ ఆఫీసరుగా వేశామన్నారు. వారి పేరు ఏమిటి ?

శ్రీ కె. జానారెడ్డి — అనేక పిటీషన్స్ వున్నవి. అవి వేగ్ పిటీషన్స్గా వున్నవి. స్పెసిఫిక్‌గా లేవు. ప్రైమాఫేసియా కేసు ఎస్టాబ్లిష్ అవడానికి వీలు లేదు. 51 క్రింద డిప్యూటి ఎంక్వయిరీ మొదలుపెట్టారు. ఆ ఆఫీసరుపేరు అబ్దుల్ హక్. ఎప్పుడు రిపోర్టు అందిస్తారు అంటే సాధ్యమైనంత త్వరలో.

శ్రీ ఎం. ఓంకార్ :— రాష్ట్రములోకల్లా వుత్తమోత్తమంగా పనిచేస్తున్న సొసైటీలలో యిది ఒకటి అని ప్రభుత్వానికి తెలుసా ? ఆ సొసైటీ చాలా బాగా నడుస్తున్నది. ఈ సొసైటీని రాజకీయ కక్షలతో ద్వేషాలతో అప్రతిష్టపాలు చేయ డానికి చేస్తున్నారని ఒక వివరమైన మెమొరాండమును, దాని చర్యలతో లాభనష్టాలతో సహా ప్రభుత్వానికి సమర్పించిన విషయం వాస్తవమా ? 51 సెక్షనుక్రింద ఎంక్వ యిరీ పెట్టారన్నారు, అది ఎదైనా నిర్ణీతగడువులో పూర్తి అయ్యేట్లు పెట్టండి. అది 18 గ్రామాలకు సంబంధించిన సొసైటీ, కొన్ని కోట్లరూపాయల బిజినెస్ చేస్తు న్నది. అనేకరకాల బిజినెస్, ధాన్యం ఖరీదుచేయడం, చౌకడిపోలు ఏర్పాటు చేయడం, కోట్లరూపాయల అప్పులు యివ్వడం, యిలాంటి కార్యక్రమాలు చేస్తున్నది. దీనివల్ల ఆ బిజినెస్ అంతా ఆగిపోతుంది. నెల రెండునెలల్లో ఆ ఎంక్వయిరీ పూర్తిచేసే విధంగా చూస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— ఈ సొసైటీ చాలా పెద్దది అనేది గౌరవసభ్యుల ద్వారా తెలుసుకుంటున్నాను. వారు ఆ సొసైటీని గురించిన చరిత్రము నాకు సమర్పించారు. అవి అన్నీ చదువుకున్నాను. కాని పిటీషన్స్‌లో వున్న ఆరోపణల ఆధారముగా మాత్రము 51 క్రింద ఎంక్వయిరీ వేశాము. రైతాంగంగాని మిగతావారుగాని దెబ్బ తినకుండా వుండేందుకు సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయాలని వారు కోరారు. రెండు నెలల్లో ఎంక్వయిరీ పూర్తి అవుతుందని వ్యక్తిగతంగా నమ్ముతూ మూడు నెలల్లో పూర్తి అవుతుందని రెస్పాన్సిబుల్‌గా చెబుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈమధ్యన ఎ సి బి విచారణకు పంపిస్తే అందులో ఏమీలేదని తెలిపిన నిజమా ? ఈ సొసైటీకి అధ్యక్షులుగా వున్నటువంటి వారు తమ సర్వశక్తులను ఒడ్డి దాని అభివృద్ధికొరకు పాటుపడుతున్న విషయాన్ని ద్వేషాని

వచ్చిందా ? అలాంటప్పుడు రాజకీయ కక్షలతో దానిని ధ్వంసం చేయడానికి అవకాశం యిస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— దీనిని సి బి, సి ఐ డి కి యివ్వడం జరిగింది. వేగ్గా వున్న విషయాలలో మేము రెస్పాన్సిబులిటీ ఫిక్సుచేయడానికి వీలులేదుగాబట్టి 51 క్రింద ఎంక్వయిరీ చేయండి అని సలహా యిచ్చారు, దానిప్రకారం చేస్తున్నాము.

## ERADICATION OF CHOLERA ETC.

35—

*3841—Q— Sri M. J Thomas Chowdary (Dichpalli) :— Will the Minister for Health and Medical be pleased to state :

a) the various programmes taken up by the Government for prevention of cholera Leprosy, Maleria, Filaria, T. B and eye diseases in rural areas;

b) whether the Government have prepared any special schemes to implement the above programmes;

c) whether it is a fact that Maleria is rampant in villages due to mosquito menaces :

d) whether it is also a fact that flies and mosquitoes have abnormally increased in villages; and

e) the steps taken by the Government for their eradication ?

ఆరోగ్య, వైద్యశాఖమంత్రి (శ్రీ ఎస్. రామమునిరెడ్డి) :—

ఎ) i) జాతీయ కుష్ఠ నియంత్రణ కార్యక్రమం,

ii) మలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమం,

iii) జాతీయ బోదవ్యాధి నియంత్రణ కార్యక్రమం,

iv) జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం,

v) జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమం,

కలరాకు సంబంధించి, దీనిని రాష్ట్ర కార్యక్రమం క్రింద అమలు పరచటం జరుగుతున్నది.

బి) అవునండీ. భారత ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రామీణ ప్రాంతాలలో ఈ వ్యాధులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలను అమలు పరుస్తున్నది. ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే పదకొండు జిల్లాలలో కలరా వ్యాధినివారణ బృందాలను ఏర్పాటు చేయటం జరిగింది. 6వ ప్రణాళిక చివరినాటికి, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను ఈ బృందాలను ఏర్పాటు చేయాలని సంకల్పించడం జరిగింది.

సి) కాదండీ. 1976 లో 2.18 లక్షల మందికి కలరా సోకగా 1983 లో 35,492 మందికి మాత్రమే కలరా సోకింది.

డి), ఇ) ఈగలు, దోమలు పెదద వర్షాలు కురిసిన వెంటనే పెరిగి, వాతావరణం పొడిగా మారిన తరువాత తగ్గిపోతున్నది. అయినప్పటికీ, ఎంపిక చేసిన ప్రాంతాలలో నియతకాలికంగా డి. డి. టి. కదితర మందులు చల్లడం ద్వారా మలేరియా, బోద వ్యాధులను అరికట్టేందుకు చర్యతీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ ఎం. జె. థామస్‌చౌదరి :— ఆఫ్రికా, బోద, కలరాగాని మలేరియాగాని విదేశాలలో పూర్తిగా నిర్మూలించారు. అక్కడ వాటికి కావలసిన వాక్సిన్ ఇచ్చి అవి రాకుండా చేశారు, అక్కడ అటువంటి రోగాలు లేవని వార్తలు వస్తున్నవి. మనది అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒక దేశము. మరి యిక్కడ గ్రామాలు చాలా ఎఫెక్ట్ అవుతున్నాయి, ఎందుకంటే మెడికల్ ఎయిడ్ సరైన విధంగా వుండడంలేదు. వర్షాకాలములోనేగాదు ఎండాకాలములో కూడ ఈగలు దోమలు వుంటున్నాయి. గ్రామాల్లో ఏ మందులు సప్లయి చేస్తున్నారు, అక్కడ ఆరోగ్యకరమైనటువంటి వాతావరణం సృష్టించడానికి, ఏ విధమైనటువంటి ప్రణాళికలను ప్రవేశపెట్టారు? ఎప్పటిలోగా ఆ రోగాలను నిర్మూలిస్తారు?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— విదేశాలతో పోల్చిచూచుకుంటే మనము చాలా వెనుకబడి వున్నాము. వంద సంవత్సరాలు వెనుకబడి వున్నామని చెప్పవచ్చు. ఏ ఏ నివారణ కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందో యింతాక చెప్పాను. ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో డి. డి. టి. చల్లించడం లాంటి వున్నాయి. అయితే యింటితో పాటు పరిసరాలను కూడ శుభ్రంగా వుంచుకోవలసిన బాధ్యత ప్రజలమీద వుంది. డి. డి. టి. చల్లినంత మాత్రాన పరిసరాలు శుభ్రముగా లేకపోతే లాభం వుండదు. మంచినీటి కార్యక్రమము కూడ సక్రమంగా జరిగితే యివి అన్ని నివారించవచ్చని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. జె. థామస్‌చౌదరి :— డి. డి. టి. లాంటి మందులను అవి తిని వేసి సంవత్సరానికి డబుల్ అవుతున్నాయి. ఈగలు, దోమలు ఆరోగ్యవంతంగా

తయారు అవుతున్నాయి. ఈ డి. డి. టి. సప్లయి చేసేది వాటిని చంపడానికా లేక పోతే ఆరోగ్యవంతం చేయడానికా చెప్పమనండి.

(జవాబు లేదు)

శ్రీ బి. సమ్మయ్య :— మలేరియా నిర్మూలనకు ప్రభుత్వం యింతకు ముందు గ్రామాల్లో డి. డి. టి. చల్లించేది. అది మానివేసి యిప్పుడు ప్రతి ఇంటికి వెళ్ళి సంతకాలుచేసే వుద్యోగులను నియమించారు. వారు వచ్చి సంతకాలు చేసిపోతు న్నారు. వారు బ్లడ్ టెస్ట్‌చేసి మలేరియా వుందా అనేది తెలుసుకోవలసిన బాధ్యత వున్నది. అది యిప్పుడు నిర్వర్తించడం లేదు. పాత పద్ధతి ప్రకారం డి. డి. టి. ని చల్లించడం వుపయోగంగా వుంటుంది. ఆ స్కీమును పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— స్కీము అయితే వుంది, గ్రామాల్లోకి వెళ్ళి డి డి టి చల్లుతాము సామాన్లు బయట పెట్టుకోండి అంటే యింటిలోనువారు ఒప్పు కోవడం లేదని రిపోర్ట్సు వున్నవి. గౌరవ సభ్యులు సూచించిన విధంగా ఆ ప్రాంతాలలో ఆ విధంగా వుంటే ఆ విధంగా చేయడానికి చర్య తీసుకుంటాము. ఇంటింటికి కార్యకర్తలు వెళ్ళి బ్లడ్ తీసుకొని ఆ విధంగా సంతకాలు చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. సంజీవరెడ్డి (నంద్యాల) :— గ్రామాల్లో పట్టణాల్లో కూడ దోమల బెడద చాలా తీవ్రముగా వుంది. డి డి టి చల్లుతున్నా మన్నారు. కాని పల్లెసీమ లలో గాని పట్టణాలలో గాని చల్లడం లేదు. రికార్డ్సులో వ్రాసుకుంటారు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— లోకల్ బాడీస్ తరపున జరగాలి. వారి సహకారం ఉంటే ప్రజా ఆరోగ్య శాఖ తరపున చెకప్ చేయడం జరుగుతుంది. అక్కడ ఉన్నటువంటి పంచాయితీ సమితిగాని మునిసిపాలిటి గాని సహకారం యివ్వవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. జె. వి. బి. మహేశ్వరరావు (అల్లవరం) :— డి డి టి గాని, క్లోరిన్ గాని సప్లయి కావడంలేదు. గ్రామ పంచాయితీలు చాలా వెనుకబడి వున్నవి. డబ్బు లేదు గాబట్టి ఆరోగ్యశాఖ నుండే వాటిని సప్లయి చేస్తారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— వారు అడిగిన ప్రశ్న వినబడలేదు.

శ్రీ ఎ. జె. వి. బి. మహేశ్వరరావు :— ఈ క్లోరిన్, డి.డి.టి. కూడా మనది ప్రభుత్వం ద్వారా పంచాయితీలకు సప్లయి చేయటానికి అవకాశం ఉందా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— కొంతవరకు సప్లయి చేస్తున్నాము. మిగిలినది అంతా కూడా ఈ ఆరోగ్య శాఖ ద్వారానే పెట్టాలంటే కష్టం. అక్కడ నుంచి కొంత కంట్రిబ్యూషన్ ఉంటే తప్పకుండా యాక్టివ్ పై చేసి ఆ ప్రాంతంలో శుభ్రంగా ఉంచేందుకు వీలుగా ఉంటుంది.

శ్రీ ఎ. జె. వి. బి. మహేశ్వరరావు :— పంచాయితీలకు ఏమీ రావడం లేదు.

(జవాబు లేదు)

## FACILITIES IN CUDDAPAH HOMEO COLLEGE

36 —

*2894 Q. :— Sri S. Jaipal Reddy (Kalvakurthi) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that Homeo Medical College at Cuddapah catering to all students of Rayalaseema region does not have adequate staff or sufficient equipment such has Library, Laboratory and building (College or Hostel); and

(b) if so, action taken by the Government thereon ?

ఆరోగ్య, వైద్య శాఖా మంత్రి (శ్రీ ఎస్. రామమునిరెడ్డి) :—

ఎ) లేదండీ.

బి) 1983–84 సంవత్సరంలో ప్రభుత్వం 19–9–1983 తేదీ వైద్య, ఆరోగ్య శాఖ ఎం. ఎస్. నెం. 588 జి. ఓ.లో అదనపు సిబ్బందిని మంజూరు చేసింది. కడప పట్టణాభివృద్ధి సంఘం కళాశాల భవన నిర్మాణానికి 2 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చింది. అంతేకాక మరో మూడు లక్షల రూపాయలను సమకూర్చడానికి వాగ్దానం చేసింది. ఆ మొత్తాన్ని పూర్తిగా వసూలు చేయడానికి, నిధులను భవన నిర్మాణానికి ఉపయోగించడానికి గాను విడిగా చర్య తీసుకోవడం జరుగుతున్నది. ఈ కళాశాల నెలకొల్పిన సమయంలో సాధనసామాగ్రి, పుస్తకాలు, నియతకాలపత్రికలు కొనుగోలుకు గాను 25 వేల రూపాయలు కేటాయించడం జరిగింది. పరికరాలు, కెమికల్స్ మొదలయిన వాటి కొనుగోలుకుగాను 75 వేల రూపాయలమొత్తం మంజూరు చేయడం జరిగింది. 1983–84 లో పుస్తకాల కొనుగోలుకు గాను 5 వేల రూపాయలు మంజూరు చేయడమయినది. అంతేకాక 1983–84 లో సాధన సామాగ్రి, కెమికల్స్

మొదలయినవాటి కొనుగోళ్ళకు 10 వేల రూపాయలు మంజూరు అయింది. కడపలోని ప్రభుత్వ హోమియోపతి కళాశాల విద్యార్థినులకోసం హాస్టలు మంజూరు చేయాలన్న ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. 22-3-1984 తేదీ వైద్య, ఆరోగ్య శాఖ ఎం. ఎస్. నెం. 225 జి. ఓ.లో ఆ కళాశాల విద్యార్థులు సౌకర్యార్థం 30 పడకల ఆసుపత్రిని ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఇప్పుడు ఆ కళాశాలకు తగినటువంటి వసతి ఉందని భావిస్తున్నారా ? లేకపోతే ఆ వసతి కల్పించేందుకు ప్రభుత్వం తీసుకొనే చర్య ఏమిటి ? తర్వాత ఎక్విప్‌మెంటుకు రు. 25,000 లు, పుస్తకాలకు రు. 5,000లు యిచ్చినామంటున్నారు. అది యే మూలకు వస్తుంది ? ఈ రోజులలో రు.25,000లు దేనికి ఖర్చుపెడతారు? వాటికి కనీస సౌకర్యాలు ఉన్నాయని మంత్రిగారు సంతృప్తి చెందినారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అధ్యక్షా, దీనిని గత సంవత్సరమే ప్రారంభించడం జరిగింది. ఆ సంవత్సరానికి తగినంతవరకు యీ ఎక్విప్‌మెంటు, యీ పుస్తకాలు సరిపోతాయా ? ఇప్పుడు మూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నది. ఇది మూడవ సంవత్సరంలోకి అడుగు పెట్టినప్పుడు దీనికి హాస్పిటల్ మంజూరు చేయడం జరిగింది. ఈ భవనాల నిర్మాణంకోసం స్థలాన్ని సేకరించడం జరిగింది. యిప్పుడు ఈ కళాశాల అద్దె భవనాలలో రన్ అవుతోంది.

శ్రీ బి. సమ్మయ్య : - ఇది రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన ప్రశ్న ఇప్పటికి రాయలసీమలో అన్యాయం జరిగిందని అక్కడ ఏజిటేషన్ జరుగుతున్నది. వారిని ఓదార్చడానికి రు. 10,000, రు. 5,000 లు యిస్తామంటే లాభం లేదు. నిర్దిష్టంగా పూర్తి ఎక్విప్‌మెంటుతో కాని, బిల్డింగు కాని మరొకటికాని యెప్పటి వరకు ప్రభుత్వం సమకూరుస్తుందనేది స్పష్టమైన ప్రకటన మంత్రిగారు చేస్తారా ?

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— అధ్యక్షా వచ్చే సంవత్సరం యీ కళాశాల భవనాలకు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, ఈ హోమియో వల్ల పేదలకు చౌకగా వైద్య సౌకర్యం అందించడానికి అవకాశం వుంది. కానీ దీనికి సరియైన గుర్తింపు, ఆదరణ ప్రభుత్వం నుంచి లభించడం లేదనే అభిప్రాయం వుంది. ఎందుచేతనంటే యీ హోమియో కళాశాలకు తగిన ప్రోత్సాహం యివ్వకపోతే వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. కనుక మొత్తం రాష్ట్రం అంతటా యీ

కళాశాలలు యే ప్రాంతంలో ఉన్నాకూడా ప్రయివేటు యాజమాన్యంలో ఉన్నవి ప్రభుత్వం తీసుకొని దానిని ప్రోత్సహించే అభిప్రాయం ఉందా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఈ ప్రశ్నకు ఆ ప్రశ్నకు సంబంధం లేదు. గౌరవ సభ్యులు ఆ విషయాన్ని తీసుకుని వస్తే తప్పకుండా పరిశీలిస్తాము.

Mr. SPEAKER :— Qn No. 37 is postponed at the request of the Minister. It will come up tomorrow

(Qn No. 37 Postponed)

## JOURNALISTS HOUSING CO-OPERATIVE SOCIETY, WARANGAL

38—

*2602—(P)Q— Sri Gokaram Swamy (Ghanapur), Smt. K. Prabhavathamma (Rajampet), Sarvasri M. Jagannadhan (Wardhannapet), Konda Lakshma Reddy (Chevella), M. Krishna Rao (Secunderabad), V Lakshmi Narayana Rao (Kodad) and G. Mohan Reddy (Siricilla) :— Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) since how long ago 3 acres of land bearing S. No. 35 in Warangal was allotted to the Journalists Housing Co-operative Society ;

(b) whether it is a fact that plots in the allotted land was registered to the Municipal Corporation towards the betterment charges;

(c) whether foundation stone was laid by the ex-Chief Minister in this land; and

(d) whether the lay out plans were sent for the approval of the Municipal Corporation and the Director of Urban Development of Warangal; if so, why the lay out was not sanctioned so far ?

న్యాయ, మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—

ఎ) 1975, ఫిబ్రవరిలో కేటాయించారు.

బి) అవునండీ, ఈ భూమిలోని 3 ప్లాట్లను ఆ సంఘం వరంగల్లు మునిసిపల్ కౌన్సిలు పేరిట తనఖా పెట్టింది.

సి) అవునండీ, 6-7-1981 తేదీన శంఖుస్థాపన చేశారు.

డి) అవునండీ, జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘమువారి లే అవుట్ స్థలములో కొంతభాగము ప్రజోపయోగ, పాక్షిక ప్రజోపయోగ జోనులో ఉన్నది. దానిని నివాస ఉపయోగమైన జోను క్రిందకి మార్చిన తర్వాతమాత్రమే ఆ లే అవుట్‌ను మంజూరుచేయడము జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఇప్పుడు లే ఔట్ డిలే చేయడంలో అభివృద్ధి పన్ను చెల్లించాలనే నియమము పెట్టినమాట వాస్తవమేనా? అది నిజమయితే ఈ లే ఔట్ కేన్సిల్ చేయడానికి కాని లేక గృహనిర్మాణానికి పర్మిషన్ యివ్వడము కాని, లేక యీ అభివృద్ధి పన్ను లేకుండా చేస్తారా? ఇది జర్నలిస్టుల సమస్య. ఇది చిన్న విషయం. ఇదివరకే మున్సిపలు కార్పొరేషన్ వారు ఒక రూపాయి నామినల్ ఛార్జి చేసినారు. ఈ రకంగా చేసి యిదివరకే కొన్ని ప్లాట్స్ అట్లా రిజిస్ట్రేషన్ అయినాయి. ఈ రీత్యా ఆ రకమైన యిబ్బంది లేకుండా చూస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు:—అధ్యక్షా, ఈ లే ఔట్ శాంక్షన్‌లో కొన్ని టెక్నికల్ డిఫెక్ట్సు రావడంవల్ల కొంత డిలే జరిగింది. అక్కడ కాకతీయఅర్బన్ డెవలప్‌మెంటు అథారిటీవారికి ప్రత్యేకంగా సిబ్బంది లేకపోవడమువల్ల ఆ లే ఔట్‌ను డి. టి. పి. కి రిఫర్ చేయడం ఆ డి. టి. పి. కొన్ని డిఫెక్ట్సు ఫైండౌట్ చేయడము జరిగింది. దీనివల్ల ఒకచోట నుంచి మరొక చోటుకు వెళ్ళడములో కొంత డిలే జరిగింది. అదికాకుండా మొదటిలోనే వారు లే ఔట్ అప్రూవ్ చేయడములో కూడా డిలే జరిగింది. ఏది ఏమయినప్పటికి అప్పుడు చేంజ్ ఆఫ్ ల్యాండ్ గురించి అది సెమీ.పబ్లిక్, పబ్లిక్ జోన్‌లో ఉంది కాబట్టి చేంజ్ ఆఫ్ ల్యాండ్ కావాలని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ కోరడము జరిగింది. అది గవర్నమెంటు దగ్గర పెండింగులో ఉంది. నేను అది తప్పకుండా తొందరలోనే యెగ్జామ్ చేసి తగిన చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— దానిలో బెటర్‌మెంటు లెవీ కట్టాలని యిన్‌సిస్ట్ చేస్తున్నారు. దానివల్ల జర్నలిస్టుల మీద భారము పడుతోంది. దయచేసి వారికి ఆర్థిక భారము పడకుండా చూడాలి. కనీసము ఒక నెలలో అయినా మీ దగ్గర పెండింగులో ఉన్న ఫైలు ఈ జర్నలిస్టులకు అనుకూలముగా పరిష్కారము చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— అనుకూలముగా అనేది నేను చెప్పలేను. కాని వితిన్ వన్ మన్త్‌లో ఆ ఫైలును తప్పకుండా డిస్పోజ్ చేస్తానని మనవిచేస్తున్నాను. వారికి యిచ్చిన 3 ఎకరములలో 3 ప్లాట్స్‌ను మాత్రము మార్టగేజ్ క్రింద ఆల్‌రెడీ మున్సిపాలిటీకి వారు డిపాజిట్ చేసినారు. అందువల్ల బెటర్‌మెంటు చార్జెస్‌ను వారు ఆల్‌రెడీ డిపాజిట్ చేసినారు. By way of mortagaging their lands

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— వారి దగ్గర డబ్బులేదు కాబట్టి మూడు ప్లాట్స్, వారియొక్క కంట్రిబ్యూషన్ క్రింద మార్టగేజ్ చేసినారు. ఇప్పుడు మరల కాకతీయ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి ఫీజ్ కట్టాలని యిన్‌సిస్ట్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇన్ వ్యూ ఆఫ్ దెయిర్ పొజిషన్ మంత్రిగారు వారికి ఎగ్జమ్షన్ యిప్పించేదానికి కనీసము ఉత్తర్వులు యిప్పిస్తారా ? ప్రభుత్వము ఆ ఆలోచన చేస్తున్నదా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— అటువంటిది నా దృష్టికి రాలేదు. వారు ఆల్‌రెడీ బెటర్‌మెంటు చార్జెస్ కట్టి ఉన్నారు. ఫర్‌దర్‌గా వారి దగ్గరనుంచి యేమీ కలెక్ట్ చేయము అని గౌరవ సభ్యులకు హామీ యిస్తున్నాను.

శ్రీమతి గ్రంధి మాధవి :— ఈ కేటాయింపు 1975 లో జరిగిందని మంత్రిగారు తెలియజేసినారు. 1975 లో కేటాయించింది యిప్పటికీ కూడా లేఔట్ త్వరగా యివ్వకపోవడానికి కారణము యేమిటి ? ఒకవేళ టెక్నికల్ బిస్టేక్స్ లే ఔట్‌లో ఉంటే వాటిని సరిచేయించి వెంటనే యిచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా ? రెండవది గృహ నిర్మాణం చేసుకునేటప్పుడు గవర్న్‌మెంటు సబ్సిడీ క్రింద యేమైనా లోన్స్ ఇవ్వడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— డిలేగురించి నేను ఆల్‌రెడీ జవాబు చెప్పడము జరిగింది. ఇది లే ఔట్ అప్రూవల్, ల్యాండ్ ఎసైన్‌మెంటు 1975 లో అయితే వారు 1979 లో డ్రాఫ్ట్ లే ఔట్ సబ్మిట్ చేసినారు. సొసైటీ దగ్గర కొంత డిలే జరిగింది. తర్వాత గవర్న్‌మెంటు దగ్గరకూడా ప్రొసీజర్ డిలే జరిగింది. అదే విధంగా యీ హౌసెస్ కట్టుకోవడంలో కూడా సబ్సిడీ గురించి గౌరవ సభ్యులు అడిగినారు. అది యేదయినా ప్రొవిజన్ ఉంటే తప్పకుండా కన్సిడర్ చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్షా, యిది ఇక్కడ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ ముఖ్యమంత్రిగారు యీ స్కీముకు ఫౌండేషను స్టోన్ వేసినారు. అందులో 3 ప్లాట్స్‌ను బెటర్‌మెంటు చార్జెస్ క్రింద వారు మున్సిపాలిటీకి మార్టగేజ్ చేసినారు.

కనుక మరల అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీవారు ఆ 3 ప్లాట్స్‌యొక్క రేటు ఆ యేరియాలో పెరిగింది కనుక వారిని బెటర్‌మెంటు చార్జి కట్టమని యిన్‌సిస్టు చేయకుండా మంత్రిగారు కన్సిడర్ చేస్తారా? ఎందుచేతనంటే ఇది సెంట్రల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీవారుకూడా యీ స్కీమును టేకప్‌చేసి వారికి గృహనిర్మాణం చేపట్టడానికి సిద్ధంగావుంది. కనుక దీనిని డిలే చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దయా దాక్షిణ్యాలతో వారికి మేలుచేయాలనే ఉద్దేశ్యంతో యేదయినా కన్సిడర్ చేస్తుందా?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇకముందు డిలే జరగదని గౌరవ సభ్యులకు యింతకుముందే మనవిచేసినాను. అదేవిధంగా యీ బెటర్‌మెంటు చార్జెస్ గురించి యింతకుముందు గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడుగారు అడిగినదానికి సమాధానం చెప్పడము జరిగింది.

## MISUSE OF FUNDS CYCLONE RELIEF WORKS

39—

*2597-Q - Kum. Tripurana Venkata Ratnam (Chipurupalli) and Sri K. Yerrana Naidu (Harichandrapuram) — Will the Minister for Revenue be pleased to state:

a) the details of malpractices and misuse of funds made by the officials in Nellore district in the execution of cyclone relief works;

b) the outcome of the enquiry ordered by Sri Bhavanam Venkatram then the Chief Minister and the follow-up action taken in the matter; and

c) the extent of funds involved in this fraud and the names of persons responsible ?

రెవిన్యూ శాఖ మంత్రిగారు (శ్రీ పి. మహేంద్రనాధ్) :—

ఎ, బి, సి) సమాధానం సభాసమక్షంలో వుంచడమయింది.

ఎ) ఈ క్రింది వర్గాల విషయంలో అక్రమ పద్ధతులు, నిధులు దుర్వినియోగం జరిగింది.

1) దెబ్బతిన్న సుమారు 28 ఇండ్ల విషయంలో ఒకే యింటిలో నివసించే వ్యక్తులలో ఒకరికంటే ఎక్కువ మందికి తుపాను సహాయ మొత్తం చెల్లించారు.

2) పాక్షికంగా దెబ్బతిన్న సుమారు 140 యిండ్లకు పూర్తిగా దెబ్బతిన్నట్లు

లెక్కకట్టి తుఫాను సహాయ మొత్తాలను చెల్లించారు.

3) ఏమాత్రం తుఫానుకు దెబ్బతినని 4 యిండ్లకు తుఫాను సహాయ మొత్తాలను చెల్లించారు.

4) పశువుల కొట్టాలు షాపులవంటి నివాసేతర భవనాలకు కూడా తుఫాను సహాయ మొత్తాలను చెల్లించారు.

బి) అప్పటి ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ఈ విషయంలో దర్యాప్తుకు ఉత్తర్వు చేయలేదు.

సి)

| గ్రామం పేరు | దుర్వినియోగం మొత్తం | బాధ్యులైన వ్యక్తులు |
|---|---|---|
| 1. మనుబోలు | రు. 5,500 | 1. శ్రీ ఎల్లసిరి రాజారెడ్డి గ్రామ మునసబు బండేపల్లి గ్రామం<br>2. డాక్టర్ ఎస్. నరసింహులు, లెక్చరర్, ప్రభుత్వ ఆర్ట్సుకళాశాల, గూడూరు |
| 2. గోవిందరాజుపాలెం బండేపల్లి గ్రామము శివారు | రు. 3,000 | 1. శ్రీ చింతగింజల వెంకటసుబ్బయ్య కరణం, బండేపల్లి (గ్రామం)<br>2. శ్రీ సి.ఎల్. కాంతారావు లెక్చరర్, సర్వోదయ కళాశాల, నెల్లూరు. |
| | మొత్తం రు. 8,500 | |

కుమారి టి. వెంకటరత్నం :— సభాసమక్షంలో ఉంచబడిందన్ని అన్నారు. 9-30 ఇంతకుముందే మేము పేపరులో చదివిన వివరాల దృష్ట్యా నెల్లూరు జిల్లాలో తుఫాను కార్యక్రమాల సందర్భములో 36 మంది అధికారులను సస్పెండు చేయడం, అదే

విషయంలో ఎ. సి. బి. ఎంక్వాయిరీ జరిగిందని తెలిసింది. దాని తాలూకు వివరాలు చెబుతారా? కుంభకోణములో సంబంధమున్న వ్యక్తుల పేర్లు చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వివరాలు వారడిగినటువంటివి సమాధానములో పొందుపరచటం జరిగింది పేర్లతోసహా.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ప్రశ్న వేసినదానికి మంత్రిగారు సభా సమక్షములో సమాచారము పెట్టిన దానికి సంబంధములేదు. వారి దృష్టికి వాస్తవము కూడా వచ్చినట్లు లేదు. వారు సభాసమక్షములో పెట్టింది మొన్న వచ్చిన సైక్లోన్‌కు సంబంధించినది. విజయభాస్కరరెడ్డిగారు సి. ఎం. గా ఉన్నప్పుడు వచ్చిన సైక్లోన్‌కు సంబంధించిన సందర్భంలో ఇండ్లకు మనీ పంపిణీ చేసిన విషయంలో పొరపాట్లు జరిగినవని. ఆ పొరపాట్లకు ఫలానివారు బాధ్యులని సభాసమక్షములో పెట్టినటువంటివి. కాని భవనము వెంకట్రామ్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అంతకుముందు వచ్చిన తుఫాను సందర్భంగా పి. డబ్ల్యు. డి. మిగతా శాఖలలో పెద్ద ఎత్తున దుర్వినియోగము జరగడం, దానిపై ఏ. సి. బి. ఎంక్వయిరీని వేయడం డిపార్టుమెంటల్‌గా ఎంక్వయిరీ జరగడం జరిగింది. దానిపై ఏమి చర్య తీసుకున్నారని ప్రశ్నలో వుంది. అయితే దాన్ని ఎలాగయినా అర్థము చేసుకోవచ్చుననుకోండి. అపుడు సి. ఎం. గారు వున్న సందర్భంగా పెద్ద ఎత్తున తుఫాను వచ్చింది. పెద్ద యెత్తున ప్రభుత్వముకూడా నిధులు యిచ్చింది. వాటి గురించి ప్రశ్న వేస్తే దానికి సమాధానము ఏమిటంటే, మొన్న లేటెస్టుగా వచ్చిన తుఫాను సందర్భంగా ఇండ్లకు డబ్బు పంపిణీ చేసిన సందర్భంగా జరిగిన పొరపాట్లకు బాధ్యులయిన వారి పేర్లు మీరు ఇపుడు పెట్టారు. ఇపుడు తిరిగి ఆ సమాధానము కూడా చెప్పిస్తే బాగుంటుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 1982లో వచ్చిన తుఫానుకు సంబంధించినది అని అనుకొంటున్నాను. దానికి అదివరకు సమాధానము ఇవ్వబడినది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— 1982లో భవనం వెంట్రామ్‌రెడ్డి గారు ఎపుడున్నారు?

శ్రీ కె. ఎర్రన్‌నాయుడు:— 'బి' ప్రశ్నలో అప్పటి సి.ఎం. భవనం వెంకట్రాంరెడ్డి గారు దర్యాప్తు చేయమని చెప్పారంటే 1982 లో భవనం వెంకట్రాంరెడ్డిగారు ముఖ్యమంత్రిగా లేరుకదండి. కాబట్టి భవనము వెంకట్రాంరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వారు దర్యాప్తు చేశారు కాబట్టి ఆ దర్యాప్తులో తేలిన నిజానిజాలు సభా సమక్షంలో వుంచాలని మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కనుక్కొంటాను.

శ్రీ ఎం. ఓంకార్ :— భవనం వెంకట్రాంరెడ్డిగారు 1982 లో వున్నమాట వాస్తవమే. ఆ తరువాత విజయభాస్కరరెడ్డిగారు వచ్చారు.

కుమారి టి. వెంకటరత్నం :— ప్రభుత్వము అప్పుడు విడుదల చేసిన సొమ్ము సుమారుగా రు. 5 కోట్లు వుంటుంది. అది దుర్వినియోగము అయింది. దానికి మంత్రిగారు సభాసమక్షములో కాకుండా 'పోస్టుపోన్' అంటే అదికూడా రేపటికే వుంది కాబట్టి ఆ సమాచారము తెచ్చి, హౌస్‌లో చెప్పాలని కోరుతున్నాను. ఎంక్వయిరీ జరిగింది కాబట్టి యిన్ఫర్మేషన్ కూడా రెడీగా వుంటుంది. ఎక్కడకో వ్రాసి తెప్పించవలసిన అవసరముండదు. ఎ.సి.బి. ఎంక్వయిరీకూడా జరుగుచున్నది. కాబట్టి రేపటికి సమాధానము చెప్పగలుగుతారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— డిప్యూటీ సూపరింటెండెంట్ (ఇంటలిజెన్స్) ద్వారా ఎంక్వయిరీ జరిగింది, దీనికి సంబంధించినంతవరకు. గౌరవ అపోజిషన్ సభ్యులు అడిగేది ఏమిటంటే ఆ పిరియడ్‌కు సంబంధించింది కాదు. ఆ ముందు వచ్చింది కూడా పరిశీలనచేసి సమాచారమును ఇస్తే బాగుంటుందని అన్నారు. దానికి దానికి నేను సరేనని అన్నాను.

మిస్టర్ స్పీకర్ :— 40 వ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నాము.

శ్రీ సి. జంగారెడ్డి :— రెవిన్యూ మంత్రిగారు లేకనా లేక సమాచారము లేకనా ? రెవిన్యూ మంత్రిగారు వున్నారు కదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇందులో కన్‌ఫ్యూజన్ వుంది. తెలుగులో 'భూమిశిస్తు' అని వుంది. అక్కడ 'సెస్సు' అని వ్రాశారు. ఆ సమాచారమంతా పూర్తిగా మాదగ్గర లేదు.

వేస్తున్నారు. విద్యాశాఖ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. కనీసం మేము చెబుతున్నది వినిపించుకోకుండా పక్కన ఎవరితోనో మాట్లాడుతూ వున్నారు.

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారు విన్నారు. వారి దృష్టికి వస్తుంది. నోటీసు లేకుండా ఎలా చెబుతారు ?

శ్రీ ఎ. జి. కృష్ణ :— నోటీసు యిచ్చాము.

మిస్టర్ స్పీకర్ :— నోటీసు యిస్తే నేను అది వారికి పంపిస్తాను.

శ్రీ ఎ. జి. కృష్ణ :— అధ్యక్షా, రేపు అసెంబ్లీ అయిపోతుంది. చర్చకు రాదు. మీరు మంత్రిగారిని వెనకేసుకు వస్తున్నారు. అది మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ :— నోటీసు యిన్నారుకదా, అదిచూసి వారు చెబుతారు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— ఓంకార్‌గారు కూడా ఈవిషయం గట్టిగా చెప్పారు. మంత్రిగారు వున్నారు. వారినేమయినా చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :— విద్యాశాఖా మంత్రిగారూ, మీరు ఎ. జి. కృష్ణగారు అడిగేదానికి ఏమయినా సమాధానం చెబుతారా ? కృష్ణగారూ అడగండి మీకు కావల సినదేమిటో.

శ్రీ ఎ. జి. కృష్ణ :— కంప్యూటర్ తప్పయితే ఎంక్వయిరీ చేస్తాను అన్నారు. బాగానే వుంది. ఫస్ట్‌క్లాస్ రావలసిన స్టూడెంట్సు కూడా హెచ్. ఎస్. సి., ఇంటర్మీడి యట్ పరీక్షంలో తప్పారు కనుక 5 గాని, 10 గాని గ్రేస్‌మార్కులు కలుపుతారా ?

మిస్టర్ స్పీకర్ :— మంత్రిగారూ గ్రేస్ మార్కులు కలుపుతారా ?

SRI P. ANANDAGAJAPATHI RAJU :— I will consider it. Let me also clarify it Sir, that Mr. Naidu has raised this matter of which I am aware just now. Because he wanted it to be admitted under 329. I have not got the notice as to what the matter was. So, I am not in a position to answer it now. I will post the whole information to the Hon'ble Member with details.

## MATTER UNDER RULE 329

### Re - Collection of donations in T. T. Is and I. T. Is.;

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, ఈ గత సంవత్సరకాలంలో ఆంధ్రి

ప్రదేశ్‌లో పుట్టగొడుగుల్లాగా పుట్టుకువచ్చిన ప్రయివేటు ఏటిఐ, టిటిఐ ల విషయాలు మీరుకూడా గమనిస్తూ వుండి వుంటారు. ప్రతి జిల్లాలోనూ దాదాపు 10, 20 చొప్పున కోర్టు ఆర్డరుపేరులో ఐ టి ఐ లను ప్రారంభించడం ఆ తరువాత ప్రతి విద్యార్థి దగ్గర నుండి రెండువేలనుంచి 4 వేలరూపాయలు వరకూ డొనేషన్సుగా తీసుకుని సీట్లు ఇస్తున్న విషయంకూడా మీదృష్టికి వచ్చి వుండవచ్చు. శ్రీకాకుళం జిల్లాలో కూడా జరుగుతోంది. యింతకుముందు మంత్రిగారికి కూడా చెప్పాము. చాలా అవాంఛ నీయ మయిన పరిణామాలు తలఎత్తుతున్నాయి. కోర్టు ఆర్డర్‌లో ఏముందో మాకు తెలియదు కానీ ప్రకటనద్వారా, కోర్టు ఆర్డరుప్రకారంగా మేము నడుపుతున్నామని అమాయకులయిన విద్యార్థులను మోసంచేసి, డబ్బులు వసూలుచేసి యిన్‌స్టిట్యూషన్స్ ఓపెన్‌చేసి ఎలాంటి సౌకర్యాలు లేకుండా ప్రారంభిస్తున్నారు. ఎకడమిక్ యియర్ అయిన తరువాత పరీక్షల టయిములో గవర్నమెంటు పర్మిషన్ యివ్వకపోతే సెక్రటేరి యట్ ముందు టెంట్సువేసుకుని కూర్చుంటారు. అని పక్షంవారు కూడా సానుభూ తితో ఆలోచించి అనుమతిస్తున్న విషయంకూడా మీకు గుర్తు వుండివుంటుంది. ఈ విధంగా ఎలాంటి సౌకర్యాలు లేకుండా ట్రయినింగు పేరుతో మోసం జరుగుతోంది. దానిని అరికట్టవలసిన అవసరం ఎంతయినా వుంది. ఒక్క విషయం మీ ద్వారా మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. ఎన్నిసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకవస్తున్నా సరయిన చర్యలు తీసుకోవడంలేదు. ఎక్కడో లోపంవుంది. విద్యాశాఖలో ఈ లోపం తొలగించవలసిన అవసరం వుంది. మంత్రిగారు మ చివారే కాని ఆ డిపార్టు మెంటు దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. సినాడు బి ఇడి కాలేజ్ కానివ్వండి ఏమయినా సరే ఏవిధంగా వస్తున్నాయో తెలియని అయోమయావస్థలో వున్నాము.

(శ్రీ ఇ. వాసుదేవరావు ఇన్ ది చైర్)

ప్రభుత్వం ఒక చట్టం జారీచేసింది. డొనేషన్సు బ్యానుచేసింది. డొనేషన్సు బ్యాన్ చేసినా వసూలు చేస్తున్నారుకదా మీరేంచేస్తున్నారని మమ్మల్ని ప్రజలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేని పరిస్థితిలో వున్నాము. ఈ పరిస్థితులన్నీకూడా తొలగించవల సిన అవసరం వుంది. ఒక శాసనసభ్యుడిగా ఏదయినా ఒదయినా ఒక పబ్లిక్ విష యంలో ఆ డిపార్టుమెంటు దగ్గరకు వెడితే నెలలు, సంవత్సరాలయినా దానికి సమా ధానం రాదు. ఎంత తిరిగినా కాని పని ఈ ప్రైవేటు యాజమాన్యం వారు ఆ డిపార్టు మెంటు దగ్గరకు వెళితే కేవలం 24 గంట లోగా తీసుకవెళ్ళే పరిస్థితులు వున్నా యంటే అక్కడ వున్న అవినీతి ఏవిధంగా వున్నదో ఒకసారి తమరిద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకవస్తున్నాను. ప్రభుత్వానికి మచ్చతెచ్చే పరిస్థితి వున్నది కనుక దానిని తొలగించవలసిన అవసరంవుంది. దయచేసి ఒక్కసారి పునర్విచారణ చేయండి. కోర్టు లలో స్టే వెకేషన్ చేయడానికి డిపార్టుమెంటుద్వార ఏమాత్రం ప్రయత్నం జరగడంలేదు.

ఆర్డరు పేరుతో వారు ఇనిస్టిట్యూషన్స్ ఓపెన్ చేస్తున్నారు. సమగ్రమయిన విచారణ జరపవలసిన అవసరం ఉన్నది. ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఈ రోజున ఎన్ని ఇన్స్టిట్యూషన్స్ ఓపెన్ అయినాయి? ఎంతమంది విద్యార్థులను అందులో చేర్చుకున్నారు? దాని మీద సమగ్రమయిన విచారణం జరగడంకోసం ఒక ఎంక్వయిరీ కమిటీని వేయవలసిన అవసరం ఉందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. తగిన శ్రద్ధ తీసుకోకపోతే ఈ విద్యారంగం అస్థవ్యస్థం అయ్యే అవకాశం వుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, రాష్ట్రంలో ఇటీవల కాలంలో వివిధ జిల్లాల్లో ఈ ప్రవేట్ ఐ.టి.ఐ.లు టి.టి.ఐ.లు, పుట్టగొడుగులులాగా పుట్టుకువస్తున్న విషయం మనం చూస్తున్నాము. పత్రికలలో వారు అడ్వర్‌టైజ్‌మెంట్ చేస్తున్నారు. మాకు తెలిసినంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వీటికేటికి కూడా అనుమతి యివ్వలేదు. మరి ప్రభుత్వం అనుమతి ఇవ్వనప్పుడు పేరే వాళ్ళ అనుమతి ఉందని చెప్పి ప్రజలను నమ్మించి మోసంచేసి ఇన్స్టిట్యూషన్స్ పెట్టి రూ. 2,000 నుంచి రూ. 5,000 వరకు వసూలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం చూస్తూ ఊరుకుండడం ఎంత వరకు సమంజసము? మంత్రిగారు వాటికి పర్మిషన్ లేదని చెప్పడమే కాకుండా జిల్లా స్థాయిలో డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, కలెక్టర్ల దగ్గర నుంచి రిపోర్టు తెప్పించుకుని, ఎక్కడయితే ఈ అనాథరైజ్డు ఇన్స్టిట్యూషన్స్ ఓపెన్ చేశారో వాటిని ఐడెంటిఫై చేసి ఇమీడియేటుగా యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. పేపర్లో వచ్చిన హైకోర్టు వుత్తర్వును వారు శంకిస్తున్నారు. నాకు తెలిసినంతవరకు హైకోర్టు వారు అప్లికేషన్స్‌ను కన్సిడర్ చేయాలని చెప్పారేకాని పర్టిక్యులర్‌గా ఐ.టి.ఐ. పెట్టుకోమని డైరెక్షన్స్ యివ్వడానికి కోర్టుకు అధికారం లేదు. ఆ విధంగా శాసనం చెప్పుతున్నదని నేను అనుకోవడం లేదు. అది పెద్ద menace గా తయారయింది తప్పనిసరిగా శాసన సభలో ఈ వేళ నోటీసు రూపకంగా మంత్రిగారి దృష్టికి తేవలసి వచ్చింది. అనేకమంది విద్యార్థులు మా దగ్గరకు వచ్చి మేముకొంత డబ్బు కట్టాము. మిగతాది తరువాత కడతాము సార్, ఏమయింది చెప్పండి, దయచేసి మంత్రిగారితో మాట్లాడండని ప్రతి ప్రాంతం నుంచి ఒత్తిడి చేస్తున్నారు. ఇది పెద్ద బిజినెస్ ఆయిపోయింది. దీని విషయంలో మంత్రిగారు చర్య తీసికొంటారా దయచేసి తెలియజేయమని కోరుతున్నాను. మొత్తం రాష్ట్రంలో జరుగుతున్న ఈ వ్యవహారమంతా కూడా ఎ.సి.బి.కి రెఫర్‌చేసి, ఈ ఇన్స్టిట్యూషన్స్ ఎక్కడెక్కడ ఓపెన్ చేశారు, దీని వెనుకవున్న వ్యక్తులు ఎవరో ఆరాతీయడం ఒకటి. రెండవది పబ్లిక్ కూడా

వారంట్ అయ్యే పరిస్థితివున్నదిగనుక డిపార్టుమెంటుద్వారా కలెక్టర్ల ద్వారా ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుని ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. సకాలంలో చర్యతీసుకుంటే విద్యార్థులు, వారితలిదండ్రులు మోసపోయే ప్రమాదంవుండదు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయింది. అన్ని ఇన్స్టిట్యూషన్స్ తెరవబడుతున్నాయి. ఇమీడియట్‌గా చర్యతీసుకోవాలి. Nearley three hundred institutions have come up in the recent two years. అందువలన యిది సీరియస్ ప్రోబ్లమ్ మంత్రిగారిని తక్షణం చర్యతీసుకోవాలని కోరుతున్నాను.

SRI S. JAIPAL REDDY :— The Minister of-course has been alived to this problem We have been acquainting him with this problem number of times for quite a long time and he has also been devoting his attention to it I may say this in all fairness to him. At the same time, I might point out that this is a classic illustration of incorrigible administrative paralysis by interminable legal analysis It is a case of paralysis by analysis. I do not know what analysis of legal implications the Government have been indulging for so many months, if not years. We know for sure that the I. T. Is. have been getting stay orders from the High Court so that no action would be initiated by the Government. They have also been successful in getting stay orders to the effect that students of their institutions should be allowed to appear for the examinations while the announcement of the results would be subject to thefinal outcome of the High Court decision. As far as I know, in none of the writ petitions which are innumerable the High Court was allowed to pronounce any final judgement. It has been a very interesting case of litigation. I do not know why our Government Advocates have not been able to pursue the matter at all.

As my friend Sri Venkaiah Naidu has rightly pointed out, we have witnessed mushroom growth of these institutions of TTIs and ITIs and the Hon'ble Minister for Education and the entire House know that each institution gets a clean profit of Rs. 3—5 lakhs a year. And the students will never be able to depose as to the donations they have paid because all their original certificates are in the possession of these institutions. With the fear that they might not get their original certificates, they cannot give adverse evidence. Secondly, they have themselves got their vested interests in that they could not get admission into the Government colleges for want of merit and therefore the students who are themselves parties to the legal process for the fulfilment of their little vested interest cannot be expected to give evidence. I may also say that the D. E. Os have been hand in glove with the managements of these institu-

tions. It is very necessary that the Minister should take a very hard and close look at this. We have of-course to envisage separate legislation on this. But, I think he must cease to contemplate and start to act. He must also let us know how is acting. I can anticipate his answer. He will say, 'this question bristles with unpridictable legal complexities and therefore it is receiving active consideration of the Government'. That kind of answer will not help,

My suggestion is that if some urgent legislation is required, it may be brought forward right to-morrow In fact, I have been a great opponent of ordinances In spite of that, I do not like the Government to waste time in endless litigation

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు విచిత్రం ఏమిటంటే ప్రభుత్వ అనుమతి పొంది రికగ్నయిజ్ అయివున్న సంస్థలలో క్యాపిటేషన్ ఫీజు, డొనేషన్స్ నిషేధించామని ప్రభుత్వం చెప్పింది. ఇది రిజిస్టర్ కాదు, రికగ్నయిజ్ కాదు. అయినా లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారు. సంవత్సరమున్నర అయిపోయింది. ప్రభుత్వం చూస్తున్నది. అంటే ప్రజలను కొల్లగొట్టుకోడానికి కొంతమందికి పూర్తిగా లైసెన్సు ఇచ్చినట్లు అయింది. మేము చచ్చామా అని ప్రభుత్వం అంటున్నది. పెద్ద, పెద్ద బోర్డులు పెట్టుకుని అక్కడ వారున్న తరువాత ప్రభుత్వం చీటింగ్ క్రిందయినా పెట్టే అధికారం వుందిగదా ? చట్టం కూడా రిజిస్ట్రేషన్ చేయమంటున్నారు జైపాల్‌రెడ్డిగారు పబ్లిక్‌ను చీట్ చేస్తున్నారనే దాని క్రింద కేసు పెట్టడానికి అవకాశం వుంది.

చైర్మన్ :— జైపాల్‌రెడ్డిగారు దానికి సాక్ష్యం కావాలంటున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సాక్ష్యం కావలసినంత ఉన్నది. అసలు పి.టీ.ఐ. ఇన్స్టిట్యూషన్సే సాక్ష్యం. ఇన్ని వేలు నా దగ్గర తీసుకున్నారని చెప్పడానికి ప్రతి కుర్రవాడు సిద్ధంగా వున్నాడు. ఇలాంటి మోసం ఉన్నదని వారికి అర్థంకాలేదు. భవిష్యత్ అంధకారంలో పడి ఏడుస్తున్నారు. చాలా విచారంగా వున్నది. అందుకని దయచేసి ఇప్పటికయినా వాళ్ళందరిమీదా చీటింగు క్రింద కేసు పెట్టండి. అసలు లేని దానిని వున్నదని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. విద్యార్థులు లక్షల రూపాయలు నష్టపోయినారు. ఇవాళ, రేపు ఇది చాలా తేలిక బిజినెస్‌గా మారిపోయింది. గల్ఫ్ ఉద్యోగాలు ఇస్తామని ఒకడు తయారవుతున్నాడు. నిరుద్యోగులు వాళ్ళు ఏది చెప్పినా నమ్మే పరిస్థితిలో వున్నారు. వేషాడంబరాలు చూసి ఎవరో పెద్దాయన అని భ్రమపడే పరిస్థితి వున్నది. అలాంటి స్థితిలో వీళ్ళు బాగా మోసపోతున్నారు. మోసా

లను అరికట్టే బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. ఈ ఇన్స్టిట్యూషన్స్‌లో చదివిన కొంతమందిని అక్కడక్కడ ఏదో పరీక్షలకు కూర్చోనిస్తున్నారు. అందుచేత ఇలాంటివాటిని ఖండిస్తూ స్టేట్‌మెంట్ ఇవ్వండి. పెండింగ్ కేసులు పెట్టి పోలీసులకు ఆదేశించండి. ఆ రకంగా ఈ సమస్య పరిష్కారం చేయండి.

శ్రీ యం. యం. జె. థామస్ చౌదరి :— ఐయామ్ ఎగైనెస్ట్ ది అపోజిషన్ మెంబర్స్ ఇప్పుడు అమ్మ పెట్టనూ పెట్టదు, అడుక్కు తిననివ్వదు. పిల్లకాయలు చదువుకోవడానికి చాలామంది తయారయినారు. చదువు చెప్పడానికి ఉపాధ్యాయులు తయారుగా వున్నారు. ఈ రోజుల్లో చాలామంది బి. ఎ., బి. ఇడి., మాస్టర్స్ డిగ్రీ మొదలయినవి ప్రయివేటుగా వ్రాయడం చూస్తున్నాము. కొంచెం పుష్ వున్నవాళ్ళు ప్రైవేట్‌గా వ్రాసినా ఫస్టు, సెకండ్ క్లాసెస్‌లో వొస్తున్నారు. అటువంటివారిని గవర్న మెంట్ ఇన్స్టిట్యూషన్సులోనే చదవాలి, గవర్నమెంట్ పర్మిషన్ వుండాలి అని రిస్ట్రిక్టు చేయకూడదు. తరువాత గవర్నమెంటు ఏదయినా ఎలిజిబిలిటీ టెస్టు, ఏ. పి. పి. యస్. సి. ఎగ్జాము పెట్టి అవకాశం యివ్వాలి. ఎందుకు యిటువంటి యిన్స్టిట్యూషన్సు వుండకూడదు? ఉండకూడదు అనడంలో అర్థంలేదు. ఈనాడు ఎందరో నిరుద్యోగ ఐ. టి. ఐ. టీ. టీ. ఐ. విద్యార్థులు ఫర్నిచర్ మేకింగ్ మొదలయినవి నేర్చుకొని గవర్నమెంటు వుద్యోగాలు లేక విడిగా పని చేసుకుంటున్నారు. వీటిని దృష్టిలో వుంచుకొని గవర్నమెంటు రికగ్నిషన్ యివ్వకపోయినా, అందులో నేర్చుకున్న స్టూడెంట్సు యొక్క మెరిట్సు, డీమెరిట్సు తెలుసుకోవడానికి ఎగ్జామ్ కండక్టు చేయ వచ్చునుకదా. మళ్ళీ ఈ మధ్య ఓపెన్ యూనివర్సిటీ అన్నారు.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి :— అధ్యక్షా, యిప్పుడు మరి చౌదరిగారు ఎం. ఎల్. ఏ. కాదు. పార్టీ సభ్యుడు మాత్రమే. ఆ పార్టీ ప్రభుత్వంవారు క్యాపిటేషన్ ఫీజు బ్యాన్‌చేస్తూ అన్ని ఇన్స్టిట్యూషన్స్‌లో మెరిటు ప్రకారం తీసుకోవాలని అన్నారు. వారు చెప్పిన ప్రకారం ప్రైవేటు ఐ. టీ. ఐ. లో మెరిటు ప్రకారం అడ్మిషన్ తీసు కుంటున్నారా? It is going against the declared line of his own party?

శ్రీ యం. యం. జె. థామస్ చౌదరి :— అధ్యక్షా, వారు చెప్పింది కరక్టేగానీ అడ్మిషన్ పెట్టి గవర్నమెంటు స్టాండర్డ్సులో తీసుకోవాలని నా పర్సనల్ వ్యూగా గవర్నమెంటుకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అదనంగా యిన్స్టిట్యూట్సు ఓపెన్‌చేసి వాళ్ళకు

ట్రైనింగ్ యిస్తే సంతోషిస్తాము. కానీ యీ దొడ్డి దోవలు, అడ్డమార్గాలు అవసరం లేదు. రూ. 4,000 యిస్తే తప్పు ఏముందని వారు వాదిస్తున్నారు. వారి దగ్గర బోధనా సామాగ్రి, సాధన సంపత్తి లేదు. రూ. 4,000 తీసుకొని పూరకనే అడ్మిషన్ వేసుకొని, సర్టిఫికేటు యిచ్చి పంపిస్తున్నారు. కొంతమంది ఆ సర్టిఫికేటు కూడా యిచ్చే స్థితిలో లేరు. ఈ విధంగా పబ్లిక్‌ను మోసంచేస్తూ వుంటే బహిరంగంగా సహించడం సమంజసంకాదు.

శ్రీ యం. యం. జె. థామస్ చౌదరి :— ఈరోజుల్లో చదువుకునే విద్యార్థులు ఎక్కువయిన సంగతి, చాలామంది యస్. యస్. సి., ఇంటర్‌మీడియేట్ పాసయిన సంగతి అందరికి తెలుసు. ప్రతి పనీ గవర్నమెంట్ చేయాలంటే సాధ్యం కాదు. ఇప్పుడు మనం గవర్నమెంటు స్కూల్సు చూస్తూనే వున్నాము, కాబట్టి ప్రైవేటుగా చదువుకొని గవర్నమెంటు పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం తప్పని నేను భావించడం లేదు. కనుక వీళ్ల స్టడీ కంప్లీట్ చేశాక "వెదర్ హి ఈజ్ ఎలిజిబుల్ ఆర్ నాట్" అనేది గవర్నమెంటు తీసుకునే సంప్రదాయం బాగుంటుందనే నా అభిప్రాయాన్ని మంత్రిగారికి వెల్లడిస్తున్నాను. దీనిని గురించి ఏదయినా తీవ్రంగా ఆలోచించి దానికి యేదయినా చక్కని మార్గము ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి గ్రంధి మాధవి :— అధ్యక్షా, ఈనాడు విద్యా విధానంలో వున్న క్యాపిటేషన్ ఫీజు రద్దు చేయాలనే వుద్దేశ్యంతో ప్రభుత్వం బిల్లును రూపొందించడం జరిగింది. అటువంటి పరిస్థితిలో ఐ. టి. ఐ., టి. టి. ఐ. లలో క్యాపిటేషన్ ఫీజు శిక్షార్హమని మనవి చేస్తున్నాను. ఐతే ఈనాటి విద్యావిధానంలో సాంకేతిక విద్య అవశ్యకత ఎక్కువగా వున్న దృష్ట్యా ప్రభుత్వ రంగంలో అటువంటి సాంకేతిక విద్యావిధానాన్ని ప్రోత్సహించవలసిన అవసరం యెంతోవుంది. ప్రైవేటు రంగంలో ఈ విధంగా క్యాపిటేషన్ ఫీజు వసూలు రద్దుచేయడానికి ప్రభుత్వం ఏదైనా చర్యతీసుకొనవలసిన అవసరంవున్నదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా స్త్రీలకు సాంకేతిక విద్యా విధానం రూపొందించవలసిన అవసరం వుంది. మీ ద్వారా నేను మంత్రిగారి దృష్టికి తెచ్చేది ఏమంటే స్త్రీలకు వాళ్ళ కాళ్ళమీద వారు నిలబడడానికి అవసరమైనటువంటి సాంకేతిక విద్యావిధానం : ఈ యొక్క ఐ.టి.ఐ., టి.టి.ఐ.లు ప్రభుత్వపరంగా ఏకవ్‌చేస్తే బాగుంటుంది. ప్రయివేటు రంగంలో ప్రవేశపెట్టే వాటిని కంట్రోల్‌చేసి క్యాపిటేషన్ ఫీజు వసూలు రద్దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిగారికి తమద్వారా మనవి చేస్తున్నాను.

SRI V. RAMBHUPAL CHOWDARY :— I want to bring to the notice of the Education Minister about a specific thing. The managements of ITIs, TT's and B Eds. are not sparing even children of the M. L As to pay donations I can give specific examples. I have given specific written complaints to the Education Minister and the Chief Minister. మంత్రివర్యులు దీని గురించి చెబితే బాగుంటుంది

SRI S JAIPAL REDDY :— On this they need to be complimented because they are impartial

శ్రీ కె. పి. రెడ్డియ్య :— అధ్యక్షా, నేను రెండు స్పెసిఫిక్ యిస్యూస్ మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను. మన రాష్ట్రంలో ముఖ్యంగా మన దేశంలో ర్యాపిడ్ యిండస్ట్రియలైజేషన్ జరుగుతోంది. దానిలో ముఖ్యంగా బి. ఎ., బి.ఇ.డి., బి. యస్. సి. చదివినవారికంటే ఐ. టి. ఐ. చదివితే ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పింపబడుతున్నాయి. అట్లాంటి ఉద్దేశాన్ని దృష్టిలో పెంచుకొని ఐ. టి. ఐ. కాని టి. టి. ఐ: కాని రద్దుచేయటం లేదా హరాస్ చేయడం బావ్యమయిన విషయం కాదు. క్యాపిటేషను ఫీజు పూర్తిగా రద్దుచేయవలసిన అవసరం వుంది. ఈ చట్టాల వలన కాదు. దీనికి ఒకటే మందు. మీకు ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ కాలేజీ వుంది. గవర్నమెంటు తరపు నుంచే అప్లికేషన్స్ ప్రింట్ చేసి పాలిటెక్నిక్ కాలేజీలను గవర్నమెంటుకు వప్పచెప్పండి. ఎన్ని కాలేజీ సీట్లువుంటే అన్ని అప్లికేషన్స్ వారికి యివ్వండి. మీ రూల్సు మెరిట్ ప్రకారం తీసుకోవాలికదా, అలాగే తీసుకోండి. షెడ్యూల్డు కాస్టు బ్యాక్‌వర్డు క్లాసెస్ రిజర్వేషన్సు అమలు చేయండి. అప్పుడు కరప్షన్ జరగడానికి అవకాశం వుండదు. తరువాత ఆ యిన్స్టిట్యూషన్స్ కొలాప్స్ కాకుండా చూడాలి. అలా చేయాలంటే వాళ్ళకు అడ్మిషన్ ఫీజు రూ. 100 కి బదులు రు. 200 పెట్టండి. గ్రాంట్ యిన్ ఎయిడ్ ఇవ్వండి. ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తే ప్రయివేట్ వాళ్ళు వాళ్ళంతట వాళ్ళే మూసివేస్తారు. ఈ లూప్ హోల్స్ అన్నీ మీ కంట్రోల్‌లో ఉంటే కరప్షన్ ఎక్కడి నుంచి వస్తుంది. ఇటువంటిది ఎక్కడయినా జరుగుతే చీటింగ్ కేసు క్రింద ఒకరిద్దరిని అరెస్టు చేసి you give wider publicity so that others will be afraid of it. కనుక అధ్యక్షా, నేను చెప్పేదిఏమంటే ఈ ఇన్స్టిట్యూట్స్‌లో ఈక్విలిబ్రియం ఉండాలి. You might increase the admission fees. You have got the requisite machinery. Your D. E. Os are there and Secretaries of Polytechnics are there. M. L As. are there and the police is there I request the consider all these things and plug the loopholes and not

harass the institutions. There are some good people also among them.

10-30A.M. శ్రీ యం. ఓంకార్ :— ఇందులో 3 సమస్యలున్నాయి. ప్రభుత్వ సంస్థలలో అందరికి అవకాశమిచ్చే పరిస్థితి లేదు. అర్హతలేని విద్యార్థులను చేర్చుకొనడం అనుమతిలేకుండా ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టుకోవడం అలవాటు అయిపోయింది. ప్రయివేటు సంస్థలను పెట్టేవారికి. ప్రభుత్వ సంస్థలలో సీట్లు తక్కువ కాబట్టి ప్రయివేటు సంస్థలలో చేరుతున్నారు. అడ్మిషన్స్ కోసము అడ్వర్‌టైజ్ చేసినపుడు స్థానిక అధికారులు వెంటనే ఆపితే యింతవరకు రాదు. 1, 2 నెలల తరువాత ఆపితే కోర్టుకువెళ్ళి స్టే తెచ్చుకొంటున్నారు. సంవత్సరం తరువాత గవర్నమెంటు రికగ్నిషన్ ఇవ్వక పోతే మా చుట్టూ తిరిగి 2 సంవత్సరాలుగా చదువుతున్నాం. పరీక్షలకు కూర్చొనే అవకావం కలుగజేయండి అంటున్నారు. ప్రయివేటు ఇన్స్టిట్యూషన్స్ ప్రారంభించేటప్పుడే ఆపండి. ఏరకముగాను రికగ్నిషన్ యివ్వము అనే నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ సంస్థలలో సీట్స్ పెంచాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. నరసింహులునాయుడు (మక్తల్) :— టి. టి. ఐ. లు కుక్కగొడుగుల వలె ప్రతి జిల్లాలో తయారవుతున్నాయి. పిల్లలనుంచి వేలరూపాయలు గుంజుతున్నారు వ్యాపారం క్రింద తయారయినది. మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట టౌన్‌లో తెరిచారు. ఒక్కొక్క స్టూడెంటునుంచి రు. 3000 కలెక్టు చేసి 3, 4 నెలలయినా ప్రభుత్వ దృష్టికి రాలేదు. ప్రయివేటు సంస్థలను డిస్కరేజ్ చేయడానికి ఆలోచన చేస్తారా? ప్రత్యేకమైన లెజిస్లేషన్ పాస్‌చేసి కఠినమైన చర్యలు తీసుకొంటారా?

SRI P. ANANDAGAJAPATHI RAJU :— The Teacher Training Scheme was introduced by the Government in the year 1975 suitably revising the syllabus of Secondary grade training course. In pursuance of the scheme the Government have established 12 Teacher Training Institutes in the State provided the management also can establish and run Teacher Training Institutes after obtaining prior permission of the Government. In Andhra Pradesh Education Act was brought into force in 1982. According to the provisions of section 20 of the said Act every management intending to start the educational institution shall apply to the competent authority for permission. As per provision of sub section 3 of section 20 the authority granting permission shall have to give due regard to the following .—

(1) that there is need for providing educational facilities,

(2) adequate financial provision,

(3) proposed to be located in sanitary and healthy surroundings.

(4) The site for building, playground dan garden proposed to be housed should confirm to the rules prescribed thereon.

(5) The teaching staff qualified according to the Rules made by the Government in this bahalf isa ppointed and the application satisfy the requirements laid down by the Act and the Rules made thereunder.

Under Section 20 of the Andhra Pradesh Education Act 1982 there are certain rules under sub section 3 under which these T T.Is and ITIs must conform. Only if they are conformed then only it is given. I would like to say that some of these Teacher Training Institutes went to the High Court and 1983 they got an order stating that they sthould not be prosecuted if they run the institutions 299 writ petitions were filed out of this 126 writ petitions were disposed off by the High Court with the direction that they should be referred to the education department and the education department should examine whether these institutes are complying section 23 of the Education Act. 176 petitions, which are remaining have not yet been referred to the education department We are taking expeditious steps to see that these 176 applications are referred to education department so that the whole thing can be disposed off. Out of 126 applications which were referred to the education depatment a dozen of them have already been rejected. I have insructed the department to see all of them which don't conform to the section 23 of the Education Act and reject. There are some institutions which are not covered under this 299 writ petitions, because they are running separately and the have taken permission separately. If they had taken protection under 23 of the Act then there is nothing that we can do about them These 299 institutions have not taken provision under section 23 of the Act. Naturally we take action against them. That is about T. T. Is. I would like to mention that the matter can be referred to the A. C. B. Ofcourse, we have no objection, but this is a legal tangle and this has to be

settled in the legal manner. Therefore after exhausting all the provisions of the Act, then only it would be better to refer to A C B. I have no objection to bring it to rhe notice of ACB.

SRI S. JAIPAL REDDY :— He is referring to sections under Andhra Pradesh Education Act He has omitted referrence to the Prohibition Act.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— What the Member is saying is this. I am referring to the Andhra Pradesh Education Act 1982 and that we are trying to prohibit starting of these institutions under Andhra Pradesh Education Act. Why not you try to stop them under collection of prohibition of capitation fee This is what I mentioned earlier If you take action under Andhra Pradesh Education Act we will be able to prohibit these institutions They have to fulfil these conditions, which I have read out. If they don't fulfil the conditions they cannot be started. If we take action it has to stand to legal scrutiny whether they have collected the money. Unless there is a proof they cannot be prosecuted. Therefore we are taking action under this Act.

SRI S JAIPAL REDDY :— We did not merely prohibit capitation fee, we also directed that admissions be made strictly on merit into all educational institutions, becaase of these private T. T. Is. It is an admitted fact that admissions were made indiscrimnately and without any reference to the order of merit, so that provision under this Act can be invoked. In regard to the writ petitions filed by 299 institutions, you can imagine the magnitude of the problem. Having regard to the continuous growth of the institutions, imagine the legitimate earnings of this particular sector. The directors of the High Court under these writ petitions were of the interim nature. It is only as an interim measure the High Court directed the Government not to prosecute these managements. In their final disposal what the High Court did was merely to remand the cases Therefore, even in the case of litigation our Government defaulted. I am of the considered view that legal position of the Government in question is unassailably strong. We have not been able to pursue the matter.

In regard to the students who are supposed to have been trained by these institutes, may I tell you that in the case of 99% of these institutes there are no proceedings. The institutes are existing only on paper and all the students were allowed to appear to the examinations. I would like to know as to why their results were announced The High Court directed that they should be allowed to appear for the examination provided the announcement of the results

of the examination was subject to final disposal of the High Court I don't know a single High Court direction which said that these institutes were started properly. Therefore the students of these intitutions who appeared in the examination must be favoured with the announcement. How did the Government announce ? The proof of the pudding lies in eating. The students who don't have merit acquire admission in the institutions and ultimately whatever be the legal process, obtain certificates. Therefore what do you do in this situation ?

SRI P ANANDAGAJAPATHI RAJU :— I defitely appreciate the legal points raised by the Member. What the Member says is 'why not you establish a regulation on admission.' Till now the regulation of admission in TTIs is that certain age limit has been fixed and certain matters have been fixed. There is a minimum percentage of marks. He can not join any T. T. I. unless he has the minimum number of marks Now this additional suggestion has come regarding regulation of admission itself Definitely we will give considerable thought.

Regarding the interim order of the High Court, we cannot help it The High Court gave an interim direction that we should not interfere with the functioning of these institutes. I am only mentioning that out of a total of 299 writ petitions 126 have already been referred back to the education department. Regarding the balance of 173 also we will request the Court through our machinery to again refer it back to the Government so that these also can be disposed of in a similar way, in the manner in which the rest of the 126 are disposed off. If there is any balance that will be done in the similar manner. I am not a lawyer myself. I am only apprised of legal modalities in this.

SRI S. JAIPAL REDDY :— In fact I concede the earnestness of the Minister in this case but I am not able to understand certain things. You are not able to make a headway. The students were allowed to appear in the examinations under the interim direction of the High Court If the results of the students were withheld then the ball would have been in the court.

SRI P. ANANDAGAJAPATHIRAJU:—Regarding withholding of the results, I will check up. The High Court has directed the Government not to interfere with the functioning of these intitutes. In other words the students can continue as students. They can write their examinations They can pass the examination and the results also can be declared. The Government at this stage cannot interfere in their functioning. This is the direction by the High Court and there is nothing that can be done in this.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారు ఈ సబ్జక్టుపై శ్రద్ధవున్న శాసన సభ్యులను పిలచి, అధికారులను పిలచి సంప్రదింపులు జరిపితే దీనిలోవున్న మంచి చెడ్డలను చర్చించటానికి అవకాశం వుంటుంది.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— I have no objection in discussing the matter with the hon'ble Legislators and come to a final solution

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అందరినీ పిలచి మాట్లాడితే అభ్యంతరం లేదు. కాని మంత్రిగారు ఒక కొత్త విషయం చెబుతున్నారు. హైకోర్టువారు ఫంక్షనింగ్‌లో ఇంటర్‌ఫియర్ కావద్దని అన్నారు కాని వారు తయారుచేసిన లిస్టును గుర్తించండి అని ఎక్కడ వుంది ?

SRI P. ANANDAGAJAPATHI RAJU :— We have said not to prosecute the management if they run the Teacher Training Institutes It is a legal tangle and we have to settle it legally. I have no objection in discussing with the Members If You take some steps against them they will go to Court and get the stay order and function. This legal tangle has to be settled

SRI M. VENKAIAH NAIDU :— If the Minister clarifies the High Court judgment or interim direction in this manner, then the Management's case will get strengthened outside. The students will say 'even the High Court said that nobody should be prosecuted and so we are saved' డబ్బు వసూలుచేస్తుంటే ప్రాసిక్యూట్ చేయవద్దని హైకోర్టు డైరెక్షన్ వుందో నాకు తెలియడం లేదు. Only for starting the institutions without Government permission they are not supposed to be prosecuted For other things the law will take its own course. High Court will not give a blanket order like that. How can the High Court say ? If the High Court felt like that, has the Government taken up the matter to the Supreme Court or has they made a writ appeal against the order of the Bench ?

SRI P. ANANDAGAJAPATHI RAJU :— That is why I said there is a legal tangle. I don't say that everything has been done in this case In this matter I have no objection in holding a meeting, I will fix the date and inform him. I will fix the date as expeditiously as possible.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అప్పుడే వచ్చే సంవత్సరానికి డబ్బు తీసుకుని ఎడ్మిట్ చేసుకుంటున్నారు. అక్కడ ఏమీ సౌకర్యాలు లేవు. చిన్న గుడిసె వేసుకున్నారు. వేరే విషయాల్లో చర్చ తీసుకోడానికి అవకాశం వుందికదా.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— Within the next week I will hold the meeting and we will discuss all these points

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఏమీ పెట్టుబడి లేకుండా బ్రహ్మాండమైన వ్యాపారంగా చేసుకోటానికి అవకాశం ఏర్పడుతున్నది.

SRI P ANANDAGAJAPATHI RAJU :— I do agree with the sentiments expressed by the hon'ble Member that there is a lot of racket going on. Now it has become a legal tangle and it has to be solved Let us go in a rational manner.

CHAIRMAN :— It can be decided in the meeting The next question is postponed.

SRI M. VENKAIAH NAIDU :— Let it come tomorrow,

CHAIRMAN :— I will ask him to take it up tomorrow.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Transfer of teachers in Vinkonda Samithi.

శ్రీ కె. రామచంద్రరావు :— అధ్యక్షా, వినుకొండ పంచాయతీ సమితి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న ఆ సమితి ఉపాధ్యక్షుని మీద ఈ క్రింది ఆరోపణలు వచ్చాయి.

1) నియమావళికి విరుద్ధంగా 44 మంది ఉపాధ్యాయులను ఆయన 16-6-84 తేదీన బదిలీ చేశారు.

2) హైకోర్టు ఉత్తరువులను ఉల్లంఘించి ఆయన 18 మంది ఉపాధ్యాయులను సర్వీసునుండి తొలగించారు.

3) ఆ సమితి బ్లాకు అభివృద్ధి అధికారి ఉపాధ్యక్షునితో చేతులు కలిపి అక్రమమైన ఉత్తరువులను జారీ చేస్తున్నారు.

పై విషయాలమీద ఈ క్రింది వివరణ ఇవ్వడమయింది.

1వ అంశం :

ఈ బదిలీలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ప్రభుత్వంవద్ద లేదు.

సమితి/పాఠశాలలలో పనిచేసే బిఇడి అసిస్టెంట్లు, 2వ గ్రేడు పండితుల విషయంలో తప్ప మిగిలిన అన్ని వర్గాల ఉపాధ్యాయులను పంచాయతీ సమితి అధ్యక్షుని నుండి లిఖిత పూర్వకమైన పూర్వానుమతి పొంది ఆ సమితి లోపల బదిలీ చేసేందుకు ఆ సమితి బ్లాకు అభివృద్ధి అధికారికి 1983, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల ఉపాధ్యాయుల (బదిలీల క్రమబద్ధీకరణ) నియమావళిలోని (3)వ నియమం క్రింద అధికారం వుంటుంది. ఈ నియమావళి క్రింద జారీచేసిన బదిలీ ఉత్తరువుల మీద, ఆ నియమావళిలోని 6 (1) నియమం క్రింద జిల్లా అభివృద్ధి బోర్డు అధ్యక్షుడు, జిల్లా కలెక్టరు, జిల్లా విద్యాశాఖాధికారి వుండే కమిటీకి అప్పీలు దాఖలు చేసుకోవాలి. ఆ నియమావళిలోని 7 (1) వ నియమం క్రింద, ప్రభుత్వం తమంతట తాముగాని లేదా అప్పీలు అధికార వర్గం జారీచేసిన ఉత్తరువుల మూలంగా నష్టపోయిన ఎవరేని వ్యక్తి దరఖాస్తు పెట్టుకొన్న మీదటగాని ఆ రికార్డులను తెప్పించి, పరిశీలించి ఉత్తరువులు జారీ చేయవచ్చు.

ఈ బదిలీలమీద ప్రభుత్వానికి ఎలాంటి విజ్ఞాపనలుగానీ, అప్పీళ్ళుగానీ, అందలేదు. అట్టి విజ్ఞాపనలు లేదా అప్పీళ్ళు ప్రభుత్వానికి అందినపుడు చర్య తీసుకోవడం జరుగుతుంది.

2వ అంశం :

ఇది విద్యాశాఖ పరిశీలించవలసిన విషయం. ఈ విషయంలో ఎలాంటి పత్రాలు విద్యాశాఖ వద్దలేవని తెలుసుకోవడం జరిగింది.

3వ అంశం :

ప్రభుత్వంవద్ద ఎలాంటి సమాచారం లేదు. నిర్దిష్టమైన కేసులను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తే బ్లాకు అభివృద్ధి అధికారిమీద, ఉపాధ్యక్షునిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రభుత్వం వద్ద ఎలాంటి అప్పీలు లేదంటున్నారు మంత్రిగారు. ప్రభుత్వమునకు అప్పీలు యిచ్చాము. మంత్రిగారు చూచి అంటు

న్నారో లేదో అనుమానం. మంత్రిగారు అంగీకరించారు కొన్ని ఇర్రెగ్యులారిటీస్ వున్నవని. అటువంటప్పుడు ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలించవలసిన అవసరం వుంది. వాటికి స్టే యిచ్చి విషయాన్ని పరిశీలించి తేల్చండి పెద్ద గొడవ లేకుండా. మంచి చెడ్డలు విచారించండి.

శ్రీ కె. రామచంద్రరావు :— గొడవ సభ్యుల సూచనను తీసుకొని వాటిని స్టే చేయడం జరుగుతుంది.

శ్రీ సి. జంగారెడ్డి :— జి. ఓ. ప్రకారముగా కలక్టరుకు అపీలు వున్న తరువాత మళ్ళీ ప్రభుత్వం యింటర్‌ఫియర్ అయి లేనిపోని ఇబ్బందులు ఎందుకు కల్పించాలి ? జి. ఓ. ప్రకారం కలెక్టరు వద్ద అపీలు చేసుకోవచ్చు, రెవ్యూ కమిటీ వుంది— డి ఇ ఓ, కలక్టరు, కన్సల్ట్ మినిస్టరుతో — వారు రెవ్యూ చేయవచ్చు. మా పర్యాయం వుంది. మేము చేశామనుకోండి. మీ తెలుగుదేశం ఎం. ఎల్. ఏ.వచ్చి స్టే ఇవ్వమంటే వారు పోయి జాయిన్ అయిన నెల రోజుల తరువాత స్టే యిస్తారు. When the first appeal is with the Collector why there is interference of the Government ?

శ్రీ జి. వెంకటేశ్వరరావు (వినుకొండ) :— మంత్రిగారు స్టే యిస్తానన్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పంచాయితీస్ అండ్ జిల్లా పరిషత్స్ యాక్టులోని 72 వ సెక్షను క్రింద స్టే యివ్వడానికి ప్రభుత్వానికి పవరు వుంది. ముఖ్యంగా వినుకొండ సమితిలోని అక్రమ బదిలీ గురించి ఒక మాట చెబుతున్నాను వారివద్ద వివరాలు లేవు అన్నందున, 19-8-83 నాడు యిష్యూ చేసిన జి. ఓ. నెంబరు 428 వుంది. దానికి మళ్ళీ 11-5-84 నాడు జి. ఓ. నెంబరు 228 ఇచ్చారు. 15-5-84 నాడు మెమో యిచ్చారు. దీని క్రింద యిప్పుడు ట్రాన్స్‌ఫర్స్ చేయడానికి అవకాశం వుంది. జి. ఓ. నెంబరు 228 బిల్లు రూపంలో కూడ రాబోతున్నది. జి. ఓ. నెంబరు 428 క్రింద పది ఏండ్లు ఒకచోట ఉన్నవారిని మాత్రమే డిస్టర్బ్ చేయాలి. అంతకు తక్కువ ఉన్నవారిని డిస్టర్బ్ చేయకూడదు. అది స్పష్టంగా చెప్పింది, భార్యాభర్తలు ఒకేచోట ఉండాలి, 5 ఏండ్లలోపు రిటైరు అయ్యేవారిని ఒకే చోట వుంచాలి కదపకూడదని. స్వంత ఊర్లలో వేయకూడదని, యిలాంటి వివరాలు అన్ని అందులో వున్నవి. దానికి భిన్నంగా 44 మంది టీచర్సును 16 వ తేదీనాడు ట్రాన్స్‌ఫర్ చేశారు. అందులో 34 మందికి అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ అనే వాక్యం వ్రాసి చేతికి ఇచ్చారు. ఇవి చాలా అక్రమ బదలీలు అని చెబుతున్నాను. అందు

లోనూ భార్యాభర్తలను ఎనిమిది మందిని చేశారు. ఎంతదూరం చేశారంటె ఆశ్చర్యంగా వుంది. భార్య ముటుకనూరు అనే గ్రామములో వుంటె భర్తను తీసుకువెళ్ళి 50 కిలోమీటర్ల దూరములో వున్న చవిటిపాలెం అనే గ్రామములో వేశారు. విమలమ్మ అనే ఆమెకు బోదకాలు వుండి నడవలేని పరిస్థితిలో వుంటె, ఆమె భర్తను తీసుకువెళ్ళి వినుకొండకు 25 కిలోమీటర్ల దూరములో ఉన్న త్రిపురాపురములో వేశారు. మాణిక్యమ్మ అనే ఆమెకు హైబ్లడ్ ప్రెషర్ వుంది. భర్త ముటుకనూరులో వుంటె - ఆమెను తీసుకువెళ్ళి 25 కిలోమీటర్ల దూరములో వున్న గొడ్డవారిపాలెములో వేశారు. ఇలాంటివి 8 కేసులు వున్నవి. అలాగే 5 సంవత్సరాలలోపు రిటైరు అయ్యేవారిని 15 మందిని ట్రాన్స్ఫర్ చేశారు. సర్వీసులో హెడ్మాస్టర్సుగా ఉన్న వారిని అసిస్టెంట్సుగా వేయకూడదంటె నలుగురిని వేశారు. ఈ విధంగా ఆయన చేశాడు. కనీసం ఆయన ఎలక్టెడ్ సమితి ప్రెసిడెంటు కాదు. వినుకొండ సమితి వైస్ ప్రెసిడెంట్ చేతిలో వుంది. మాజీ ఎడ్యుకేషను మినిస్టరు మాజీ ఎం. ఎల్. ఏ. పట్టం తీసుకువచ్చి, మాచర్ల సమితినుండి ఒకరిని, ఈవూరు సమితి నుండి ఒకరిని కో ఆప్ట్ చేసుకొని ఆయనను వైస్ ప్రెసిడెంటు చేశారు. ప్రభుత్వం తీసుకునే అనేక తొందరపాటు నిర్ణయాలలో యిదొకటి అయిపోయింది - ఏమంటె ఎం. ఎల్. ఏ. అయినవారు సమితి ప్రెసిడెంటుకు రాజీనామా చేయాలనేది - అందువల్ల ఈయన సమితి వైస్ ప్రెసిడెంటు అయి కూడా అన్ని అధికారాలు చలాయిస్తున్నాడు. ఆరు నెల్లో ఎలక్షన్సు జరగాలంటె ఇంతవరకు ఎలక్షన్సు జరుగక ఈయనే ఫుల్ఫ్లెడెడ్గా ఉండి విచ్చలవిడిగా ఆయనకు అనుకూలం లేని టీచర్సును అందరిని ట్రాన్స్ఫర్ చేస్తున్నాడు. అయితే కమిటీకి అపీలు చేసుకోవచ్చని ఉంది. అది ఎలాంటి కమిటీ? జిల్లా కలెక్టరు, మంత్రిగారు, డి. ఇ. ఓ. అందులో ఉంటారు. వారందరూ ఎప్పుడు కలవడానికి వీలుంటుందో ఆలోచించండి. ఎడ్వొకేటుగా తమరికి తెలుసు. ఆర్ సి నెం. 1258 ద్వారా ఈ బదలీలు అన్నీ చేశారు, ఒక్కొక్కరికి ఇచ్చారు, వారు ఇండివిడ్యువల్గా అపీలు చేసుకోవాలి. అపీలు చేసుకున్న తరువాత ఆ కమిటీ మీట్ కావాలి? ఎప్పుడు అవుతుందో ఆలోచించండి. ఆగస్టు నెల వస్తే రీట్రాన్సుఫర్ చేయడానికి లేదు. ఇలాంటి యిబ్బందులు అన్నీ వున్నవి. అందువల్ల అక్కడ వుండే టీచర్సు బాధతో ఏమంటున్నారంటే, కాంగ్రెస్ ప్రభుత్వమే బెటర్, ఏ మంత్రిని అయినా పట్టుకుని పని చేయించుకునే పని, వాళ్ళు ఒప్పుకునేవారు, యిప్పుడు అంతా అన్యాయం జరుగుతున్నది అని. ప్రతిచోట ముఖ్యంగా సమితుల్లో అంటున్నారు. 14 మంది ఎం ఎల్ ఏ లు కలసి మంత్రిగారికి పిటీషను యివ్వటం జరిగింది. ఆ

బదిలీలు సక్రమమైనవా అక్రమమైనవా వారినే తేల్చమనండి. అందుకని ఆర్. సి. నెం. 1258/84 ఆర్డరును సస్పెండు చేసి రికార్డ్సు కాల్ ఫర్ చేసి అందరికి పోస్టింగ్సు యిచ్చి, 15 రోజుల్లో అన్ని విషయాలు పరిశీలించి ఒకవేళ వైస్ ప్రెసిడెంటు చేసింది న్యాయంగా వుందనుకుంటే ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు, కాని మొదట ఆ ఆర్డరును సస్పెండు చేయడానికి హామీ యివ్వాలి. లేకపోతే క్రొత్త ప్రభుత్వం అనేక విధాల అపోహలకు గురి అవుతుంది. ముఖ్యంగా ఉపాధ్యాయ లోకంలో. మేము స్టాంప్ డ్యూటీ పెట్టి 15 మంది ఎం. ఎల్. ఏ. లను రివిజను పిటీషను ఇచ్చాము. వైస్ ప్రెసిడెంట్స్ అంటే అజాగళ స్తనాల్లాంటి వారు. చట్టంలో వారికి ఎలాంటి అధికారాలు లేవు. అలాంటి వైస్ ప్రెసిడెంట్సు పూర్తి అధికారాలు తీసుకున్నందున యిలాంటివి వస్తున్నవి. అలాంటి ఆసాముల చేతిలో యిలాంటి అధికారాలు వుంచడం మంచిది కాదు. వెంటనే ఆ ఆర్డర్సును సస్పెండు చేయాలని, రికార్డ్సు కాల్ ఫర్ చేయాలని, ట్రాన్స్‌ఫర్ చేసినవారిని ఒరిజినల్ ప్లేసెస్‌లో పోస్టింగ్సు యివ్వాలని, ఆ విధంగా హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :— వారి అర్జీ నిన్న మధ్యాహ్నము ఇవ్వడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ చేసే అధికారాలు వారికి వున్నవి. గైడ్‌లైన్స్‌కు భిన్నంగా వుంటే తప్పకుండా వాటికి స్టే చేసి విచారణ జరిపిస్తాను. వాటిని ఆపి రికార్డ్సు మొత్తం తెప్పించి గైడ్‌లైన్స్‌కు భిన్నంగా వుంటే క్యాన్సిల్ చేస్తాము. నిన్న యిచ్చారు అర్జీ. అది పరిశీలించి స్టే చేసి వివరాలు తెప్పించి క్యాన్సిల్ చేస్తాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు :— ప్రొసీడింగ్సును ముందు సస్పెండు చేయాలి. (turning to the Chairman) You are aware as a lawyer that any order should first be suspended. If it is going to be considered after a long time the purpose will not be served.

శ్రీ బి. సమ్మయ్య :— ఇప్పుడు ఈ సమితి స్థాయిలో జరిగే ట్రాన్స్‌ఫర్సు 11 00 a.m.
ఏమయితే ఉన్నాయో వాటిని అపీలు చేసుకోవడానికి యింతకుముందే కలెక్టరుకు అధికారాలు ఉన్నాయి. కాని యిప్పుడు వేసినటువంటి కమిటీలు ద్వారా యిన్‌కన్వీనియన్స్ యేమిటంటే ఆ జిల్లా యిన్‌చార్జి మినిస్టరుగారు దీనికి చైర్మన్‌గా ఉన్నారు. కనుక అక్కడ ఉన్నటువంటి డి. ఇ. ఓ. గారు, కలెక్టరుగారు, ఈ చైర్మన్ కన్సర్న్‌డ్

మినిస్టరుగారు వీరందరూ కలిసి కూర్చుని వాటిని డీల్ చేయవలసిన అవసరం ఉంటుంది ఇప్పుడు విద్యా సంవత్సరము ప్రారంభము అయింది. ఇటువంటి యిర్రెగ్యులర్ ట్రాన్స్‌ఫర్స్ జరుగుతున్నాయని పిటీషన్‌లు వస్తే మీరు వాటిని ఆ విధంగానే పెండింగులో పెట్టి ఒకనాడు బేన్ ఆర్డర్స్ వస్తాయి. మరొకనాడు బేన్ లిఫ్ట్ చేసినామని ఆర్డర్స్ వస్తాయి. ఈ విధంగా వచ్చిన తర్వాత ఈ ఎకడమిక్ యియర్ లోపల మరల వారికి ఇర్రెగ్యులర్ ట్రాన్స్‌ఫర్స్ జరిగితే ఆ ఇన్‌జస్టిస్‌ను యెంతకాలంలో నివారిస్తారు ? అదికాకుండా ఎక్కడయినా అన్యాయం జరిగిందని మీ దృష్టికి వస్తే దానిని తప్పకుండా విచారణ చేసి వారికి న్యాయం చేయవలసిన అవసరం ఉంటుంది. కాని అది జిల్లా లెవల్‌లో చూసుకోవాలి. మాకు యేమీ అవసరంలేదు అదేదో జరగనివ్వండి అంటే అక్కడ ధర్నాలు నిరాహారదీక్షలు అటువంటివి జరిగితే ప్రభుత్వానికి అప్రతిష్టకాదా ?

శ్రీ కె. రామచంద్రరావు :— గతములో ఈ అధికారము కలక్టరుగారికి ఉండింది. ఇక్కడ సక్రమంగా న్యాయం జరగడం లేదనీ, వారు అపీలు చేసినా కూడా న్యాయం జరగటం లేదనీ, సరిగా అమలు జరగడం లేదనీ ప్రభుత్వ దృష్టికి తీసుకురాగా అది ఎఫెక్టివ్‌గా ఉండాలనే ఉద్దేశంతో ఒక మినిష్టరు గారిని, కలక్టరుగారిని డి. ఇ. ఓ. గారిని కలిపి ఒక కమిటీగా యేర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీకి అపీలుచేసే వారి పెండింగులో ఉన్న కేసులు యేమయినా దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్య తీసుకొని చేయవచ్చును. వారు అపీలు చేయకుండానే కాలయాపన జరుగుతోంది. అంటే యెట్లా ? అయినా కాని ఈ కమిటీని ఒక నెల క్రితమే కదా యేర్పాటు చేయడం జరిగింది. వారు అపీలు ఇచ్చిన సంఘటన యేదీలేదు. అట్లా యేదయినా ఉంటే, అది యేదయినా జాప్యం జరుగుతోందంటే సత్వరంగా యేదయినా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— ఇక్కడ ఒక సమస్య యేమిటంటే మంత్రిగారిని చైర్మన్‌గా పెడితే వీరికి యెన్నో పనులు ఉంటాయి. వీరు ఆ జిల్లాకు పోయి ఆ డెవలప్‌మెంటు కమిటీ సమావేశానికి హాజరయి ఒక్కొక్క టీచరు అపీలు వినేటటువంటి పరిస్థితిలేదు. అది కూడా డిలే కావడానికి కారణం అవుతున్నది. దానికి మంత్రిగారిని యెందుకు పెట్టినారో అర్థం కావడంలేదు. వీరికి తీరిక లేకపోవడంవల్ల

కలెక్టరు, డి. ఇ. ఓ., మంత్రిగారి చేయనిదే మేము ఏమి చేయాలని దానిని అట్లాగే ఉంచుతున్నారు. ఈ యిబ్బంది ఉంది. అది కూడా గమనించండి. కనుక దానికి కలక్టరును, డి. ఇ. ఓ. ను నియమించి? ట్లయితే వాటిని తొందరగా డిస్పోజ్ చేయడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే డిలే అవుతుంది. మంత్రిగారికి యెప్పుడు తీరిక అవుతుందో తెలియదు. ఆగస్టు తర్వాత ట్రాన్స్‌ఫర్స్ జరగడానికి వీలు లేదు. కనుక దీనిని గురించి తీవ్రంగా ఆలోచించాలి.

శ్రీ కె. రామచంద్రరావు:— అది అపీలులో ఉన్న కేసుల విషయంలో అడ్డం రాదుకదా. అయినప్పటికి యిప్పుడు వినుకొండలో జరిగిన విషయంలో వెంటనే రికార్డు తెప్పించి స్టే కావాలంటే యిచ్చి పరిశీలించి నిర్ణయం చేస్తాను.

శ్రీ బి. సమ్మయ్య :— ఇప్పుడు ఇటువంటి పిటీషన్‌లు ఉంటే కలక్టరుకు యిచ్చి అక్కడ కనుక జాప్యం జరిగితే మా దృష్టికి తీసుకురండి అని మంత్రిగారు అన్నారు. ఇప్పుడు మా వరంగల్లు జిల్లాలో పర్కాల సమితి లోపల యిర్రెగ్యులారిటీస్ జరిగినాయని కలక్టరుకు చెప్పినప్పుడు కలక్టరు తన యిన్ ఎబిలిటీని ఎక్స్‌ప్రెస్ చేసినారు. ఎందుచేతనంటే మినిస్టరుగారు ప్రతిసారి టైము స్పేర్ చేయటానికి అవకాశం ఉండదు. దానిని కన్సిడర్ చేయడానికి వీలుండడం లేదు. కనుక దీనిని జనరల్ పాలసీగా తీసుకొని మీ దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు అటువంటి ఇర్రెగ్యులారిటీస్ స్టే చేసి దానిమీద న్యాయ విచారణ చేయించండి. ఎందుచేతనంటే ఇప్పుడు టీచర్స్‌కు ఎకడమిక్ యియర్ ప్రారంభం అయింది. వారెక్కడనో అక్కడ జాయిన్ కాకుండా ఈ డైలమాలో వారికి కష్టం అవుతున్నది. కనుక పర్కాల విషయంలో వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :— మంచిది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— కేవలం వినుకొండ విషయమే కాదు, పర్కాల, ఉదయగిరి వీటికి స్టే యిస్తారా? అది యెక్కడనుంచి అధికారం వచ్చింది? గవర్నమెంటుకు అన్ని అధికారాలు ఉన్నాయి. ఎప్పుడంటే On one side you create an authority but on the other side you act as an upper hand

on the same authority. నేను అదేమిటంటే దీనికి మంత్రిని పెట్టడం నాకు యిష్టంలేదు. కాని దీనిలో ఒక డెలికేట్ పాయింట్ ఉంది. అదేమిటంటే యిప్పుడు సమితి అధ్యక్షుడు ప్రజలచేత యెన్నుకోబడిన వారు. ప్రజలచేత ఎన్నుకోబడిన సమితి అధ్యక్షులు వేసిన ఆర్డరును కలక్టరు కేన్సిల్ చేయడం యేమిటని ప్రశ్న వేసినారు. కనుక జిల్లాపరిషత్తు చైర్మన్ అపిలేట్ అథారిటీగా ఉంటే బాగుంటుందని ఒక సూచన వచ్చింది. ఇక జిల్లాపరిషత్తు చైర్మన్ అంటే రాజకీయాలలో ఉండే మనిషికదా వారు అతీతంగా ఆలోచించలేరు కదా అని అన్నారు. అటువంటప్పుడు దానికి కలక్టరును పెట్టాలి అంటే సేమ్ ఆర్గ్యుమెంటు, నాన్ అఫిషియల్ ప్రజలచేత యెన్నుకోబడిన వారు వేసిన ఆర్డరును అధికారి కొట్టివేస్తే యేమి చేయాలన్నప్పుడు దానికి ఆల్టర్నేటివ్ యేమిటి అని దానికి మంత్రిని పెట్టాలన్నారు. కాని యిక్కడ మంత్రిని పెట్టడానికి సూత్రప్రాయంగా వ్యతిరేకం కాదు. అయినాగానీ పంచాయితీరాజ్ శాఖామంత్రిగారే యిక్కడ ఫైనల్‌గా చేసేదే కాని, 22 జిల్లాలకు సరిపోయిన మంత్రులు లేరు. ఆ జిల్లాలకు సరిపోయిన మంత్రులు లేనప్పుడు, యీ మంత్రులువెళ్లి ఆ జిల్లాల్లో కూర్చుని యీ అప్పీళ్లు, దీని రికార్డ్సు తెప్పించుకొని చూసే టైముకూడా ఉండదు. అందువల్ల ఆ కమిటీ ఆల్‌మోస్ట్ ఫంక్షన్ కాకుండా ఉండే ప్రమాదంకూడా ఉంది. మీరు ఆ కమిటీని తీసివేసి మీరే అధికారం పెట్టుకొని యిక్కడనుంచి స్టే యివ్వండి, అభ్యంతరం లేదు. మేము మొదటనుంచి చెబుతూనే ఉన్నాము. ఏమని అంటే సమితి అధ్యక్షులకు, జిల్లాపరిషత్తు చైర్మన్‌లకు ఎడ్యుకేషన్‌తో సంబంధం ఉండకూడదని. దీనిని తీసి వేసి విద్యాశాఖకు హేండోవర్ చేయండి. ఆ విధంగా చేయండి అంటే మీరు ఒప్పుకోలేదు. లోకల్ బాడీస్‌కి అధికారం యివ్వాలని యిచ్చినారు. ఇచ్చిన అధికారాన్ని వారు ఉపయోగించుకుంటూ దానిని దుర్వినియోగ పరచినప్పుడు స్టాట్యూటరీ ప్రొవిజన్ ప్రకారం వివిధ స్టేజెస్‌లో అపీలు జరిగిన తరువాత మీ దగ్గరకు వస్తే మీరు ఆర్డర్స్ యివ్వాలి కాని, మరల యింకొకరికి పవర్స్ యివ్వడం యెందుకు ? You do this or that. You take away all those powers వారికి యే అధికారం లేకుండా చేయండి. వారిని డెవలప్‌మెంటు సైడు మాత్రమే చూడమని చెప్పండి. ట్రాన్స్‌ఫర్స్ విషయం వారికి యివ్వకుండా, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు చెందిన డి. ఇ. ఓస్ కు యివ్వండి అది రాజకీయ దుర్వినియోగం జరుగుతుందని మినిస్టరుకు యిస్తే he is also a politician How the Government is going to solve the problem ? అన్నది చూడాలి. కాని స్టే అడిగితే వెంటనే ఆర్డరు యిస్తామని అంటే ప్రతి ఒకరు మంత్రి దగ్గరకువచ్చి మా సమితికి ముందు స్టే యివ్వండి తర్వాత చూద్దామంటారు. ఇన్ ఎఫెక్ట్ ఆగష్టు 1వ తేదీ తర్వాత ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలులేదు. ఎకడమిక్ యియర్ ప్రారంభం అవుతుంది. వారికికూడా యిబ్బందులు ఉంటాయి. How he is going to solve the problem ? దీనిని డీప్‌గా

ఆలోచించవలసిన అవసరం ఉంది. తొందరపడి దీనిమీద చర్యతీసుకోవడం మంచిది కాదు, జనరల్‌గా Not about a particular thing

(interruptions)

అక్కడ యేమి చేసినారో? వినుకొండలో యేమి చేసినారో వాస్తవం తెలియదు. If you allow it then every Member for whom the Samithi is against him he will raise the matter in the Assembly and get in done,

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, తమరుకూడా దీనిని కొంత గందరగోళ పరచినారు. అసలు ఒక సమస్య ఒక ఊరికి పరిమితం అయితే అది పర్యాలకు పోయి, వరంగల్లుకుపోయి, యెక్కడపడితే అక్కడకు పోయేటప్పటికి అసలు సమస్య డైల్యూట్ అయిపోతోంది. ఇప్పుడు పర్టిక్యులర్ యిస్యూమీద పొరపాటు జరిగిందని వాస్తవం అని మంత్రిగారు అంగీకరించి మీదట అపీలుచేసినాము. స్టే యివ్వమని అడిగినాము. ఇప్పుడు వెంకయ్యనాయుడుగారు చెప్పింది జనరల్ యిస్యూ, అది జనరల్‌గా ఆలోచిస్తే ఆ విధంగా చేయాలని కూడా చెబుతున్నాము.

CHAIRMAN :— The subject is with regard to Vinukonda.

శ్రీ బి. సమ్మయ్య :— జన్ జనరల్‌గా వినుకొండ కాని, యేదైనా కాని యీనాడు సమితి అధ్యక్షులకు యిచ్చిన అధికారాల గురించి యెవరూ క్వశ్చన్ చేయడం లేదు. అది సక్రమంగా వినియోగించకపోతే, ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు అది యిర్రెగ్యులర్ అని ప్రభుత్వం అనుకున్నప్పుడు ఆ విషయంలో చర్య తీసుకోమని కోరడం తప్ప యీ అధికారాలు తీసివేయమని యెవరము కోరడం లేదు. ఇర్రెగ్యులారిటీస్ జరిగితే ఊరుకోవడం వల్ల అన్యాయం జరుగుతుంది, ప్రజలలో అసంతృప్తి పెరుగుతుందని చెప్పడం జరిగింది.

శ్రీ ఎం. ఎం. జె. థామస్‌చౌదరి :— అసలు బేసిక్ విషయానికి రావాలి. వినుకొండలో ట్రాన్స్‌ఫర్స్ యిర్రెగ్యులర్‌గా జరిగిందని అంటే దానిని మినిస్టరుగారిదృష్టికి తీసుకు రావచ్చును. రూల్స్ ప్రకారం దానిని రెక్టిఫై చేయవచ్చును. ట్రాన్స్‌ఫర్స్ విషయంలో జిల్లాపరిషత్ మెంబర్స్ ఉన్నారు, జిల్లాపరిషత్తు చైర్మన్ ఉన్నారు. వారందరూ డిస్కస్‌చేసి గవర్నమెంటు అని, మరల జిల్లాపరిషత్తు అనిఅంటే యీరెండింటివల్ల ఆయన ట్రాన్స్‌ఫర్ కాకుండా అక్కడనే ఉండిపోతున్నారు. టీచర్స్ విషయామే ఆలోచిస్తున్నారు. గ్రామాలలో విద్యార్థుల స్టేండర్డ్ పెరిగిందా ఒకసారి ఆలోచించండి. ఒకే గ్రామంలో 3, 4 సంవత్సరములు ఒకే టీచర్ ఉండడంవల్ల వారు అక్కడ చక్కగా 10 ఎకరములు పొలం కొనుక్కొని, బడిలో పాఠాలు చెప్పకుండా జీతం తీసుకుంటున్నారు.

శ్రీ మొహమ్మద్ రజబ్‌అలీ :— అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. వినుకొండ సమస్య యిక్కడ చర్చకు వచ్చింది. కావలసిన ఇన్ఫర్మేషన్ రాలేదు. వారు మాట్లాడేది అసలు విషయాన్ని పెడమార్గాన పెట్టే విధంగా వుంది. జనరల్ అయితే వేరేగా మాట్లాడమనండి. అయ్యగారిని చెయ్యడానికిపోతే కోతి అయినట్లుంది. కాలింగ్ అటెన్షన్‌లో లిమిటెడ్ మెంబర్లు మాట్లాడవలసి ఉంటుందని గుర్తించాలి. అసలు విషయానికి కన్‌ఫయిన్ అయి మాట్లాడితే బాగుంటుంది. అసలు వారు దీనిపై నోటీసు యిచ్చారా?

శ్రీ ఎం. ఎం. జె. థామస్ చౌదరి :— నోటీసు యిచ్చాము. నోటీసు యివ్వకుండా మాట్లాడలేము.

శ్రీ మొహమ్మద్ రజబ్‌అలీ :— వినుకొండ సమస్యగురించి నోటీసు యిచ్చారా?

శ్రీ ఎం.ఎం.జె. థామస్‌చౌదరి :—యిచ్చాను లాస్టు మూమెంటులో యిచ్చాను. నా పేరు ఉందికూడా. బదిలీ విషయంలో జెడ్. పి. చైర్మన్ సమితి చైర్మన్‌తో ఒక ప్యానెల్‌ను వేసి అంటే ప్రపోర్షనేట్ రేషియోలో కమిటీని వేయడం, టీచర్లను ఎక్కడాకూడా 3 సంవత్సరముల కంటే ఎక్కువగా ఉంచకుండా బదిలీలు చేయడం జరిగితే విద్యార్థులు బాగుపడతారు. అది సమంజసంగా వుంటుంది. దీనిని తీవ్రంగా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— వినుకొండ సమితి బదిలీల విషయం వచ్చినపుడు ఏదయినా ప్రభుత్వ బదిలీలు, విశేషమయిన అధికారాలు సెక్షన్ 72 క్రింద "The Government may either suo - mote - cam call for a particular application from any person interested and examine the records of the Panchayat Samithis and Zilla Parishads at Standing Committee and take a decision " అనేది వుంది. దీని క్రింద సభ్యులు అందులో సంబంధించిన ఎం.ఎల్.ఏ. ఈ సమస్య యొక్క తీవ్రతను వివరించినందు వలన మంత్రిగారు యిచ్చిన హామీ ప్రకారం ఈరోజే స్టే ఆర్డరు యిచ్చేటట్లు చూడాలి. జనరల్ ఇస్యూ గురించి మంత్రిగారు అన్ని పార్టీల నాయకులతో సమావేశము జరిపి దీనికొక శాశ్వతమయిన పరిష్కార మార్గము చూడడం మంచిది.

శ్రీ కె. రామచంద్రరావు :— బదిలీ సమస్య చాలా జటిలమైన సమస్య. గతములో అపీల్స్‌కు కలెక్టరుకు వుంటే అది సరియైనది కాదని జడ్జిమెంటు వచ్చినా జెడ్.పి. చైర్మన్‌నో, లేకపోతే సమితి అధ్యక్షుడో దానిని ఇంప్లిమెంటు చేయడం లేదన్ని,

విస్తారమయిన ప్రతిపాదనలు పెట్టి, కమిటీని వేయాలని గౌరవ సభ్యులనుండి సూచనలు వచ్చినందు వలన, డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు బోర్డ్సు ఎట్లాగూ వేశాము కాబట్టి ఆ బోర్డుకు సంబంధించిన మినిస్టరు, కలెక్టరు, డి. ఇ. ఒ. వీళ్ళు ముగ్గురూ కూర్చొని అపీల్స్ తీసుకొని డిసైడ్ చేయాలనే ఉద్దేశముతో క్రొత్త కమిటీని వేయడం జరిగింది. అపీల్స్ ఇంకనూ తీసుకోవడం జరగలేదు. జనరల్ ఇష్యూ కాబట్టి, ఇంకా ఏమైనా యిబ్బందులు వుంటే వాటిని సూచించితే, ఆ సూచనలను దృష్టిలో పెట్టుకొని, ఇంకో కమిటీని వేయడమా లేకపోతే ఎవరితో వేయడం, ఎట్లా వేయడం వాటిపైన కూడా సూచనలను స్వీకరించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమీలేదు. గతములో వచ్చిన విమర్శలను బట్టి ఇప్పుడీ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీని కూడా వద్దని అంటే యింకా ఏమయినా సూచనలు చేస్తే దానిమేరకు సవరించి, దానికి అపీలుకు ఎట్లా పెట్టాలనే దానిపై ఆలోచన చేయడానికి ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కొన్ని ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని అంటున్నారు కాబట్టి అపీల్సుకు పోకున్నా స్టే యిచ్చి వివరాలు తెప్పించి, సరియైన నిర్ణయాలు తీసుకొంటాము.

re - Filling up the posts enquiry in to the Expenditure of Sri Krishnadevaraya University.

SRI P. ANANDAGAJAPATHI RAJU : - The Hon'ble members are aware that while answering S. N. Q. No 4317 - N on 22-2-1984 and Question No. 4317 - M and 6-4-84 relating to the affairs of Sri Krishnadevaraya University, I made an assurance on the floor of the house that instructions will be issued to the University to the effect that no new appointments should take place and no fresh amounts should be spent till such time the elected component of the Syndicate of the University is formed Uponthis, necessary instructions were issued to the Registrar, Sri Krishnadevaraya University on 30-4-1984 with a request to bring the above assurance given by me to the notice of Vice-Chancellor for implementation.

2. The Sri Krishnadevaraya University have taken action and conducted elections to the Syndicate from among the Academic Council members for election of three persons to the Syndicate. Accordingly, three persons were elected (unopposed) to the Synicate on 12-5-84 from the Academic Council.

3. The elections to the Senate have also been completed except for the 3 vacancies of the registered graduates and 2 vacancies of the students. For these five vacancies, the University started the process of conducting election by issuing necessary notification, fixing the dates for filling nominations and holding elections on 3rd and 6th May, 1984. When the election process was going on, some parties brought court orders restraining the University from holding elections to the Senate for which the dates were already announced. The University filed counter affidavit for vacating the stay. In view of this and since the Senate was not completely formed the election to the Syndicate for electing 3 persons from among the Senate members, could not materialies.

4. Since, the University have secured one crore rupees from the U G. C., towards opening of new departments for utilisation on or before 31-3-1985 and also to make immidiate appointments of staff to the new Departments before the academic year starts, the Vice - Chancellor Sri Krishnadevaraya University requested the Government, to withdraw the restrictions imposed on the University consequent on the assurance given on the floor of the House, so as to enable the University, to make all staff appointments and utilise the U. G. C. grants, subject to approval of the Syndicate which can meet with the existing members.

5 With a view to seeing whether would be any breach of assurance given by me, if the request of the University is considered, the advice of the Legal Department is being sought. After advice is received, a decision will be taken on the request made by the Vice-Chancellor, Sri Krishnadevaraya University regarding making appointments and incurring expenditure.

శ్రీ కె. నారాయణస్వామి (దర్శి) :— మంత్రిగారు ఎలక్షన్స్‌కు ఖర్చుపెట్టే దానికి సిండికేట్‌కు ఏదో సంబంధమున్నట్లు భావిస్తున్నారు. ఇపుడు ఎలక్షన్ కోర్సెస్ అంతా తీసివేయాలి. ఇపుడు స్టాఫ్‌ను రిక్రూట్ చేయడం, బుక్స్ తేవడం బిల్డింగ్స్ కట్టడం ఇవన్నీ ఆపుచేస్తే విశ్వవిద్యాలయం పని అంతయునూ ఆగిపోతుంది. ఎలక్షన్

సిండికేట్‌కు జరిగేదానికి వీలులేదు. ఇప్పుడున్న అస్యూరెన్స్‌ను డీవియేట్ చేసి మామూలు డెవలప్‌మెంటు ప్రోగ్రాము చేసుకొమ్మని చెప్పాలి. వాళ్ళేదో లీగల్ డిపార్టుమెంటుకు పంపాలని తాపత్రయ పడుతున్నారు. ఇది ఎవరికి వచ్చేది కాదు. ఈవాళే ఆర్డరు చేయాలని కోరుతున్నాను.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— Sir, the matter was raised and the assurance was given in this very House but now because of certain changed conditions, there is a request that this assurance be rescinded. Therefore the matter has to be examined by the Legal Department and it will be expedited and a decision will be taken shortly.

(Mr. Speaker in the Chair)

శ్రీ సి. జంగారెడ్డి :— కాకతీయ యూనివర్శిటీలో సిండికేట్‌లో ఎం. ఎల్. ఏ. ల నామినేషన్ లేదు. సిండికేట్‌లో నాన్ అఫిషియల్స్ లేకుండా ఎట్లాగు? నాన్ అఫిషియల్స్‌ను యీ గవర్నమెంటు వేయడంలేదు. ఎలక్షన్సు పెట్టి అయినా సిండికేట్‌లో మెంబర్స్‌ను వేస్తే బాగుంటుంది.

శ్రీ డి. నారాయణస్వామి :— అక్కడ ఎం. ఎల్. ఏ ల నుంచి 5 మంది ఎలక్టు అయినారు. మంత్రిగారు అప్పుడు అపొజిషన్ మెంబర్సు వలలో పడి ఇక్కడ ఒక ఎస్యూరెన్సు యిచ్చారు. కాని నేను చెప్పేదానికి, ఆ ఎస్యూరెన్సుకు సంబంధం లేదు కాబట్టి యీ విషయం మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— Sir, I will kindly enlighten you as to how I gave this assurance last time in this august House. There was a petition given by 77 M. L. As.; to the Governor and that was being examined and there seems - that some legislators were having apprehension that the appointments would be made and the money would be spent indiscriminately without any control over it. That is why at that time they requested that the elected component of the Syndicate should be completely constituted. Once the elected component is constituted, there will be

MR. SPEAKER :— Papers laid.

## PAPERS PLACED ON THE TABLE.

re - Disposal of Govt. vacant lands in District and Taluk Headquarters. etc.,

MINISTER FOR REVENUE (Sri P. Mahendranath) :— Sir, I beg to place on the Table, a copy of G. O. Ms. No. 633, Revenue dated : 15-5-82 regarding disposal of Government vacant Lands in district and taluk headquarters, Municipal Towns and major Panchayats, in pursuance of an assurance given while answering LAW. No. : 412-J on 23-8-1983.

MR. SPEAKER :— Paper placed.

## GOVERNMENT BILLS :

Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess Bill, 1984.

MINISTER FOR WORKS (Sri Nallapareddy Sreenivasulu Reddy):— Sir I beg to move .or leave to introduce the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess Bill, 1984.

MR SPEAKER :— Motion moved.

The Question is :

That leave be granted io introduce the Andhra Pradesh (Krishna and Godavari Delta Aera) Drainage Cess Bill, 1984.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

Andhra Pradesh (Andhra Area) Drugs (Control) Repeal Bill, 1984

Minister for Law (Sri Y. Ramakrishnudu, on behalf of Sri S. Ramamuni Reddy) :—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh (Andhra Area) Drugs (Control) Repeal Bill, 1984.

MR. SPEAKER :— Motion moved.

The Question is :

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Drugs (Control) Repeal Bill, 1984 "

(PAUSE)

The Motion was adopted and Bill was introduced.

ANDHRA PRADESH PUBLIC PROPERTY (PREVENTION OF DESTRUCTION AND LOSS) BILL No. 1983.

(L. A. LILL No. 35 OF 1983)

MR SPEAKER :— Now the Minister for Municipal Administration will move for withdrawing the A. P. Public Property (Prevention of Destruction and Loss) Bill, 1983) (L. A Bill No. 35 of 1983)

Sri S. Jaipal Reddy :— Sir, for moving I can understand but here, the Minister must explain the the House and enlighten the reasons for withdrawing the Bills. What are the reasons ?

శ్రీ సై. రామకృష్ణుడు :— ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఏజిటేషన్సులో గాని, స్ట్రయిక్సులో గాని పబ్లిక్ ప్రాపర్టీకి నష్టం వచ్చినపుడు రీజనబుల్ నష్టపరిహారం యివ్వాలని ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. కాని ఈ బిల్లు యిక్కడ యింటర్‌డ్యూస్ చేసిన తరువాత సెంట్రల్ గవర్నమెంటువారు ఈ విషయంలోనే ఒక ఆర్డినెన్సు యిష్యూచేశారు కాబట్టి యిది యిక్కడ తీసుకురావలసిన అవసరం లేదని ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవడం జరుగుతోంది.

అది పార్లమెంటు ఉభయసభలలో ప్రవేశపెట్టిన బిల్లు. అప్రూవ్ అయింది. ప్రెసిడెంట్ ఆఫ్ యిండియా ఎసెంటుకి ఉంది. సెంట్రల్ గవర్నమెంటు ఆల్‌రెడి ప్రవేశపెట్టింది కనుక ఆ బిల్లు ఎగ్జిస్టెన్సులోకి వస్తే దేశమంతా అమలులోకి వస్తుంది కనుక ఈ బిల్లు ప్రాధాన్యత ఉండదు. లా డిపార్టుమెంటు సలహా తీసుకున్నాము. వారి అభిప్రాయం కూడా యిదే. కనుకనే విత్‌డ్రా చేసుకోవడం జరుగుతున్నది. 11-3

Sir, I beg to move :

"That leave be granted to withdraw the Andhra Pradesl Public Property (Prevention of Destruction and Loss) Bill, 1983.' (L. A. Bill No. 35 of 1983)

MR. SPEAKER :— Motion moved.

The question is :

"That leave be granted to withdraw the Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1983."

( Pause )

The motion was adopted and the Bill was withdrawn.

## SHORT DISCUSSION ON THE STATEMENT MADE BY THE CHIEF MINISTER ON 25-6-1984 ON HIS VISIT TO UNITED STATES OF AMERICA

—x—

MR. SPEAKER :— No it is 11-30 a. m. There are two hours now. We shall take up the discussion straight-away. Mr. Madan Mohan, are you speaking. There are so many people who want to speak. See that as less of time as possible is taken.

SRI A. MADAN MOHAN :— Sir, I quite understand and appreciate your inconvenience. It is not such a small issue. Otherwise, there is no need for us to ask for a discussion.

MR. SPEAKER :— We must complete this in two hours

SRI A. MADAN MOHAN :— It is not necessary that we should confine this to two hours. If necessary, we shall extend.

MR. SPEAKER :— We shall see. Now you might initiate the discussion.

SRI A. MADAN MOHAN (Siddipet) ; - Sir, the people of the State had different aspirations altogether In fact, there is hardly any example where the people of a particular State have risen to the occasion accepting that a new government would be able to bring and cater to their needs and probably create better things including self-respect That is the reason why the Telugu Desam Party has come to be kicked into power by the people of Andhra Pradesh, within nine months It is a very short span of time for any political party indeed It is not only that, Sir, the name of our beloved Chief Minister Sri Rama Rao garu also had found entry into the Guinness Book of World Records. It is not a small thing; it is a very extraordinary measure and my party has respected the wishes of the people of the State and we have accepted the verdict of the people We said; Yes,' if the people want a change, they should be given an opportunity in democracy. At the same time, both the people and my party expected a lot from the Government including the protection of the so-called self-respect and honour of the Telugu speaking people

There have been many stories at the time when the Chief Minister was leaving for the United States of America Sir, subjectively speaking I dismissed many theories because I do not normally believe anything without any reason or where I cannot substantiate with at least circumstantial evidence. But, unfortunately my fears are getting confirmed the way the entire entourage has been undertaken. Well, it is only for a paltry sum of Rs 159 crores which is very proudly being proclaimed by the Chief Minister after his return from the U. S A Sir, Rs. 159 crores as far as I know, subject to correction, the Reserve Bank of India does put a clause for raising of the funds specially when concerns foreign investment. I think it is only 5% of the investment that we are allowed and the rest has to be raised from various financial agencies and various financial sources. The Chief Minister except making a very bald and generous statement to say that he has been able to get about Rs 159 crores from those living in United States of America for investment and for the development of the industrialisation in the State has not categorically made it clear as to the equity component, as to insti-

tutionalised loans and what are the other resources and what exactly is the investment. Even in that investment for any investment that is to be made, to the extent that I had seen either in our State or in other States, everything is priced for it. Even the technological assistance is priced, the man-resources is priced and other equipment also is priced. He was saying with a sense of pride about the equipment assistance by those living there. Well, it may be the first exposure of the Chief Minister to a foreign country and and much more so to the U S. A., subject to correction again. But, I had an opportunity of going to USA three years back. I have nothing to say against the American people as such. It is a great nation like any other nation. But to get one self bloated with small and petty thing and also to say that he has been getting much more from there, does not attract me or any other commoner in this country, particularly in the State. It is a very unfortunate situation through wich we are passing through. I will come to the entourage at a subsequent stage during my debate.

But suffice it to say for me that well, it is nothing. It is nothing but creating a mole out f oa mountain. What he has been able to get is something which is not to my mind appreciative. I do not know whether the Chief Minister is alive to the fact that in the name of equipment, some times we have witnessed an equipment which has become out-of-date and lost its relevance to the time and pace of the technology in the world is thrown at our face as gift, a thing which otherwise probably, they would have thrown into the Pacific Ocean or put as junk. Such an equipment is thrown at our face as a gift. In fact knowing little about the technological pace of development a person like Madan Mohan or Rama Rao would be flabbergasted about the doles that are being doled out by foreign countries. One has to take care about these things. The Chief Minister is not Mr. N. T. Rama Rao and Mr. N T. Rama Rao is not the Chief Minister. A chief Minister is different from Mr. Rama Rao in person. A Chief Minister carries greater responsibility on his shoulders not only in respect of excercising one's restraint specially whe he goes abroad leaving the shores of the nation but is also expected to see everything with care and caution. Unfotru

nately, my charge against the Chief Minister or his entourage is that they have not been able to really exercise their restraint. They were flabbergasted and they did not realise as to what they are indulging into. This is my charge.

Now, Sir, before going we have seen in the Newspapers that the Executive Officer of the T T D and other staff had been directed to leave for Bombay to purchase silver worth Rs 4 lakhs to make the idols of Lord Venkateswara on one side. I do not know what on the other side. It is for the Chief Minister to explain. But, when the criticism came about that such thing cannot be done, probably that was converted into copper and it was embossed in copper. All these things were taken. He owes an explanation to the House whether he has gone as Chief Minister or a preacher like Swami Vivekananda, Sankaracharya, or Krishna cult or Rama cult or as a secular Chief Minister The Chief Minister should realise the burden on his shoulders and is one who has sworn by the name of Constitution. Our Constitution is of secular character and it cannot take sides between Hindus and Muslims. I am told that some of the brethren belonging to a minority community got annoyed with this type of religious speech by the Chief Minister. It is not surprising if to-morrow they call Sri Sultan Salahuddin, I mean no offence to him to say that here is a muslim leader who can be invited. You are creating communalism which is not good I would like to tell one thing. There are certain things that are permissible within the State and there are certain things permissible with in the country. But there are many restrictions for anybody who goes there. He goes first as an Indian and then only as Telugu-speaking man. If I have understood in the right spirit and right context, the Chief Minister has gone there as first Indian and then only as Telugu-speaking man. He cannot go as a Telugu-speaking man and then subordinate the national concept and nationalty and send patriotism down to the gutters. Unfortunately I am forced to say that this smacks not of patriotism but something else than patriotism.

I had also been to U S A where I have had occasion during my stay there. While doing so, we had discussions with the North

American Telugu people and we discussed with all those Indians who lived there and interested in medical profession and about investment. We have not created a line of demarcation between Telugus and non-Telugu speaking people When an Indian goes and tries to create a line of demercation between Telugus and non-telugus, it is a very unfortunate situation.

And who are the persons you have taken from the Medical Department? The information that I have is Dr. Venkaiah Chowdary. He is a personal friend of mine. That part, is it in the fitness of things that a Cardiologist or an Heart Expert should be in the entourage to negotiate about the medical facilities that are to be created in our country or in our State ? I also went and it was Sri C. N. Shastri, Secretary and Dr. Venkatarao, Director of Medical Education who is retired. the persons concerned whom I have taken. And whom did you take ? How do you justify the inclusion of Dr. Venkaiah Chowdary in your entourage ? You have also taken Mr. Sitaramaiah, this again is subject to correction. The Chief Minister has to answer It is said that he has been his private auditor for decades. Is it the consideration ? Otherwise, what are the extra-ordinary qualifications that he possesses that you should have a non-official included into the official delegation ? This is most surprising and shocking. Sir, the people of the State have become helpless by electing them for five years because the reigns will not come back into their hands. This is the unfortunate situation. Probably; the people of the State have to pay the price for it But what is the blunder they have committed that you take them for a ride. And you have converted the entire state machinery into your private estate or personal property and you think that they can act and dance to your tunes.

I would like to remind the august House that when Hitler started his first coneept in Germany, the people accepted and they were really attracted, they became excited and they thought, here is a saviour of the people of Germany. Ultimately they started realising his attitude of Dr. Jekyl and Hyde. When his real face got exposed before them, they did realise as to what price the people of

Germany had to pay for electing such a leader, Well, you might as well carried on in Asifnagar by saying "Sare Jahanse Achcha, Hindustan Hamara" a few words and trying to attract minorities And at the same time taking the assistence of the BJP friends tried to rig the elections. That a different thing. I am not going into that aspect nor am I saying anything against any political party. I am only trying to explain the character of the Chief Minister in which he would like camouflage the people of the Andhra Pradesh. Since he has experties in histrionic talents, he can certainly do so- but not for all times. There is a famous saying, Sir, which you also know and all Members now that a person can fool all people for some time. A person can fool somebody for all times but a person cannot fool all people for all times. This famous axim is relevant to day. It is as relevent to-day as it was some decades back. Who are the other members of the entourage?

Where was the need for a D. I. G. (Intelligence) to go along with you or escort you? I have never seen. At least to my mind, I know many other Chief Ministers of the Andhra Pradesh State who have also had on occasion to go abroad but never did they take a D I G. of Police (Intelligence). You have taken the D. I. G. (Intelligence) and you also owe an explanation in what context was he of great help to you But one thing I might tell you, some of the officials including ministers who used to look on their shoulders to see whether he is present felt a sigh of relief during his absence Probably they might be thankful to the Chief Minister for this so that they could at least talk freely and breath free air and give free expression As regards the other Members who have gone there, well I do not have the list. Probably every body has to account for how it was necessary and how it became justifiable and why their services were warranted. A colossal amount - lakhs of rupees was spent on the entourage and the Chief Minister has to explain whether he was justified in spending lakhs of rupees by taking such a huge entourage.

I would like to say a few things about the so-called industrialisation. This ANRICH, known as THE ANDHRA PRADESH STATE

NON-RESIDENT INDIAN INVESTMENT CORPORATION is not a newphenomenon or a nomenclature given by Sri N.T. Rama Rao or Telugu Desam Government. In fact, this was founded during our government. You would also remember last time when the Demands on Industries was being discussed, I told the Chief Minister that he was trying to undo what had been done by the previous government, and even in respect of such of these efficacious institutions which were otherwise working very efficiently. he was trying to demolish in an indirect method as to amalgamate ANRICH with A. P, Development Corporation. I said let this Corporation have an independent entity of its own. In order to please some officer or in order to favour some officer or probably you wished to believe in only few officers and not every body, you tried to amalgamate and thereby destroyed its identity, and autonomy.

You will have to explain every pie of what your so-called investment is going to be. The most painful thing is about the utterance of the Chief Minister soon after his return to the State. Every telugu speaking and self - respect person has to bow head in shame. It is really a matter of shame that the Chief Minister excited about his fifteen day tour of USA speaking to pressmen has compared ,Our bath-rooms with the the roads of USA'. What a shameless approach. It is a most degenerated thinking for any Indian. There may be some neo-rich people there. We are not trying to have a dig at the people of America. No. They may have their own culture, they may have their status. After 250 years of hard struggle, they might have become rich. But how many of them are really happy? Americans are known for indulgence in narcotic drugs because they do not get peace. The birth of Krishna cult USA is because of imperialistic advancement and greed where the man reaches the pinnacle and ultimately searches for peace and contentment. Having got that deprivation of the material prosperity because of the degradation of moral value system, they are now in search of peace. They are now looking to the East.

Our Chief Minister compared the roads of U. S. A with the bed rooms of Andhra Pradesh or India. Even comming to the roads I would like to tell one thing. I don't know in which road he was taken in Newyork. I have visited all cities. I have visited Newyork, Chicago and Pitsburg. I don't know whether he has been able to come across even on the main road in Newyork where sewerage is so polluted. It comes in the form of gas mainly on the roads. I had to put my karchief on the nose since it was a polluted gas. I don't know which American roads he is praising about. He is having an inferiority complex. He is speaking high of those people and thereby belittling about our own self. Mere visit of 15 days will not give you enough opportunity to make an introspection into the American way of living. You are trying to ridicule your own people in your own motherland. It is a very unfortunate situation. I don't know whether the Chief Minister was taken by the entourage to the down towns of Chicago, Newyork and Pittsburg where people try to take life out for mere dollars. The proverty is so much and the crime is so much. I don't know whether he has been told certain real things. You go through the statistics of the world Chicago has the highest crime rate in the whole of the world at one time. I am not prepared with a sence of authenticity right now but I can vouchsafe that few years back Chicago has the highest crime rate in the hole of the world. He has not seen the slums of U. S. A. He has not seen the Aparteeid problem in U. S. A. and he has not seen the sense of discrimination that any black including Indian and Pakistans are looked down with a sence of second rate citizenship. I do't know which self-respect he is talking about. Naturally I expected the Chief Minister when he has gone there he has gone as sole representative of the six crores of Andhra people. Not only that but he has also gone there as an Indian representative, as a responsible politician representing our country. But I did see very little about of what he has represented about India, its culture, its heritage, its philosophy, its character. We are a poor Nation. I do not know whether he kenw the contemporary history in the world as to what is happening in the third world, what is happening in the African countries, what is happening in the Islamic countries in the Gulf.

Who are the persons responsible for Iran - Iraq war? What has happened in Granada? What is happening around your country? What has happened to Srilanka, Pakistan and Bangla Desh? If you only understand the geographical map and the current political history, then you will become more partiotic then myself and certainly he will be able to realise the mistake. I want to remind the Chief Minister most respectfully that he has taken a very hasty decision of retiring people by reducing the age from 58 to 55 years. We did tell him in the subsequent session You have made a mistake. Now you have to pay. Rs. 150 crores through your nose which is going to add a great burden on the State's exchequer. Luckily the State Government has gone to the Supreme Court whereby the Supreme Court gave a sence of relief to the Government. Otherwise they had to pay through their nose We have also sueg-ested to them. It is not just to ridicule the Chief Minister or the Telugu Desam Government. I am saying it with a sence of responsibility. On the other day when Mr. Ramakrishnudu introduced a Bill banning wet cultivation in the twin cities and other cities like Vizag, Vijayawada, I have complimented this Goverment. I congratuleted this Government for having brought such a good piece of legislation. My party has a sence of responsibility. We did rule this State for the past 35 years consequively and that is how our sense of responsibility has increased. With that responsibility we carry on even when we are in the Opposition Benches. Whenever the Government did a good job we have complimented them. Whenever they wanted our help we did cooperate with them' On the very first day I said that this is going to be our sheet anchor. The policy of our party is that we will help this Government and run this Government for the next five years or as long as people want will we are prepared to extend our cooperation. We give all our constructive co-operation for all the good things that this Government do but we cannot become helpless spectators and shut our eyes to the realities when the Government errs on the wrong side If it errs on the right side it is all right. If it errs on the wrong side, naturally it is the duty of our Party to point out the same. That responsibility is also cast on our shoulders.

Coming to the Rs. 150 crores, if only you had invested Rs. 150 crores, it would have generated lot of employment. It would have given a boost to the industrial development of our State. You have not listened to this rationale. You have not been convinced about the reasoning because you have said it. Since king can do no wrong, since you have said you have done irrespective of whether it is right or wrong the orders have to be carried on. Any person who is really concerned about the people should be able to look to the other's point of view When there is some rationale in what is said about, you have got to accept. That is statemanship, that is the approach, that is the political sagacity and that is the political wisdom with which one has to work. That is more so when he heads the State. When he is the Chief Minister, when he is the custodian of six crores of Andhras, he has greater responsibility. He is not Mr. Rama Rao. He is the Chief Minister and that responsibility he has to always imagine and assume when he is carrying on with everybody. I understand the case with which you would like to run through. Now what are the types of industries that the has got for the State? I don't know the so-called prposed industries which he would like to bring Does food processing etc., require any technology? There may be some engineers and scientists even in Telugu Desam. I know more enlightened youngsters have come and I have always complimented them. I said 'try to look through not for this five years but try to look through the political public life in the correct perspective. Except saying that, I have love and affection for many of the youngsters who got elected from Telugu Desam, There are many brilliant youngsters with all educational qualifications and background. Only thing they need is further exposure to the intricacies of public life, and diplomacies of politics. That would really make them a little more strong. You required some memory tips. Then you can proclaim and take it with a sense of pride that you have got this. Our is a predominantly agricultural State and it gives the benefit the small farmers

living in the rural areas whose economy is grippled today. You have got to generate economy for those small farmers. The electronic equipment is a high man's dream. Suppose I have a T. V. and a video in my house, because it is catering to my ego or my taste. Sometimes it may be necessary but it is not as necessary and as essential for the State to have a bagasse industry which can creat a newsprint and other things where agricultural products or agricultural waste can be made use of and thereby you can help the small farmer to regenerate his economy, who in turn would be able to really contribute to the general economy and general industrial growth to your State. Certainly you have not brought. You have brought some electronic equipment. As Jaipal Reddy has rightly suggsted it is only a proposal to bring about.

Regarding exchange programme of Physicians, it is nothing new. Last year when we met we did discuss. We did accept some exchange programme as long as such of those professors we belong to our country and our State would like to come here and deliver the lectures for the medical students here, it can be done. Forget about bringing them Now probably it has become the necessity for you, because very thoughtlessly this Government had retired many people on the pretext of 55 years of age and ban on private practice. I can quote a few examples. Dr Waghray, Dr. Ranganadha Rao, Dr. Rao, ENT specialist, Dr. P. S. Rao who is a cardiology specialist - where did you keep all disciplines and all super specialities of the medical department and Health Department. I have carried that burden for 4 1/2 years and I know the pinch of it. You have thrown the entire medical profession to the winds. Where are those experts? Now you have to go and search somewhere in USA. Not only have to search for the talent but you have to ask them to come here I can understand that, but you are going with a begging bowl for this paltry amonnt of Rs. 159 crores. You have really pulled down the self-respect of the Andhra people, You have done really more damage than good to the State

కుమారి కె. ప్రసూన (సనత్‌నగర్) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అమె 12-00 Noon
రికా పర్యటన ముగించుకు వచ్చిన తరువాత స్టేటుమెంటు యిచ్చినపుడు ప్రతిపక్ష నాయకులందరూ, కొంతమంది అధికార పక్షానికి చెందిన సభ్యులూ, రెండు గంటలసేపు దీనిమీద చర్చ కావాలనుకున్నప్పుడు, వారు ముఖ్యమంత్రి తెచ్చిన పథకాలను గురించి ఆలోచిస్తారని, వాటికి నిర్మాణాత్మకమైన వివరణ, వాటిలో వున్న పరిజ్ఞానానికి తగిన సహాయ సహకారాలను అందజేస్తారని నేను ఆశించాను. కాని చివరకు వ్యక్తిగతమైన దూషణ క్రింద మారింది. ప్రతిపక్షం అనేది ప్రభుత్వం చేసిన ప్రతిపని విమర్శించేదిగా వుంటుందని నేను ఆశించలేదు. నాకు తెలిసినంతవరకు మదన్‌మోహన్‌గారు ఆలోచనాపరులు, విజ్ఞానవేత్త. ఆయన ఒకరోజు చేసిన కామెంట్సు చూస్తే, ఈనాటి రాజకీయాలలో, ప్రభుత్వంలో రాజకీయ నాయకులనేవారు కేవలం ఎన్నికలకోసం, ఓట్లకోసం, లేకపోతే ప్రభుత్వాన్ని, పార్టీని మెప్పిస్తే ఉన్నత ప్రభుత్వంలో స్థానం ఉంటుందనే రీతిలో ఉంటున్నారు. వీరంతా నిజమైన స్టేట్సుమెన్‌గా వుండి మంచి నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. రామారావుగారు అమెరికానుంచి రు. 158 కోట్ల రూపాయలు పెట్టుబడిగా తీసుకువచ్చామని ప్రకటించారు. రిజర్వు బ్యాంకు నిబంధన ప్రకారం కేవలం ఐదు శాతం మించి పెట్టుబడి పెట్టడానికి వీలులేదు. అందువలన పెట్టుబడి రు. 8 కోట్లకు మించి వుండడానికి వీలులేదు. ఈ రు. 8 కోట్ల పెట్టుబడి రావటం అంటే గొప్ప విశేషం కాదని వారు అన్నారు. కాని అది సబ్జెక్టు టు కరెక్షన్ అన్నందుకు కొంతవరకు సంతోషిస్తున్నాను. ఈ ఎంటర్‌ప్రిన్యూర్స్‌లో వేరియర్స్ టైప్స్ ఉన్నారు. పార్టనర్‌షిప్, జాయింట్ వెంచర్, ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీస్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీస్ వున్నాయి. ఒక్కొక్క దానిలో నిబంధనలు ఒక్కొరకంగా ఉంటాయి. ఈ నాన్ రెసిడెన్షియల్ యిండియన్సు భారతదేశానికి వచ్చి స్వంతగా వ్యాపారం చేయాలనుకున్నప్పుడు నార్మల్ టైప్ యిండస్ట్రీస్‌లో 45 శాతం వరకు యిన్‌వెస్టు చేయడానికి అవకాశం వుంది. ఈ ప్రయారిటీ బేసిస్ యిండస్ట్రీస్‌లో యిండస్ట్రియల్ యాక్టులోని షెడ్యూలు 'ఎ' కాని షెడ్యూల్ 'బి' కాని వున్న ప్రకారం 7.5 శాతం వరకు యిన్‌వెస్టు చేయవచ్చు. ఎక్స్‌పోర్టు ఓరియంటేషన్‌లో మనకు విదేశీమారక ద్రవ్యం ఎక్కువ కావాలి గనుకనూ, మన దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విదేశీమారక ద్రవ్యం ఎక్కువగా కావాలి. కనుకనూ, దానిని సంపాదించడానికి వంద శాతం దాకా పెట్టుబడి పెట్టడానికి అవకాశం వుంది. కాబట్టి ఏ విధమయిన యిండస్ట్రీగురించి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు, ప్రకటించారు అనేది ఆలోచించకుండా ఒకేసారి మాట్లాడడం అన్నది ఎక్కువ సందర్భోచితం అయిన వ్యాఖ్య కాదనుకుంటాను. వాళ్ళు చెప్పిన ప్రకారమే జాయింటు వెంచర్స్ అయితే 5 శాతం మించి వుండటానికి వీలులేదు. శ్రీ రాజిరెడ్డి

గారు పారిశ్రామిక వేత్తగా పేరు సంపాదించిన వారు, సంస్థ నిర్వహణ గురించి ఆయనకు తెలుసు. ఆయనకూడా ఈ రకంగా మాట్లాడడం అసందర్భమని నేను అనుకుంటాను. ఒక వైపు మదన్‌మోహన్‌గారు మాట్లాడుతూ లౌకికమయిన రాజ్యాంగంలో వుంటూ మన ముఖ్యమంత్రిగారు విదేశాలకు వెళ్ళి మన ప్రాశస్త్యం గురించి చెప్పడం హాస్యాస్పదం అన్నారు. మరోవైపు ఈ దేశం గురించి చిన్నచూపుతో వున్నారని అన్నారు. అమెరికా నిధులగురించి గొప్పగా పొగిడారన్నారు. కాని ఒక్క సంగతి ఆయన మరచిపోయారు. ఈ నాటికి భారతదేశం ప్రపంచ దేశాల్లో ఉన్నతస్థానానికి వచ్చిందన్నా, ఈ రోజుకు ప్రపంచ దేశాలవాళ్ళు భారతదేశానికి వచ్చి కీర్తిస్తున్నారన్నా, దానికి కారణం మనసిద్ధాంతంలో, మతంలో వున్న సర్వమానవ సౌభ్రాతృత్వమే కారణం. వివేకానందుడు ఈనాటికి చిరస్థాయిగా నిలిచి వున్నాడన్నా, ఆయన సిద్ధాంతాన్ని ఈనాటికీ మనం ఆచరిస్తున్నామన్నా, ఈ కృష్ణతత్వం ప్రపంచపు నలుమూలలా కేవలం హిందువులే కాదు, క్రిష్టియనులు యితర మతస్థులు కూడా అర్థం చేసుకొని, భారతదేశానికి వచ్చి ఈ దేశ ప్రాశస్త్యం ఈనాటికీ పొగుడుతున్నారన్నా, అది కేవలం పరంగా అనుకోవడం పొరపాటు. హిందూమతంలోని ఔన్నత్యం సర్వమానవ సౌభ్రాతృత్వమే కారణమని మరోసారి సవినయంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఏమతాన్నీ కించేపరచలేదు. ఈ మూలతత్వాన్ని ఆయన ప్రతిపాదించారు. దాన్ని యింకోమతం వారిని కించపరచారని అనడం వారిమీద బురద చల్లడానికే తప్ప వేరొకటి కాదు. నిజంగా రోజూ ఒక విభేదం సృష్టించడం కాంగ్రెస్ వారికే చేత నవుతుంది. మతపరమైన అల్లర్లు చేయడంలో వారికే సామర్థ్యం వుంది. వాటిని వదలి ఈ పర్యటన గురించి మాట్లాడడం జరిగితే ముఖ్యమంత్రిగారి వ్యాఖ్యతో అంగీకరించడం జరుగుతుంది. అమెరికా అభివృద్ధి చెందిన దేశం, భారతదేశం వెనుకబడిన దేశం. ఈ దేశంలో సాంకేతిక రంగంలో మనం ఎంతో వెనుకబడి ఉన్నాము. మన శాస్త్రవేత్తలు అక్కడికి వెళ్ళి వాళ్ళకు సాంకేతికంగా తోడ్పడుతూ ఉంటే, మీరు మీ మాతృదేశానికి వచ్చి మీ సేవలు అందించండి, ఈ దేశాన్ని సాంకేతిక పరంగా ఉన్నతదశకు తీసుకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి గారు కోరడం జరిగింది. మీరు మీ మాతృభూమిని మరచిపోవద్దని ఆయన చెప్పింది విమర్శలకు గురియయింది. అయన ప్రతి ఉపన్యాసంలో, మాటలో ముందు మేమంతా భారతీయులం అని చెప్పి ఆ తరువాతనే తెలుగు వారమని చెప్పారు. ప్రాంతీయ తత్వాన్ని గాని లేదా మరే దురభిమానం ఆయన రెచ్చగొట్టలేదు. మదన్‌మోహన్‌గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక

రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ అగ్రోరియన్ వేస్తు సెక్టరు అనే విషయం మరచిపోయి, హైరీ టెక్నిలాజికల్ కంప్యూటర్సు, ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్, పెట్రో కెమికల్ ఇండస్ట్రీస్ గురించి ఒప్పందాలు చేసుకు వచ్చినందువల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. వారు ఒక్క విషయం మరచిపోయారు. వారు చెప్పినట్లు భారతదేశం పూర్తిగా వ్యవసాయ రంగంమీద ఆధారపడి వుంది, కాని ఆ వ్యవసాయ రంగంలో అందరికి సరియగు ఉపాధి లభించడంలేదు. ఈ రంగంలో పాక్షిక నిరుద్యోగం, ప్రబలి ఉంది వీటిని తగ్గించాలంటే ఆర్థిక పరిస్థితిలో మార్పులు తేవాలంటే తప్పకుండా పారిశ్రామిక రంగంలో మార్పులు తేవాలి. ఇది కేవలం ఇండస్ట్రియలైజేషన్ వల్లనే సాధ్యం అవుతుంది. పారిశ్రామిక అభివృద్ధితో బాటు ఆర్థిక అభివృద్ధి కూడా సాధ్యం అవుతుంది. మనం ఒకవంక వ్యవసాయరంగాన్ని మరొకవంక పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిచేసు కుంటూ వ్యవసాయ రంగంలో ఎక్కువగా అవసరానికి మించి వున్న శ్రామికులను పారిశ్రామిక రంగానికి మరలించినట్లయితే అభివృద్ధి సాధించడానికి వీలు ఉంటుందన డంలో సందేహం లేదు. ఉద్యోగావకాశాలు పెరుగుదల, ప్రాంతీయాభివృద్ధి, సాంకే తిక ప్రగతి ద్వారా మనం మనకున్న వనరులను అత్యున్నతంగా ఉపయోగించి ఆర్థిక రంగంలో స్వతంత్రంగా బ్రతకడానికి వీలు పడుతుంది కాబట్టి కేవలం వ్యవసాయం మీద వ్యవసాయ సంబంధమైన పరిశ్రమల మీద ప్రాధాన్యత ఇవ్వడం పొరబాటని, ఆ పొరబాటు మనం చేయకుండా ఇకముందు భారత దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగ ప్రాముఖ్యతతో బాటు పారిశ్రామిక అభివృద్ధికి కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని చెప్పడమే ఆయన ఉద్దేశ్యం. మదన్‌మోహన్‌గారు, బాగారెడ్డిగారు 1981 లో పరి శ్రమలను సందర్శించడానికి ఇతర దేశాలకు వెళ్ళి ఉన్నారు. వాళ్ళు ఎంత పెట్టుబడి ఇక్కడికి తెచ్చారు? ఆ రోజున ఆంధ్రప్రదేశ్‌కు ఏమి సాధించి పెట్టారు? తెలుగు దేశ చరిత్ర, వైభవం ఎంతవరకు పునఃనిర్మించారని ఆలోచిస్తే సమాధానం దొరకదు. ముఖ్యమంత్రిగారు గిన్నిస్ బుక్‌లోకి కూడా ఎక్కడం జరిగింది. అంత గొప్పదనం గలిగిన వ్యక్తి ఏమి చేశారని ప్రశ్నించినప్పుడు ఏమి చేశారని ఒక్కసారి ప్రశ్నించు కోండి. అంత గొప్పదనం కలిగిన వ్యక్తి ఏం చేశారనే విషయం ఆలోచిస్తే తెలు స్తుంది. పేదలకు ఇండ్ల స్థలాల సమపాయం కల్పించడమూ, బలహీన వర్గాలకు గృహాలివ్వడమూ, ఇంకా ఇతరత్రా మొట్టమొదటి స్థానం మన ఆంధ్రప్రదేశ్‌కే దక్కింది. మదన్‌మోహన్‌గారు మాట్లాడుతూ, చైనా, పాకిస్తాన్ మొదలయిన ఆసియా దేశాల్లు, గల్ఫ్ దేశాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అక్కడ ఎంతో అసంతృప్తికరమైన పరిస్థితులున్నాయని, జాతి వైషమ్యాలున్నాయని అన్నారు. అక్కడ పరిస్థితి ప్రక్కకు పెట్టండి. మన దేశంలోనే పంజాబు అస్సాం, కాశ్మీరు

లలో ఉన్న అసంతృప్తికరమైన పరిస్థితులను గురించి ఆలోచించకుండా, ప్రపంచ దేశాలలోని అసంతృప్తికరమైన పరిస్థితిని గురించి గుర్తు చేసుకోవడం మంచిది కాదని నేను అభిప్రాయ పడుతున్నాను. ఆయా దేశాలు సాంకేతికంగానూ, సాంస్కృతికంగాను యింకా అనేక రంగాలలో అభివృద్ధిని సాధించాయని, ఆ మేరకు మన దేశం కూడా అభివృద్ధి చెందాలనే ఉద్దేశాన్ని మన ముఖ్యమంత్రిగారు వ్యక్తం చేశారు. అంతే కానీ ఏవో విభేధాలు సృష్టించాలని మాత్రం కాదు. మన రాష్ట్రం విషయంలో కేంద్ర ప్రభుత్వం కనపరచే చిన్న చూపును కనుక పరిశీలిస్తే, మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో కేంద్రానికి ఏమాత్రం శ్రద్ధ ఉందో అనేది తెలుస్తుంది. దానిని గురించి ఆలోచించి, విభేధాలను మరచి, రాష్ట్ర అభివృద్ధికి గాను తెలుగుదేశంతో సహకరించాలి. మన రాష్ట్ర అభివృద్ధికి మనందరమూ ఎంతో కృషి చేయాలి. జరుగుతున్న జాప్యాలను నివారించాలి. అప్పుడే మనం ముందుకు వెళ్ళగలము. విశాఖ ఉక్కు కర్మాగారం విషయం తీసుకుంటే, అప్పటి నివేదికను ప్రక్కకు పెట్టి, ఉక్కు ఉత్పాదనను తగ్గించాలని, కేంద్రం ఆలోచిస్తున్నదంటే, మన రాష్ట్ర అభివృద్ధి పట్ల కేంద్రానికి ఎంత శ్రద్ధ ఉందో, ఎంత పాటుపడుతున్నదో అనే విషయం స్పష్టం అవుతుంది. కేవలం 9 నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగలగడము పార్టీ సాధించిన ఘన విజయం. ప్రతిపక్ష నాయకులు కూడా ఒప్పుకున్నారు. ఇంత ఘన విజయం సాధించి, రాష్ట్ర అభివృద్ధికోసం కృషి చేస్తుంటే, వాటన్నిటిని కూలద్రోయాలనే భావన మంచిది కాదు. కేవలం ఎన్నికలప్పుడే రాజకీయ పక్షాలకు పోట్లాట ఉండాలి. అంతేకాని ఎప్పుడూ ఉండకూడదు. ఎన్నికల తరువాత ఏ రాజకీయ పక్షమైనా రాష్ట్ర అభివృద్ధికే సహకరించాలి. నిర్మాణాత్మకంగా ప్రతి పార్టీ కూడా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలి. అభివృద్ధికి పాటు పడాలి. రైల్వేశాఖకు కేటాయించిన బడ్జెటును చూస్తే తెలుస్తుంది, కేంద్రానికి రాష్ట్రంయొక్క అభివృద్ధి పట్ల ఎంత శ్రద్ధ ఉందో, ఎంతో తక్కువ బడ్జెటును కేటాయించారు. ఇది ఎవరయినా ఖండించవలసిన విషయం. ఎందుకు యింత తక్కువ కేటాయింపు జరిగిందో మనం అందరమూ అడగవలసిన సంగతి. మన రెవిన్యూ నుండి ఎంతో పంపుతుంటే, రాష్ట్రానికి తక్కువ ఇవ్వడం ఏమిటి? రాష్ట్ర వాటా రావలసింది ఎంతో అంతా మాకు ఇవ్వండి అని మా ముఖ్యమంత్రి గారు ప్రశ్నిస్తే, జాతి సమగ్రతకు వారేదో భంగం కల్గిస్తున్నారనే దుష్ప్రచారాలు చేస్తున్నారు. ఇక ప్రాజెక్టుల విషయంలో చెప్పాలంటే తెలుగుగంగపథకం ఎంతో అవసరమయినది. దాని వల్ల ఎంతోమందికి ఉపాధి సౌకర్యం కలగడమే కాకుండా, వేల ఎకరాలు సాగుబడిలోకి వస్తాయి. రెండు రాష్ట్రాలకు మధ్య కుదిరిన ఒప్పందం యిది.

ఈ విషయం కూడా చూడకుండా ప్రజాళికలో చేర్చకపోవడం జరిగింది. దానిని నిరసించి, రాష్ట్ర ప్రగతి ముందుకు పోవడానికి కృషి చేయవలసింది పోయి, రాయలసీమ ఉద్యమం అవసరమని మాట్లాడటం బట్టి చూస్తే, ఏరకంగా ప్రాంతీయ భేదాలను రెచ్చగొట్టి, తెలుగుదేశ ప్రభుత్వాన్ని ముక్కలు చేయడానికి చూస్తున్నారనేది తెలుస్తున్నది. అటువంటి వ్యక్తి ఆ రకమైన ప్రకటనలు చేస్తుంటె, ప్రధాన మంత్రిగా, దేశ సమగ్రతను కాపాడాలనుకుంటే ఇందిరాగాంధీగారు వాటిని నిరసించాలి, ఖండించాలి. ఇక రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం. దేశమంతా ఈ పథకాన్ని ప్రశంశిస్తుంటే, తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు పెన్నిధిగా మారిందని సంతోషపడుతుంటే, మిగతా ప్రతిపక్షాలు కూడా దీనిని గురించి మెచ్చుకుంటుంటే, కేంద్ర ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీ విమర్శించడం బట్టే కేంద్రప్రభుత్వ వైఖరి ఏమిటో తెలుస్తున్నది. పేదల మీద వారికెంత శ్రద్ధ ఉందో తెలుస్తోంది. "గరీబో హటావో" నినాదం కాంగ్రెస్ వారు ప్రారంభిస్తే, ఆ నినాదాన్ని నిజం చేయడానికి కాంగ్రేసేతర ప్రభుత్వం ముందుకు వచ్చింది. మన ముఖ్యమంత్రిగారు అమెరికా వెళ్ళడం అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసమే. ఇండస్ట్రీలన్నీ ఒకేచోట పెట్టకుండా, వేరియస్ రీజియన్స్‌లో పెట్టాలని వారన్నారు. రాయలసీమలో ఎక్కువ మినరల్స్ ఉన్నాయి కనుక, అభివృద్ధి చెందని ప్రాంతాల తారతమ్యాలను అరికట్టడానికి, ఆర్థికపరమైన వ్యత్యాసాలను తొలగించడానికి, అన్ని ప్రాంతాలనూ సమానంగా చూడాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారున్నారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో స్త్రీలు అధికంగా ముందుకు రావాలని కోరుతూ, తెలుగుదేశం ప్రజల గౌరవాన్ని దేశదేశాల వివరించి వచ్చిన ముఖ్యమంత్రిగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ ఎం. కిషన్‌రావు :— అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన అమెరికా యాత్ర గురించి రెండు విధాలుగా సభలో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాను. పారిశ్రామికాభివృద్ధి అనేది ఒక విషయం. సాంఘికాభివృద్ధి చేసేవారికి ప్రభుత్వ ఆసరా కావాలని చేసిన మా వాగ్దానం మేరకు, కావలసిన పథకాలను రూపొందించడానికి చేసినయాత్ర ఇది అనేది రెండో విషయంగా నేను భావిస్తున్నాను. పారిశ్రామికాభివృద్ధి జరిగిననాడు మాత్రమే ఈ దేశంకానీ, ఈ రాష్ట్రంకానీ అభివృద్ధి చెందలేదు. అదే నిరుద్యోగ సమస్యకానీ మిగతా సమస్యల పరిష్కారం కావడానికి మూలం అనేది వాస్తవ విషయం. ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల పెట్టుబడితో, అభివృద్ధి చెందవలసిన దేశాలకు చాలా అవసరం ఉందనేది సత్యం. ఈ విషయాలను సుదీర్ఘంగా ఆలోచించి, ఏ విధంగా అయినా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని

చక్కటి పథకం రూపొందించి ముఖ్యమంత్రిగారు అమెరికాయాత్ర చేయడం జరిగింది. ఇదివరలో మంత్రులుకానీ ముఖ్యమంత్రులు కానీ అమెరికా యాత్ర చేసేటప్పుడు ఏయిర్‌లో ఫస్ట్ క్లాస్ ఉపయోగించుకొనేవారు. అది వినియోగించుకోకుండా మామూలు వ్యక్తిగా ఎకనామీ కోసం ఉండే దానిలో ట్రావెల్‌చేసి, ఎంతో తక్కువ ఖర్చుతో కేవలం రు. 1.08 లక్షలతో తిరిగి వచ్చారు. 15 రోజులలో ఇంత తక్కువ ఖర్చుతో తిరిగి వచ్చినది ఈ తెలుగుదేశం ముఖ్యమంత్రి మాత్రమే చేశారు కానీ మరెవరూ చెయ్యలేదు. అంతేకాక వారివెంట వెళ్ళవలసిన వారు ఎవరు అవసరం, ఎవరు అనవసరం అనేదాన్ని గురించి కూడా ఆలోచించాలి. వాస్తవ సత్యాలు తెలుసుకోకుండా రాజకీయ దురుద్దేశంతో, పార్టీ విధానంతో చేసిన ప్రకటనే కానీ మరొకటి కాదు. అది సరైనది కాదు. ముఖ్యమంత్రిగారి వెంట వెళ్ళినవారు ముగ్గురు నిపుణులు, ఒక సెక్యూరిటీ ఆఫీసరు, ప్రోటోకోల్ ప్రకారం చూస్తే వారివెంట ఇద్దరు రక్షణసిబ్బంది ఉండవచ్చును. కానీ ఒకరినే తీసుకు వెళ్ళారు. ప్రయివేటు ఎంటర్ ప్రయిసెస్‌కి సంబంధించి శీతారామయ్యగారు స్వంత డబ్బుతో వెళ్ళారు. రామయ్యగారు స్వంత డబ్బుతో వెళ్ళారు. వారు తమ స్వంత డబ్బుతో వెడితే ఎందుకు అభ్యంతరం ఉండాలి? మన రాష్ట్రానికి ఏమీ నష్టపరచ లేదు. వారు తమ స్వంత డబ్బుతో రాష్ట్ర అభివృద్ధికిగాను వెళ్ళినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పాలి. అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకోవాలని మదన్‌మోహన్‌గారు చెప్పారు. వారు 3, 4 సిటీలు చూసినట్లుగాకూడా చెప్పారు నేను నాలుగు సంవత్సరాలు అక్కడున్నాను. చెప్పాలంటే వారికంటే నాకు ఎక్కువ తెలుసు. వారు అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకోవడంలో తప్పులేదు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పాన్ని శంకించవలసిన పనిలేదు. అమెరికానుంచి వచ్చేవారికి ఫ్రీ లాండ్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చెయ్యలేదు. పొజిషన్ వారు చెబుతున్నారు. ఈ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో 700 ఎకరాలు, తిరుపతిలో 200 ఎకరాలు, బొలారంలో 30 ఎకరాలు హిందుపూర్‌లో 700 ఎకరాలు ఇతర దేశాలనుండి వచ్చేవారికి కేటాయించడం జరిగింది. ఫ్రీగా ఇవ్వడం జరగదు కాని మార్కెటు రేటు ప్రకారం అమ్మటం జరుగుతుందని అన్నారు. బడుగు వర్గాలకు, వెనుకబడిన వర్గాలకు సేవచేయటానికి అమెరికాలోని ఆంధ్రులు ముందుకు రావడం హర్షించదగిన విషయం. తెలుగు తెలుగు అంటున్నారు, భారతదేశాన్ని మర్చిపోయారా అని అడుగుతున్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఎప్పుడు ఎర్పడ్డాయో అప్పుడే తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ అనే పేర్లు వచ్చినప్పుడు తెలుగుభాష మాట్లాడే వారందరనూ తెలుగువారని అంటున్నారు. ప్రతి తెలుగువాడూ భారతీయుడే అన్న సంగతికూడా మరచిపోరాదు. మనం మొదట భారతీయులం, తరువాత తెలుగువారం అని మేము చెప్పిన సందర్భాలు అనేకం వున్నాయి.

అమెరికా వెళ్ళినప్పుడు తెలుగువారిని, భారతీయు లనుకోవడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పరుచుకోటానికి తెలుగువాడిగా తన కర్తవ్యాన్ని నెరవేర్చుకోటానికి పూనుకోవడం జరిగింది. అంతేకాని బెగ్గింగ్ కోసం వెళ్లారు అని చెప్పడము సరి కాదు, బెగ్గింగ్ చేయవలసిన అవసరం మా అన్నగారికి ఏమీ లేదనికూడా నేను మనవి చేస్తున్నాను. అక్కడున్నవారిలో దేశాభిమానాన్ని కలిగించి వారి సంపదను, వారి విజ్ఞానాన్ని, వారు సంపాదించిన డబ్బును రాష్ట్రాభివృద్ధికి ఖర్చు పెట్టాలని అక్కడివారికి వివరంగా చెప్పడం జరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ఎడిటోరియల్‌లో ముఖ్యమంత్రిగారి పర్యటనలోని వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకు ఆ పత్రికకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్న మన ముఖ్యమంత్రిగారి ప్రయత్నాలను గుర్తించకుండా చిన్న చిన్న విషయాలను పట్టుకుని వారి సదుద్దేశాలకు వ్యతిరేకంగా మాట్లాడటం సరైనది కాదని మనవి చేస్తున్నాను. ఒక మతం మనిషిగా వారు వెళ్ళలేదు. రాఘవేంద్రస్వామి బిళ్ళలు తీసుకువెళ్లారు. షికాగోలో ముస్లింలు ఆహ్వానించినప్పుడు వారి సభలకు వెళ్లారు. వారు ఏర్పాటుచేసిన పెద్ద కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనేక చర్చిలకు కూడా వారు వెళ్లారు. అంతేకాని ఒక మతాన్ని దృష్టిలో పెట్టుకొని సంకుచితత్వంతో మాట్లాడటం మంచిది కాదని మనవి చేస్తున్నాను. అలాంటి సంకుచితత్వం మన ముఖ్యమంత్రిగారికి లేదని, తెలుగుదేశం పార్టీలో ఎవరికీ లేదనే విషయం గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. మానవులందరూ ఒకేవిధంగా అభివృద్ధి చెందాలి; అందరిలో చక్కని పరివర్తన కలగాలి అనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రిగారు ప్రబోధనలు సలిపారని మనవి చేస్తున్నాను. అంతేగాని వారు ఒక మత ప్రచారకులుగా పోయారని చెప్పడంలో అర్థంలేదని కూడా మనవి చేస్తున్నాను. రాష్ట్రాభివృద్ధికే వారు ఈ కార్యక్రమం చేపట్టారని మనవి చేస్తున్నాము. గత 36 సంవత్సరాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెసు పార్టి చేయలేనిది తెలుగుదేశం పార్టి చేయటానికి ప్రయత్నిస్తున్నదనీ, గత ముఖ్యమంత్రులు సాధించని ఘనకార్యాన్ని మా ముఖ్యమంత్రిగారు సాధించారని, ఆ గౌరవం మాఅన్నగారికే దక్కిందనీ మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI JAIPAL REDDY :— Mr. Speaker Sir, I for one find it rather difficult to speak on this question; The climate in our State got so much vitiated An innocuous, routine business thing also is getting buried under the debris of partisan political controversies; I am not able to understand, much less appreciate the approach adopted either by Congress (I) or by T. D. P. to this very routine business trip of the Chief Minister. I find unqualified condemnation

ofthe whole thing in the camp of Congress (I). I find unbounded jubilation bordering adulation and adoration in the camp of T. D. P.

12.30p.m. I am not able to see how the business trip of a Chief Minister of the State to a foreign country can be prejected - much less painted in parochial or unpatritic colours !

I was really amazed at the manner the Congress-I leaders ranging from not so famous a person Mr. Chandulal Chandraurkar, to our own local dignatories, trying to condemn over the whole thing as an act of treason. But Sir, while saying this, I must also admit - they have not been able to understand the fan - fare, the blowing up of trumpets that preceded the trip of the United Srates, and follow up of the trip of the United States, while I had no occasion to visit the Unrted States at the cost of others like Mr. N. T. Rama Rao or Mr. Madan Mohan. But that apart those who have not been able to visit the States, perhaps understand the United States better than those who visited. This has been coverted into a debate and what the United States stands for ? Mr. Rajab Ali, who have never visited the States and who may have no intention to visit either, may quite understand better than the two worthies who really visited. Therefore understanding of the country depends not merely on what you see with your naked eyes but of your idealogical perception, your political perception and so on and so forth.

(Sri E. Vasudevarao in the Chair)

Sir, a few weeks before the Chief Minister left for United States, there was a news item to say that he had directed the T.T.D. to buy silver coins. In fact it was reported in the Press that the T. T. D. officials were rushed to Bombay to buy the silver coins. Later on the Government might have reviewed the decision on second thought. It was perfectly at liberty, but the Government neatly denied the whole Idea. I cannot understand why the Government cannot own up the idea and also say, on second thought, i had abandoned What is so wrong about it ? Nobody is incarnation and infallible, except the God of course and I do not want to speak about the men who would like to cast themselves in God like image. Secondly Sir, friends have referred to the lockets or the

medallions or the mementos that were eventually taken to the United States. I am not faulting the Chief Minister carrying gifts. There is nothing wrong for a Chief Minister in carrying gifts. There is nothing wrong for the Chief Minister to carry gifts at the expense of State exchequer either - but what should the gifts contain and what should they symbolise? They could symbolise Telugu culture, they could symbolise the Telugu history aud they could symbolise the modern development what the taken place on a modern scale in our own State, either because of, or inspite of the Government. But when the lockets contain figures of deities of a particular religion, I am afraid. Sir, a grave impropriety is entailed thereby. Because these gifts were purchased at the expense of State exchequer, I made this point. The Chief Minister while answering this point said that "secular" is not the samething as the religion. Whoever had said that Secularism merely means separation of religion from the State. I am using the word "State" in a sense of Political Science - not in the sense, as used in our Constitution. There was "Now religion must be particulary identified with the functions of the State" and I wish the Chief Minister had taken the lockets at the expense of our common good fund - at the expense of not so poor T.T.D. He has done so at the expense of the State exchequer. I am not condemning it. It was an act of indiscretion and impropriety in my view

Then, Sir, the Chief Minister did go to the States eventually, but before the Chief Minister went to the States so much secrecy was attended to the composition of the speech that press - men drove themselves from pillar to post - knowed at the doors to know

as to who were all the V. I Ps. that were to from the entourage of the Chief Minister. It was kept as a closely guarded State secret and I am not able to understand - why this was shrouded in such a secrecy and what he did in the United States? He did nothing more than anybodyelse could do He met lots of people, he exchanged notes. The Officers accompained him were particularly experienced people like Mr. Shankar and Mr. Raghavender Rao, who did commendable job and they did lot of home work. They could circulate the necessary project papers for the Non Resident Telugus or Indians to fill in. It was good, that the Chief Minister had not only met the Telugu people but also other people from other parts of the country, bot, I do not know, on the return from the States, how the Chief Minister could quantify the figure of Rs. 159 crores? How this magical figure could be arrived at? Because, as everybody knows, in the area of industrial investment there is many a slip between the cup and the lip. So if all the projects proposed in this country in the last 35 years were to really bear fruit, our country wood have been flowing in milk and honey by know! Not even 1% of projects proposed eithor by the Government or by the entrepreneurs really mature. I am not finding fault with anybody, because ours is a backward country - ours is a developing country - ours is third world country. We could legitimately be proud of our ancient culture. But to day in the modern world we are a third world country and there is no gainsaying the fact. Nobody need fight shy for the basic fact and as I mentioned, in "Economic notes" - backwardness, poverty ect., form, what we call in the economics, a vicious circle itself. So, I am not also amazed - though agonised at this slow pace of economic growth,

which is built into the situation itself There are economic compulsions - imperatives - limitations. The Chief Minister has said that "We had received these proposals from so and so areas" - as has been mentioned in the note. And he should have said - "We will make our best efforts. We did receive that response. It is premature at that stage to quantify the response but I did generate an atmosphere, which could take us a long way". But instead, our Chief Minister practices, if I may coin my own phrase" - Politics of identification is not the urge to attain goals to reech targets but the urge to identify oneself with the aspirations and urges". Where does these "Identification Politics" take anybody ? "Not a very long way" - I must say. Your energy must be spent on getting projects executed, but not in getting the image projected. Our Chief Minister fortunately has a very big, bright, bold image so far, where the image is inconfirmity with the religion or not - is a different matter. It is a matter of opoinion. The Judgement and the verdict will be pronounced in the history. Contemporaries like us may say thousand things but I would only like to appear the Chief Minister to conquer his own weaknesses for drama, sense of high drama. That is not the thing to be practised.

So, Sir, I am not able to see any point either in the approach of unqualified condemnation on the part of the Congress-I or in the approach of unbounded jubilation on part of the Chief Minister. This is a business trip, whose results have to be coolly analysed in the airconditions chambers of our bureaucrats and technocrats and this process must be continued.

I hope, the "Drama" will stop and "Action" will start.

(Mr. Speaker in the Chair)

శ్రీమతి ఎన్. రాజకుమారి (సత్తెనపల్లి) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి పర్యటనకు ముందు, పర్యటన తర్వాత న్యూస్ పేపరులోను, ఆ తర్వాత యీనాడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన విధానం చూసిన తర్వాత నా అభిప్రాయాలు చెప్పాలనుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు అమెరికా పర్యటనకు వినోదం కోసం వెళ్ళలేదు. అక్కడ బంధువులను చూడటానికి వెళ్ళలేదు. లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లోని పేద ప్రజల డబ్బును విచ్చలవిడిగా ఖర్చుపెట్టడానికి వెళ్ళలేదు. మన ఆంధ్రదేశ బిడ్డలను 30 సంవత్సరాల పరిపాలనలో డాక్టరు కోర్సు చదివించడానికి ప్రభుత్వము రూ. 2 లక్షలు ఖర్చుపెడితే, తల్లిదండ్రులు రూ. 1 లక్ష ఖర్చుపెడితే, ఇంజనీరు కోర్సు చదివించడానికి గవర్నమెంటు ఒకటిన్నర లక్షల రూపాయలు ఖర్చుపెడితే, తల్లిదండ్రులు రూ. 1 లక్ష ఖర్చుపెడితే ఆ విధంగా తల్లిదండ్రులు వారు చదువుకుంటారు కదా అని అప్పులు పాలయి చదివిస్తే యీ విధంగా యెంతోమంది చదివిన తర్వాత వీరికి మాకు ఉద్యోగము చూపించకపోతే యీ ప్రభుత్వంలో మేము చదువుకున్నా కాని ఉపయోగం లేదు కాబట్టి అమెరికాలో డిమాండు ఉంది కనుక, అక్కడ సంపాదించుకోడానికి అవకాశం వుంది కనుక మా బ్రతుకుతెరువు మేము చూసుకుంటామని యిక్కడ నుంచి వేలాదిమంది వలసపోయిన సోదరులు అక్కడ నివసిస్తున్నారు. వారు ఎవరయినా యిక్కడకు చుట్టపు చూపుగా వచ్చినప్పుడు మరల యిక్కడకు యెప్పుడు వస్తారని అంటే యీ దేశంలో మా మేధా సంపత్తిని ఉపయోగించుకోవడానికి యంత్రాంగం ఉన్నప్పుడు, లేకపోతే మమ్ములను ఆహ్వానించి ఉద్యోగము చూపిస్తే వస్తామని. అప్పటివరకు యితర దేశాలవారికి అమ్ముడుపోయి వెట్టిచాకిరీ చేస్తూ ఉండవలసిందేనని మాకు చెప్పడం జరిగింది. నేను అనుభవపూర్వకంగా చెబుతున్నాను. మా బంధువులలో, అనేక మతాలవారు ఆంధ్రప్రదేశ్‌లో తెనాలి తాలూకాలో గొడవల్లి నుంచి కాని మోపర్రు నుంచి కానీ 20 మందిదాకా యితర దేశాలకు పోయినారు. ఎందుకు పోయినారు అంటే డబ్బు సంపాదించుకోవడానికి, యీ మాతృభూమిని మరచిపోవడానికి కాదు. ఇక్కడ వారికి బ్రతకడానికి అవకాశం లేక వారు చదువుకున్నది సార్థకం కాక అక్కడకు వెళ్ళినారు. ఆటువంటి పరిస్థితిలో అక్కడ ఉన్నటువంటివారు ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మగౌరవం నిలిపినటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత యిక్కడ పరిస్థితులను అర్థం చేసుకొని యిక్కడ లోటు బడ్జెటుతో తెలుగుదేశం ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత, 30

సంవత్సరముల పరిపాలనలో మన దేశం అంతా ఛిన్నాభిన్నం అయిపోయిన తర్వాత తుఫాను వచ్చి 12 జిల్లాలు కొట్టుకుపోతే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే కేంద్రంలో మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఏడుగురు మంత్రులు శివశంకర్‌గారు కాని, పి. వి. నర్సింహారావుగారు కాని, విజయభాస్కర రెడ్డిగారు కాని, పట్టాభి రామారావుగారు కాని యింతమంది ఉండికూడా యీ రాష్ట్రానికి సహాయంకోసం అమ్మతో మాట్లాడడానికి ధైర్యం లేకపోతే ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వారు టెలిగ్రాం ద్వారా కాని, ఉత్తరాల ద్వారా కాని తెలుసుకుంటూనే ఉన్నారు. లోటు బడ్జెటుతో ఉన్నటువంటి ఈ పరిపాలనను అప్పజెప్పిన కాంగ్రెసు ప్రభుత్వం చేసిన చర్యలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వారు అర్థం చేసుకుంటూ, రామారావుగారి పరిపాలన యెట్లా ఉంది, రామారావుగారు యెందుకు వచ్చినారు అనుకుంటూ వారు కేసెట్స్ ద్వారా స్పీచ్‌లు వింటూ, టి. వి. లో చూస్తూ, మనము పంపే మెసేజస్ ద్వారా యిక్కడ పరిస్థితులను అర్థము చేసుకొని, మనము కూడా సహాయం చేయాలి. మనదేశానికి, మనము పుట్టినరాష్ట్రానికి సహాయంచేయాలి అని ఆలోచించి వారంతాయెంతోమంది టెలిగ్రాంద్వారాకాని, ఉత్తరాల ద్వారాకాని, మాబంధువులు మా దగ్గరకు వచ్చినప్పుడు కాని రామారావు గారిని తీసుకొని వెడతామని, సహాయం చేస్తామని చెప్పడము జరిగింది. ఇదికూడా యెప్పుడు చెప్పడము జరిగిందంటే మొట్టమొదట యిక్కడ ఆర్థిక పరిస్థితుల పైన విమర్శలు వస్తున్నప్పుడు యిక్కడ తుఫాను వచ్చి 12 జిల్లాలు కొట్టుకుపోయినప్పుడు అందుకు సహాయ కార్యక్రమాలు కేంద్రము నుంచి సరిగా లేనప్పుడు వారంతా అర్థము చేసుకొని మేము కూడా సహాయము చేస్తామని అన్నారు. ఆ సహాయం అప్పుడే చేద్దామనుకున్నారు. కాని రామారావుగారు వచ్చేటట్లయితే ఆయనను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గౌరవించాలని, అక్కడవారికి ఉన్నటువంటి సహాయ సహకారాలను అందించాలనే ఉద్దేశ్యంతో వారు పిలిచిన మీదట రామారావుగారు అక్కడకు వెళ్ళడము జరిగింది. ఈ మధ్యన రాజశేకరరెడ్డిగారు చేసిన ప్రకటన యేమిటంటే మన అన్నగారు ఆంధ్రుల ఆత్మగౌరవం నిలుపుతామన్నారే, మా రాష్ట్రం ఆర్థిక పరిస్థితులలో వెనుకబడి ఉంది మీరు సహాయము చేయండి అని అడుక్కునే పరిస్థితికి దిగజారినారని అన్నారు. నేను చెబుతున్నాను. అన్నగారు అడిగింది యే జాతివారినో, యింకొక దేశస్థులనో అడగలేదు. మన రాష్ట్ర బిడ్డలను అన్నగారు అడిగినారు. తలిదండ్రులు బిడ్డలను చదివిస్తారు. చదివినంచి తర్వాత ఆ బిడ్డలు తలిదండ్రులకు ముసలితనము వచ్చిన తర్వాత లేకపోతే వారు సంపాదించుకునే పరిస్థితి వచ్చినప్పుడు తమ రుణాన్ని తీర్చుకొంటారు. అదేవిధంగా

ఈ దేశంలో మనము ఖర్చుపెట్టి చదివించిన తర్వాత మన బిడ్డలను అడిగినా తప్పు లేదు. కాని వారు ఆహ్వానించిన మీదట, వారు డబ్బు యిస్తానన్నప్పుడే అన్నగారు అడగడం జరిగింది. అన్నగారు అక్కడకు వెళ్ళి తెలుగుజాతి బిడ్డలను అడగడము తప్పా ? అదె తప్పు అయితే మన తలకాయలన్నీ తాకట్టుపెట్టి యెన్ని కోట్ల రూపాయలు ఇందిరాగాంధీగారు అప్పు తీసుకొన్నారు ? ఎవరిని అడిగి తీసుకున్నారు? ఎన్ని దేశాలలో మనము అప్పు చేస్తున్నాము ? ఇందిరాగాంధీగారు యెన్ని దేశాలలో మన దేశాన్ని తాకట్టు పెట్టి అప్పు తీసుకొన్నారు ? భారతీయుల ఆత్మగౌరవం మంటలో కలపలేదా ? సశ్యశ్యామలంగా ఉన్న ఈ దేశంలో, యెన్నో జీవనదులు పారుతున్న ఈ దేశంలో, వ్యవసాయంలో ముందు ఉన్న ఈ దేశంలో, తెలివితేటలకు ముందు ఉన్న ఈ దేశంలో, పారిశ్రామికంగా ముందు ఉన్న ఈ దేశంలో ఈ డబ్బు యేమి అయింది ? ఎలక్షన్స్‌లో కోటానుకోట్లు రూపాయలు ఖర్చుపెట్టి, ఈనాటికీ ఇతర దేశాలలో మనకు ఎంత అప్పు ఉన్నదో కాంగ్రెసువారిని చెప్పమనండి? ఇందిరా గాంధీగారు ఎన్ని అప్పులుచేసినారో చెప్పమనండి. ఈనాడు మన ఆంధ్రరాష్ట్రంలో పెద్ద పెద్దజబ్బులలో కేన్సర్, గుండెజబ్బులతో బాధపడేవారు యిక్కడ సరియైన వైద్యసదుపాయం లేక యితర దేశాలకు వెళ్ళవలసి వస్తున్నది. మీకు తెలిసే ఉంటుంది. నిన్నగాక మొన్న తోటి సోదరీమణి ఝాన్సీ లక్ష్మిగారు, భర్తను యిక్కడ వైద్యం లేకపోతే వేరే దేశానికి యెంతో కష్టపడి తీసుకొని వెళ్ళవలసి వచ్చింది. వారు స్వంత ఆస్తిని అమ్మవలసి వచ్చింది. దురదృష్టవశాత్తు భర్తను కోల్పోవడం జరిగింది. ఆ పరిస్థితి యే స్త్రీకి రాకూడదు. ఆ విధంగా యెంతోమంది భార్యలను, బిడ్డలను, భర్తలను పోగొట్టుకొన్నారు. మాతోటి సోదరీమణి ఝాన్సీలక్ష్మి గారు భర్తను పోగొట్టుకున్నారు. ఆమె అక్కడ భర్తను పోగొట్టుకొన్న తర్వాత, వారం రోజులు అయినాకూడా ఆ శవం యిక్కడకు తీసుకొని రావడానికి ఈ నాటికి కూడా చేరలేదు. ఈ పరిస్థితి యెందుకు జరిగిందంటే ఇక్కడ సరియయిన వైద్యంలేక పోవడమే కారణం. అమెరికాలో ఆ వైద్యం ఉందికాబట్టి అక్కడకు తీసుకొనివెళ్ళడం జరిగింది. అటువంటప్పుడు ఇక్కడ చదువుకొని ఆదేశంలో డాక్టరుగా ఉండిపోయి,వారు యిక్కడకు వచ్చి వైద్యము చేస్తాము, మమ్ములను ఉపయోగించుకోండి అని వారు కోరడం తప్పా ? లేకపోతే మీరు మా బిడ్డలు కాబట్టి మన దేశానికి రండి. ఉపయోగ పడండి అని కోరడం తప్పా ? లేదా వారి డబ్బుతో యిక్కడకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తామంటే కాదనడం భావ్యమా ? రామారావుగారు మంచి పేరు తెచ్చుకుంటారేమోనని, యే ముఖ్యమంత్రికి జరగనటువంటి రిసెప్షన్ అక్కడ జరిగింది కాబట్టి యేదో మాటలతో విమర్శిద్దాము అనుకోవడం పొరపాటు. ఇకపోతే వైద్యుల

రిజం గురించి మాట్లాడారు. సెక్యులరిజం దేశమయితే అమ్మగారు రుద్రాక్షమాల మెడలో యెందుకు వేసుకొంటున్నారు? అది మతాన్ని ప్రోత్సహించడం కాదా? వారికి నాయకత్వము వహించే వారిని పూజించడములేదా? ఈనాళ మారణాయుధాలను తయారుచేసే ధీరేంద్ర బ్రహ్మచారి దగ్గరనుండి వారి అమ్మగారికి నాయకులుగా, గురువులుగా ఉన్నారే. బ్రిటీషు రాణిగారి కొడుకు పెండ్లి అయితే కోట్లు విలువచేసే కానుకలను ఇందిరాగాంధీగారు పంపలేదా? దానిని ప్రజలముందు పెట్టారా? అసెంబ్లీ ముందు పెట్టారా? పార్లమెంటు ముందు పెట్టారా? కౌన్సిల్‌లో పెట్టారా? ఎన్ని కోట్లు ఇతర దేశాలకు తీసుకొని వెళ్ళడం లేదు కానుకల రూపంలో? అలీన దేశాల కోసము, అగ్ర రాజ్యాల సమావేశాల కోసము, ఏసియా క్రీడల కోసము కొటాను కోట్లు రూపాయలు తగలేసినవారు ఈ దేశము గురించి మాట్లాడే హక్కు వుందా?

....(ఇంటరప్షన్)....

SRI A. MADAN MOHAN :– Point of order, Sir.

(Interruptions)

శ్రీమతి ఎన్. రాజకుమారి:— అధ్యక్షా, వారు మాట్లాడేటప్పుడు మేమెవరమూ అడ్డురాలేదు. వారిని తరువాత మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్ :— పాయింట్ ఆఫ్ ఆర్డరు అంటున్నారు. తప్పులేదు రెయిజ్ చేయడంలో. Any Member can raise a point of order.

SRI A. MADAN MOHAN :— The discussion is confined to the tour of the Chief Minister to USA and it should be confined to the merits and demerits—positive points and negative points This they should bear in mind while speaking. It cannot be converted into a platform to give outlet of their expressions against somebody. Then under rule 304, the Prime Minister cannot be referred to and cannot be a subment matter I ha e tolerated many times in this House because I did not want to give them a pinch over the issue . Kindly bear that and discuss.

శ్రీ ఎన్. రాజకుమారి :— ఇది కూడా ప్రజలను తప్పుదారిని పట్టిస్తున్నారు

నేను మాట్లాడిన దానిలో తప్పు ఉందా ? మన ముఖ్యమంత్రి గారు వెళ్ళిన విధానము గాని, తీరునుగాని గురించి మాట్లాడుతున్నాను. వారి వాదనలను సభాముఖంగా ఖండించే దానికి నాకు హక్కు ఉంది. నేను మాట్లాడే విషయాన్ని డైవర్టు చేయాలనో లేదా డిస్టర్బ్ చేయాలనో వారు చేస్తున్నారని నేను అనుకొంటున్నాను. అందుకు క్షమించాలి. వారు మాట్లాడేటప్పుడు మా సభ్యులు ఎవరూకూడ గొడవచేయలేదు. నా తరువాత ఎవరు మాట్లాడినా మా సభ్యులు గొడవ చేయరు. దయచేసి సభ్యులు సభా మర్యాదను పాటించండి. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తక్కువ ఖర్చుతో, తక్కువ టైములో అక్కడకు వెళ్ళి, వాళ్ళతో సంప్రదించి, వారి అఖండ స్వాగతాన్ని అందుకొని, వారి సహాయ కార్యక్రమాన్ని తీసుకొనివచ్చి, సభామర్యాదగా అక్కడ జరిగిన విషయాన్ని సభముందు పెట్టారే. అబద్ధాలు ఆడకుండా అక్కడ ఏమీ వాగ్దానాలు చేయకుండా, వున్నది వున్నట్లుగా అక్షర రూపములో, మాటల రూపములో చెబుతున్నారే. అటువంటప్పుడు పసిబూసి మారేడుకాయ చేసి యెందుకు ప్రజలను తప్పుదారిన పట్టించడానికి ప్రయత్నిస్తున్నారో అర్థము కాకుండా వుంది. అక్కడ నుండి వచ్చే డబ్బు తన స్వంతానికి గాని, స్వార్థానికి గాని కాదు. ఆంధ్రప్రదేశ్ యొక్క బిడ్డలు యితర దేశాలలో వున్నారు. ఆ బిడ్డలను ఈ దేశానికి తిరిగి తీసుకొని వచ్చే దానికోసము, వాళ్ళ మేధాశక్తిని మనకు ఉపయోగించడం కోసము వెళ్ళడము తప్పా ? మనము పెట్టుబడి పెట్టి, ఆ బిడ్డలను చదివించాము. అయితే వారు ఇతర దేశాలకు ఉపయోగపడుతున్నారు. అట్లాకాకుండా, మన రాష్ట్రానికి ఉపయోగ పడడానికి ఇక్కడకు వారిని తీసుకొనివచ్చి, ఇక్కడ ఆసుపత్రులకో లేదా విద్యకోసమో ఏదో ఒకదానికి ఉపయోగపరచుకోవచ్చు. మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీ మూల పడింది. ఎన్నోసారులు శంకుస్థాపన చేశారు. కేవలము ఆంధ్రప్రదేశ్‌లో ఈవాళ మంగళగిరిలో టైర్ల ఫ్యాక్టరీ లేదే ? ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు ఫ్యాక్టరీ కోసము ఎన్నో ప్రాణాలు బలి అయ్యాయి. దానికోసము ప్రోత్సాహము కనబరచలేదే సెంట్రల్ నుండి. ఈనాడు తెలుగుదేశం వచ్చిందని అసూయ ఎందుకు కలిగింది ? ఇతర దేశాలలో వున్న ఆంధ్రులు యిక్కడి పరిస్థితులను తెలుసుకొని వారి సహాయ సహకారాలను అందజేస్తామంటే అసూయ ఎందుకు కలగాలి ? ఇక్కడి అభివృద్ధిపై వారికి బాధ్యత లేదా ? కేంద్రము నుండి మనకు ఎంత సహాయం వచ్చింది ? ఇక్కడి ఆర్థిక పరిస్థితినిబట్టే రామారావుగారు వెళ్ళవలసి వచ్చింది. ఇక్కడకు ఎందుకు డబ్బు తీసుకొని రావలసి వచ్చింది ? దీనికి మూలకారణం గత ప్రభుత్వమే. గత ప్రభుత్వములో ఆంధ్రదేశాన్ని పీల్చి పిప్పిచేసి, లంచగొండి

తనంలో, కుంభకోణాలలో నాశనము చేసింది కాంగ్రెసు ప్రభుత్వము. అటువంటి వారికి మాట్లాడే హక్కు కూడా లేదని, చెబుతున్నాను. తెలంగాణాలో సహా కొన్ని జిల్లాలు కొట్టుకొనిపోతే ఏ సహకారమూ లభించలేదు. సహాయ కార్యక్రమాన్ని అందజేస్తే ఆ క్రెడిట్ రామారావు గారికి దక్కుతుందని చెప్పి చేయలేదు. చేయక పోతే రామారావు గారిని తిట్టుతారు. ఆంధ్రప్రదేశ్‌లో మెదక్ జిల్లాలో నెగ్గిన భారత ప్రధానిగా ఆమెకు బాధ్యతలేదా ? బిచ్చము ఎత్తి ఇచ్చినట్లుగా రూ. 70 కోట్లు, 10 కోట్లు, 50 కోట్లు, 90 కోట్లు ఇస్తే దాన్ని రామారావుగారు ఖర్చుచేయ లేదని మాట్లాడడం జరుగుతూ ఉంది. ఈ విధంగా ఇతర దేశాలలో ఉన్న ఆంధ్రులు సహాయం చేస్తామంటే, అది ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని అమ్ముకోవడం జరుగుతున్నట్లా ? బాధ్యతాయుతమయిన పెద్దలయితే, ఆంధ్రజాతి బిడ్డలయితే, ఆంధ్ర ప్రజలకు క్షేమంచి జరగాలనుకొంటే వారు ఈ విధంగా మాట్లాడకూడదు. వారు లోటు బడ్జెటుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పజెప్పారు. ఆ తరువాత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలతో కె. జి. రూ. 2 ల బియ్యము కోసము, మధ్యాహ్న భోజన పథకము కోసము గాని, ఆడవాళ్ళకు మరుగుదొడ్ల కోసముగాని, మహిళా విశ్వవిద్యాలయము గాని, పక్కా ఇండ్ల నిర్మాణము కోసముగాని, పట్టాల పంపిణీ కోసముగాని, ఎన్నో కోట్ల రూపాయలు అదనంగా వెచ్చించవలసిన అవసరము వచ్చింది. తుఫానువల్ల దెబ్బ తిన్న ప్రాంతాలను అభివృద్ధి చేయడము కోసముగాని, క్రొత్తగా కర్మాగారాలను నెలకొల్పే విషయములో గాని, డబ్బు వెచ్చించవలసి వచ్చింది. ఇతర దేశాలలోని ఆంధ్రులు ఇక్కడ వైద్యము, ఆరోగ్యము, విద్య, పరిశ్రమలు మొదలయిన అనేక రంగాలలో అనేక రకాలుగా అభివృద్ధి చేయాలని ముందుకు వచ్చినపుడు, మీరు దాన్ని ప్రోత్సహించండి. మీకు తెలిసిన ఆంధ్రులు చాలామంది ఉన్నారు కదా. సమర సింహారెడ్డి గారు, గోవర్ధనరెడ్డి గారు విదేశాలలో ఉన్నారు కదా. వారు అక్కడ నుండి తిరిగివచ్చారు. రామారావుగారికి అక్కడ ఏవిధందా గౌరవంజరిగింది? ఉత్తరాలు వారికి వ్రాసి తెలుసుకోండి, ఎట్టి పరిస్థితులలోను మీరు దీన్ని అడ్డుకోవద్దని ప్రార్థిస్తూ ఈ అవకాశమిచ్చినందుకు నమస్కారములు తెలియజేస్తూ, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసము రామారావు గారు వెళ్ళి తిరిగి వచ్చినందుకు వారికి మనస్ఫూర్తిగా నా శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీ కందరకు నమస్కారములు తెలియజేస్తున్నాను. 'జై హింద్'.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి అమెరికా పర్యటన ఒక కాంట్రోవర్సీగా తయారుకాకుండా వుంటే బాగుండేది. అన్ని పార్టీలవారు, అన్ని వర్గాలవారు దాన్ని సమర్థించివుంటే చాలా బాగుండేది. ఇతర

దేశాలకు పోయి ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ఇది మొదటిసారి కాదు. ఇంతకు పూర్వం ముఖ్యమంత్రులు పోలేదేమో గాని మంత్రులు లేక అఫిషియల్ డెలిగేషన్స్ గాని ఇండస్ట్రియలిస్ట్స్ డెలిగేషన్స్‌గాని చాలా ఇతర దేశాలకు వెళ్ళడం జరిగింది. ఇతర రాష్ట్రాలనుండి కూడా పోయారు. అటువంటి సౌభాగ్యము మిత్రుడు మదన్‌మోహన్ గారికూడా లభించింది. కొన్ని వైద్య రంగాలలో కృషి చేశారు. అప్పుడున్న ప్రభుత్వము ఇండస్ట్రీస్ సంబంధించి కృషి చేశారు, నాకు సన్నిహిత స్నేహితుడు గనుక నాకు తెలిసినంతవరకు, నాకు జ్ఞాపకము వున్నంతవరకు కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి, మెడికల్ కాలేజీకి సంబంధించి, విద్యకు సంబంధించి మన దగ్గర నిపుణు లేని పరిశ్రమలకు సంబంధించి, వాళ్ళ దగ్గరున్న అవసరపు డబ్బును ఇక్కడ వుపయోగించే విషయంలో ఇంతకు పూర్వం కూడా కృషి జరిగింది. అటువంటి అఫిషియల్ డెలిగేషన్స్ పూర్వం కూడా పోయాయి. ఇది అందరకు తెలిసిన విష
1-00 p.m. యమే. కాబట్టి ఇది మొదటిసారి కాదు. ఇతర దేశాలలో భారతీయులు ఎవరయితే వున్నారో వారు తమ దేశానికి వచ్చి, వారికున్న డబ్బులో ఇటువంటి పరిశ్రమలు పెట్టి మన భారతదేశ అభివృద్ధికి తోడ్పడడం ఒకటి; ఎప్పుడయినా వారు తిరిగి భారతదేశానికి రావాలి కాబట్టి. వారి ఎకనామిక్ ప్రొటెక్షన్ కోసము కూడా ఇది అవసరమని భావించి ప్రధాన మంత్రిగారు పోనీ ముఖ్యమంత్రులు ఇతర దేశాలకు పోయినపుడు మన దేశంలోని డబ్బుతో ముందు వుపయోగకరమైన కార్యక్రమాలను చేపట్ట గలుగుతామని వస్తు వదే చెబుతూ వచ్చారు. ఇతర దేశాలలో వున్నవారిని భారతదేశము వచ్చి, మీరు ఖర్చుచేస్తే ఒక సైంటిస్ట్స్ నగరాన్ని లేక సైంటిస్ట్స్ సిటీని చేద్దామని భారతదేశ ప్రభుత్వము కూడా వూహించినట్లు ఆ మధ్య పేపర్లోకూడా వచ్చింది. అది ఎంత వరకు వచ్చిందో తెలియదు. ఆ విధంగా సెంట్రల్ గవర్నమెంటు కూడా ఇతర దేశాలలో వున్నవారిని ప్రోత్సహించి, తమ తమ రాష్ట్రాలకు సంబంధము కాకున్నా మొత్తం వాళ్ళందరూ భారతదేశానికి వచ్చి, తమ డబ్బు వినియోగించవలెనని, పరిశ్రమలను పెట్టాలని చాలా ప్రోత్సహిస్తున్నది. దానికి సంబంధించిన రిజర్వు బ్యాంకువారి రిస్ట్రిక్షన్స్ కూడా గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు రిలాక్స్ చేశారు. ఎక్స్‌పోర్టు ఇంపోర్టు లైసెన్సుల విషయంలో కూడా చాలా రిస్ట్రిక్షన్స్ రిలాక్స్ చేశారు. ఈ విధంగా ఇండస్ట్రీస్ పెట్టేవారికి గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఒక పాలసీని డిక్లేర్ చేసినపుడు మదన్‌మోహన్‌గారి నాయకత్వంలో ఏ.పి.ఐ.డి.సి. లాంటి కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. అంతకుముందు కూడా కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు 1962 సంవత్సరంలో కూడా మేజర్ ఇండస్ట్రీలకు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు సౌకర్యాలు ఏర్పరచడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఉండేది: ఈ విధంగా సౌకర్యాలు కలుగజేయడానికి విదేశాలలోని ఇన్‌వెస్టుమెంట్సును తీసుకురావడానికి ప్రతి రాష్ట్రంలో

కూడా 1974 తరువాత కార్పొరేషన్స్ ఏర్పాటు చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా దానిని ఎంకరేజ్ చేసినది. మన దగ్గర యిపుడు ఉన్న ఎన్‌రిచ్ కార్పొరేషన్ అనేది అప్ప. ఈ కార్పొరేషన్స్ ఏర్పాటు చేసిన తరువాత అఫీషియల్ డెలిగేషన్ ఒకటి ఏర్పడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఏ జిల్లాలలో ఏ పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఉందనేది ఇండస్ట్రియలిస్టులకు గయిడెన్సు యిస్తూ వారిని ప్రోత్సహించడానికి ఉపన్యాసాలు చెబుతూ వచ్చారు. దానికి రెస్‌పాన్స్‌గా కొన్ని పరిశ్రమలు వచ్చాయి. తరువాత ఎన్ని పరిశ్రమలు వచ్చాయో మాత్రము తెలియదు. అందువల్ల యిప్పుడు మన ముఖ్యమంత్రిగారు విదేశాలకు వెళ్ళి చేసినది తప్పు ఏమీకాదు. దానిని అంతగా విమర్శించ నక్కరలేదు. యిదివరకు ఎన్‌రిచ్ ఏర్పాటుచేసిన తరువాత చెప్పుకోదగ్గ యిండస్ట్రీస్ రాలేదు. నా నియోజకవర్గము ప్రక్కనే మిత్రులు జగన్నాధరావుగారి నియోజకవర్గంలో ఈ ఎన్‌రిచ్ క్రింద యిండస్ట్రియల్ ఏరియా బొలారం కాన్‌స్టిట్యుయన్సీలో సగం ఉండి నా నియోజకవర్గంలో సగం ఏరియా ఉంది. అక్కడ సైట్స్ ఏర్పాటుచేసి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేశారు. రోడ్లు, ఎలక్ట్రిసిటీ, నీటివసతి కల్పించారు. కాని యిండస్ట్రీస్ రాలేదు. అక్కడ ఏవో రెండు స్ట్రక్చర్స్ రైజ్ అయి ఉన్నాయి. చాలామంది అక్కడ పైప్ లైన్లు వేయడంలోనే ఉన్నారు. అక్కడ 200 ఎకరాల భూమిని యిండస్ట్రియల్‌గా ఉపయోగించు కోవాలి. అధికారులు ఉండి ఏమి సౌకర్యాలు కలుగజేస్తున్నారో చెప్పి యిండస్ట్రీస్ పెట్టడానికి పుష్ యిచ్చే పద్ధతిలో ఉండాలి. ఆ విధంగా ఒక డెలిగేషన్‌గా పోయి ప్రతిపక్షంలో ఉన్న పార్టీవారు అయినా, అధికార పక్షంలో ఉన్న పార్టీవారు అయినా విదేశాలలో చెప్పే అవసరం ఉంది. అది అఫీషియల్ డెలిగేషన్‌గాని, నాన్ అఫీషియల్ డెలిగేషన్ గాని ముఖ్యమంత్రిగాని, ప్రధానమంత్రి గాని, అందువల్ల ముఖ్యమంత్రిగారు విదేశాలకు పోయినది వ్యక్తిగతముగా నా అభిప్రాయము ఏమిటంటే మంచి పనిచేశారని, దానివల్ల యిండస్ట్రియల్‌గా డెవలప్‌మెంట్ కావడానికి పుష్ యిచ్చారని భావిస్తున్నాను. యితర దేశాలలో నాకు ఉన్న మిత్రులు ముఖ్యమంత్రిగారి పర్యటన వల్ల అమెరికాలో మంచి యింపాక్టు వచ్చిందని అన్నారు. అంతకుముందు కాంగ్రెసువారు వచ్చిన డెలిగేషన్స్ యిండస్ట్రియల్ డెవలప్‌మెంటుకు ఆంధ్రరాష్ట్రంలో కల్పిస్తున్న వసతులు యేమిటో చెప్పి వారిని ఏవిధంగానూ ఎన్‌లైటెన్ చేయలేదన్నారు. నేను ఎన్. టి. ఆర్. గారిని పొగడడానికిగాని, విమర్శించడానికి గాని యీ విషయాలు చెప్పడం లేదు. నేను ఇండస్ట్రీస్ విషయంలో ఎసోసియేట్ అయి ఉన్నాను కాబట్టి యీ విషయం చెబుతున్నాను. రెండవ ప్రణాళిక వరకూ ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీస్ విషయంలో దృష్టి చేయలేదు. ఈ అసెంబ్లీలో ఇండస్ట్రీస్‌మీద డిమాండ్లు వచ్చినపుడు చర్చ లేకుండానే పాస్ చేయడం జరిగింది. కాని మూడవ ప్రణాళిక తరువాతనే ఇండస్ట్రీస్ పైన ఎక్కువ శ్రద్ధ

చేసారు. యిదివరకు రాష్ట్ర బడ్జెటు అంతాకూడా పెద్ద పెద్ద ప్రాజెక్టుల మీదనే ఖర్చు చేయడం జరిగింది. ఆ వ్యవధిలో మహారాష్ట్ర, గుజరాత్, మద్రాసు మొదలైన యితర రాష్ట్రాలు ఇండస్ట్రియల్‌గా చాలా సెంట్రల్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఉపయోగించుకొని లాభపడుతూ వచ్చాయి. 1974–75 తరువాతనే చాలా ఎక్కువ శ్రద్ధచేస్తూ వచ్చాము. అది సంతోషకరమైన సంగతి. ఇందులో ఎన్. టి. ఆర్. చేశారని, యితరులు చేసారని కాకుండా రాష్ట్రం యిండస్ట్రియల్‌గా డెవలప్ కావాలి. నేను ఏ. పి. ఎస్. ఎస్. ఐ. డి. సి. చైర్మన్‌గా లేక ముందు నా కాన్‌స్టిట్యూయన్సీలో గాని, వైజాగ్‌లో గాని, తిరుపతిలో గాని ఇండస్ట్రీలు లేవు. అప్పుడు ఉన్న కాంగ్రెసు గవర్నమెంటు వెంగళరావుగారు, బ్రహ్మానందరెడ్డిగారు, చెన్నారెడ్డిగారి కాలంనుంచి యీ ఇండస్ట్రియల్ సౌభాగ్యము రాష్ట్రానికి లభించింది. కనుక నేను పార్టీని దృష్టిలో పెట్టుకొని చెప్పడం లేదు. యిది పార్టీ దృక్పథంతో చెప్పే సబ్జక్టు కాదు. ఇండస్ట్రియల్‌గా రాష్ట్రం డెవలప్‌మెంటు కావాలంటే అందరూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఇండస్ట్రియల్‌గా డెవలప్ అయితే దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య పోతుంది. అందుకోసం కావలసిన డబ్బును సమకూర్చడానికి పూనుకోవాలి. మన రాష్ట్రంలో అయితే నిరుద్యోగులలో సగంమంది వ్యవసాయ కూలీలు, సగం రోజులు పనిలేకుండా ఉన్నారు. వారిని పైకి తీసుకురావాలంటే యిండస్ట్రీలు కావాలి. అందువల్ల ముఖ్యమంత్రిగారు విదేశాలకు వెళ్ళి చాలా మంచి పనిచేశారని భావిస్తున్నాను. దీనితోపాటు మెడికల్, ఎడ్యుకేషన్‌ల విషయంలో సహాయం గురించి చెప్పారు. నాకు తెలిసినంతవరకు యీ సబ్జక్టులు పూర్వము పోయిన డెలిగేషన్‌వారు కూడా డీల్‌చేశారు. అందులో కొన్ని వచ్చి ఉంటాయి. కొన్ని విషయాలలో సహాయం రాకపోయి ఉండవచ్చును. యిప్పుడు అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. యిదివరకు అయితే కాంగ్రెసు పార్టీవారు పోయినప్పుడు వారిలో కూడా కొన్ని భేదాభిప్రాయాలు ఏర్పడినాయి. నా నియోజకవర్గం అయిన సంగారెడ్డిలో ఒక మెడికల్ కాలేజీ సిద్ధార్థ కాలేజి సిస్టమ్‌లో పెడతారని ప్రకటన చేశారు. నేను అప్పుడు మెడికల్ మినిష్టరు గారితో కాంట్రాక్టు చేస్తే అటువంటిది ఏమీకాదు. డొనేషన్స్ పద్ధతి అనేది మేము సిద్ధాంతరీత్యా ఒప్పుకోము. ప్రయిమ్ మినిష్టరుగారు ఒప్పుకోరని చెప్పారు. ఆ విషయం నేను ప్రజలకు పోయి చెబితే యిదే కాంగ్రెసులో అదే డెలిగేషన్‌లో పోయిన వారు కొందరుపోయి యీయన మదన్‌మోహన్‌గారు స్నేహితులు కనుక అబద్ధాలు చెబుతున్నారు. వీరు దానిని రానివ్వకుండా చేస్తున్నారని మామీద ప్రచారం చేశారు. ఆ విధంగా అప్పుడుకూడా విమర్శలు జరిగాయి. అది అన్‌ఫార్చ్యునేట్. యిండస్ట్రియల్‌గా గాని, మెడికల్‌గా గాని, భారతదేశానికి సహాయం క్రింద వస్తే అందరూ ప్రోత్సహించాలి. ఈ విషయంలో విమర్శలు చేయకుండా కనస్ట్రక్టివ్ సజషన్స్

యివ్వడం మంచిది. యిప్పుడు విదేశీ సహాయంగా చెబుతున్నది 158 కోట్లు ఫిగర్స్ కరక్టు అయితే ఆ డబ్బు రావడానికి మనపైన కొన్ని బాధ్యతలు ఉన్నాయి. ఆ ప్రాజెక్టులు మెటీరియలైజ్ కావడానికి డబ్బు అయితే వారిదగ్గర ఉంది. అక్కడ ఉన్న ప్రతి విదేశీ డాక్టరు దగ్గర, యింజనీరు దగ్గర డబ్బు ఉంది. ఆ డబ్బును భారతదేశంలో వినియోగించడానికి వారు సిద్ధంగా ఉన్నారు. కాని వారు యిక్కడ యిండస్ట్రీలు స్థాపించడానికి పదిచోట్ల కచేరీలు చేయలేరు. మంచి ఆఫీసర్లు అయితే వారికి సకాలంలో పనులు చేసిపెడతారు. మంచి ఆఫీసర్లు లేకపోతే వారు ప్రతిచోటకు తిరగవలసి వస్తుంది. కాబట్టి యీ యిన్వెస్టుమెంట్సు ఆఫర్స్ నిలబెట్టుకోవాలంటే సరైన ఆఫీసర్లను వేసి వారికి ఉపయోగపడేలా చూడాలి. రెండవది యిండస్ట్రీస్‌వారు పెట్టుకోవడానికి రోడ్లు, నీటివసతి, ఎలక్ట్రిసిటీ, వాటికి లైసెన్సులు, పర్మిట్లు మొదలైన సౌకర్యాలు కలుగజేయడానికి ఒకేచోట యూనిట్లు ఉండాలి. అదే ఉద్దేశ్యంతో ఒకసారి ప్రభుత్వంలో డిస్ట్రిక్టు యిండస్ట్రియల్ సెంటర్స్ అని జార్జి ఫెర్నాండెజ్‌గారు ఏది అయితే మొదలు పెట్టారో దానిని కాంగ్రెసు గవర్నమెంటు కూడా కంటిన్యూ చేసింది. సెంటర్లు అడిస్ట్రిక్టులో అన్ని పనులకు ఒకే బిల్డింగులో ఉండే ఏర్పాట్లు ఉండేవి. ఎందుకంటే యీ ఎంటర్‌ప్ర్యూనర్స్‌కు తిరిగే ఓపిక ఉండదు. వారు ఆ విధంగా యిరిటేట్ కాకూడదు. అందువల్ల వారికి సౌకర్యాలు కలుగజేసే విషయంలో ఢిలే కాకుండా ఆ విధంగా యిరిటేట్ కాకుండా చూడాలి. వారికి యిచ్చే ల్యాండు ఫీ ఆఫ్ డిస్‌ప్యూట్‌గా ఉండాలి. వారికి నీరు, ఎలక్ట్రిసిటీ రీజనబుల్ రేట్లలో ఉండాలి. యిక్కడ యిండస్ట్రియలిస్టులకు, అక్కడ విదేశాలనుంచి వచ్చే యిండస్ట్రియలిస్టులకు తారతమ్యం చూపకూడదు. వారు డబ్బు పెట్టుబడిలో వెనుకకు పోరు కాని ఢిలే అయితే యిరిటేట్ అయి వెనుకకు పోతారు. కాబట్టి ఎన్నో కోట్ల రూపాయలు తెచ్చేమని ప్రచారంలో చెప్పేకంటే ఆచరణలో అవి యిక్కడకు వచ్చేలా చూడాలి. ఒక అమెరికా దేశంలోనే కాకుండా మిడిల్ యీస్ట్ దేశాలలో చాలామంది యిక్కడనుంచి వెళ్ళి పనిచేస్తున్నవారు ఉన్నారు. వారు సంపాదించిన డబ్బు యిక్కడ చిన్న యిళ్ళు ఉంటే పెద్ద యిళ్ళుగా చేసుకుంటున్నారు. ముస్లిమ్ సోదరులు పెళ్ళిళ్ళపైన చాలా సింపుల్‌గా ఖర్చు పెట్టేవారు. కాని వారు నిష్ప్రయోజనకరంగా వారి మతంలో నిబంధనలు ఉన్న వాటిపైన కూడా ఖర్చు పెడుతున్నారు. ఆ డబ్బును పరిశ్రమల స్థాపనలో యిక్కడ వాళ్ళు ఖర్చుపెట్టే అవకాశం ఉంది. అందువల్ల యితర దేశాలనుండి

వచ్చే డబ్బు ఒక్క అమెరికానుంచే కాకుండా అన్ని దేశాలనుంచి రావడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తరువాత అమెరికాకు వెళ్ళినందుకు ఎక్స్‌పెండిచర్ విషయంలో ఎన్. టి. ఆర్. ఖర్చు విషయంలో చాలా కన్‌సర్‌వేటివ్ అని డబ్బు రిలీజ్ విషయంలో ఉదారత్వంలు కారని చెబుతూ ఉంటారు. కాబట్టి వారు ఎగస్ట్రా ఎక్స్‌పెండిచర్ చేసి ఉండరని అనుకుంటాను. వారితో పోయిన ఆఫీసర్లలో అప్పారావు గారు తప్ప మిగతా ఆఫీసర్లు అందరూ నాకు తెలిసినవారే. నా దృష్టిలో మంచి ఆఫీసర్లే అక్కడకు పోయారు. అక్కడకు పోయినవారి నాన్ అఫీషియల్స్ లిస్టు నా దగ్గర లేదు. యిక పోయిన అఫీషియల్స్ విషయంలో నాకు సంశయం ఏమీ లేదు. కాని వారు ప్రిపేర్ చేసిన రికార్డులు యీ సభలో యిస్తే తప్పు ఏమీలేదు. యిక రిలిజియస్ ఫంక్షన్స్ చేసినప్పుడు సెర్మనీస్ ఒప్పుకోకూడదనే వాడిలో నేను ఒక్కడిని. బహుశా ఒక్క ప్రయిమ్ మినిస్టరు తప్ప అన్ని ఫంక్షన్సులోనూ కొబ్బరికాయలు కొడతారు. అగరబత్తులు పెడతారు, బొట్టులు పెడతారు. ప్రయిమ్ మినిస్టరు అయితే ట్రయిబల్ ఏరియాస్‌లో బొట్లు పెట్టుకోవడం చూశాను కాని కొబ్బరికాయలు కొట్టినట్లు చూడలేదు. యిటువంటి సెర్మనీస్ మానుకోవాలి. ఈ గవర్నమెంటు ఫంక్షన్స్‌లో మత సంబంధమైన సెర్మనీలు దయచేసి చేయకూడదని చెబుతున్నాను. అమెరికాలోగాని ఇండియాలోకాని యిలా కొబ్బరికాయలు కొట్టడం చేయకూడదు. మంత్రాలు చదివితే ఒవాసీగారంటారు వారి ఖురాను చదవాలని. అది ఒక పరనా భయములాగ తయారవుతుంది. అది మంచిదికాదు. ఆ పద్దతులను మానుకోవడం ఉత్తమ మార్గము. లాకెట్స్ ఇకముందు తీసుకుపోకుండా వుండడం ఉత్తమం. మన రాష్ట్రానికి సంబంధించిన యూనిక్ ఐటమ్స్ హేండీక్రాఫ్ట్స్, చారిత్రాత్మక వస్తువులు తీసుకుపోవడములో తప్పులేదు. జనరల్‌గా హైదారాబాదుకు వచ్చినవానికి చార్మినార్ మెమెంటో యిస్తాము. నాట్యములో ఆరితేరిన వారికయితే నటరాజ్ విగ్రహలను ప్రెజెంట్ చేస్తారు. ఊలు శాలువాలు ప్రెజెంటు చేస్తారు. ఆ సంప్రదాయం ప్రకారం చేయడం మంచిది. దాన్నిగురించి జైపాల్‌రెడ్డిగారు చక్కగా చెప్పారు. ఈ సమస్య ఎందుకు కాంట్రోవర్సీగా తయారయినదంటే మనము ప్రతి దానిని పొలిటికల్ యాంగిల్‌నుంచి చూడడానికి అలవాటు పడిపోయాము. ఎవరు ఎక్కడకు పోయినా పొలిటికల్ యాంగిల్ నుంచి చూడడానికి అలవాటు పడినాము. రీజినలిజమ్ ఇతర దేశాలకుపోయి ఆంధ్రులము, తెలుగువారము అనే సమస్యమీద

చర్చలు జరిగాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో చెప్పాము. గెలిచిన ఉత్సాహములో ఉన్నారు. సమాజాన్ని శాసన సభ్యులను సంతృప్తి పరచాలని చెప్పాము. ఈ రాష్ట్రములో రీజినలిజమ్‌ని పెంచరు, సెపరేటిస్టు టెండెన్సీలను కల్పన చేస్తారు, ముందు భారతీయులము, తరువాత ఆంధ్రులము అని ఋజువు చేస్తారు అని ఎన్. టి. రామారావు గారిపైన, వారి పార్టీపైన ఆశలు పెట్టుకొన్నాము. ఆల్ ఇండియా లెవెల్‌లో నాన్ కాంగ్రెసు పార్టీలను అన్నింటిని కలుపు కొనడానికి కృషిచేస్తూ ముందు భారతీయులము, తరువాత ఆంధ్రులము అని ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలు విన్నతరువాత వారిమీద ఏమయినా ఎప్రెహెన్షన్ వుంటే అవి పోయినవి. రాజకీయ ప్రయోజనాల కోసము రీజినల్ బేసిస్‌మీద కాస్టు బేసిస్‌మీద చేసే వీలులేదు. ఇదివరకు చేయి కాల్చుకొన్నాం. మొత్తము భారత దేశం ఐక్యతగా వుంటే ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వుంటేనే మనము ఉంటామనేది అన్ని పార్టీలలోను వుందనేది కలుగుతున్నది. అమెరికాకు పోయి నపుడు తెలుగు ప్రజలు, తెలుగు దేశము అంటున్నప్పుడు తప్పులేదు. ఉద్దేశ్యము ముఖ్యం. భారతదేశానికి వ్యతిరేకమనే సమస్య రానపుడు దీనిని పెద్దగా తీసుకొన వలసిన అవసరం లేదు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా చెబుతారు. జైపాల్ రెడ్డిగారు షేక్స్పియర్ లాంగ్వేజిలో భాషణ చేస్తారు. మదన్‌మోహన్‌గారు మృదు భాషలో భాషణ చేస్తారు. నేను గ్రామ్య భాషలో భాషణ చేస్తాను. ముఖ్యమంత్రి గారు మన దేశాన్ని ఇంకొక దేశముతో పోల్చారు అంటే దానిని అంత సీరియస్‌గా తీసుకోవలసిన అవసరంలేదు. ఉద్దేశ్యములో చాల అడ్వాన్స్ అయినారు. భారత దేశానికి వ్యతిరేకమని కాని, ప్రధాన మంత్రికి వ్యతిరేకమని కాదు. చాలమంచి నిజాం గవర్నమెంటును చూశాము. కాంగ్రెసు గవర్నమెంట్లను చూశాము. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వాన్ని చూస్తున్నాం. ఎన్నో మార్పులు చూస్తున్నాము. రాష్ట్ర ములో ఒక పార్టీ గవర్నమెంటు కేంద్రములో ఇంకొక పార్టీ గవర్నమెంటు. ఈ ఎక్స్‌పెరిమెంటును సక్సెస్ చేసే బాధ్యత మనందరిపైనా వుంది. లైసెన్సులు. చాల రిలాక్స్ చేయవచ్చు. కొన్ని రిజిస్ట్రేషన్ చేస్తే సరిపోతుంది. మోనోపలీ ఉన్న వారికి అప్లయి అవుతుందో వారికి యిబ్బంది కాని తక్కినవారికి యిబ్బంది లేదు. లైసెన్సులు పొందడములో యిబ్బంది వుండదు. రెండవ ప్రణాళిక ఆఖరు వరకు మా రాష్ట్రములో ప్లానింగ్ కమిషన్ నుంచిగాని, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి

గాని 4 శాతం కంటె వినియోగించలేదు కనుక బ్యాక్‌లాగ్ పూడ్చడానికి మాకు అ నముగా యివ్వండి అని సంపాదించి అన్ని జిల్లాలను పారిశ్రామిక ప్రదేశాలుగ తయారుచేసినప్పుడు వచ్చే మన సంతానానికి సేవ చేసినవారమవుతాము. నేను ఎ ఐ డి సి చైర్మన్‌గా వుండే కాలములో ప్రతి జిల్లాలో ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ కావ లన్నాము. అలా ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఏర్పాటు చేసినపుడు ఏ జిల్లావారు ఆ జిల్లా లోనే వుంటారు. అందువల్ల ముఖ్యమంత్రిగారి పర్యటనను పొలిటికల్ యిస్యూగా చేయకుండా, దీనిలో పెద్ద విమర్శ లేకుండా ముందుకు పోవడం బాగుంటుందని మనవి చేస్తున్నాను.

SRI A MADAN MOHAN :— In my party except myself no other person has been allowed to speak.

MR. SPEAKER : - I will give one hour tomorrow.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, మన ముఖ్యమంత్రి అమెరికాలోని పిట్స్‌బర్గ్ ప్రవాసాంధ్రుల కోరికపైన అక్కడకు వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ప్రజ లందరూ సంతోషించదగిన విషయం. దీన్ని గురించి కామెంట్ చేయడం అనవసర మని భావిస్తున్నాను. మన ముఖ్యమంత్రి ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నారని మన ఆంధ్రప్రజలే కాకుండా భారతదేశ ప్రజలందరూ వేయి కళ్ళతో గమనిస్తున్నారు. మనము ఎయిర్ కండిషన్ రూములో కూర్చొని ఏదో మాట్లాడినంతమాత్రాన సరిపోదు. ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రమైన పారిశ్రామికాభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యముతో ప్రవా సాంధ్రుల కోరిక మీద ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్ళడం జరిగింది. అక్కడి వారు మన రాష్ట్రములో పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడం వల్ల వారికి మనము ధన్యవాదాలు తెల్పవలసిన అవసరం ఉంది. అనుభవజ్ఞులైన శ్రీ రామ చంద్రా రెడ్డిగారు చక్కగా చెప్పారు. వారు తెల్పిన అభిప్రాయాలతో నేను చాల వరకు ఏకీభవిస్తున్నాను. దీన్ని గురించి కొంతమంది ప్రతిపక్ష నాయకులు పదేపదే విమర్శచేయడం అంత మంచిదికాదు. తెలుగు పీపుల్ అని అక్కడ ఏదో అన్నారని ప్రాంతీయ తత్వముతో, సంకుచితత్వముతో విమర్శిస్తున్నారు. అది అంత మంచిది కాదు. ప్రజలకు మనకన్న బాగా తెలుసు. వారంతా శ్రద్ధగా గమనిస్తున్నారు. కాశ్మీరులో ఏమి జరిగింది ? హిందువులకు ముస్లిములకు తగువుపెట్టి హిందువులను

సపోర్టు చేయడం, ఏమి దారుణాలు జరిగిందీ తెలుసు. అలాగే పంజాబులో అల్లకల్లోల పరిస్థితి ఎంత తీవ్రరూపము దాల్చిందీ తెలుసు. సంత్ బింద్రేన్‌వాలాకు సపోర్టు యిచ్చినది ఎవరు ? యావత్తు ప్రపంచానికి తెలుసు. మద్రాసులోని అన్నా డి ఎం కె ను ప్రాంతీయపార్టీ అని విమర్శిస్తూ దానితో చేతులు కలపడం సిగ్గుచేటైన విషయం. ఒకరిని విమర్శించే ముందు వారి పరిస్థితి గమనించుకోవాలి. పట్టిగా విమర్శ చేయడం అంత మంచిదికాదు. కాంగ్రెసు పార్టీ అధికారములో 30 సంవత్సరాలు వుండవచ్చు. ఈనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎవరు అధికారములో ఉన్నా ఆంధ్రప్రదేశ్ బాగుపడాలి. నిరుద్యోగ సమస్య పోవాలి. ప్రతి ఒక్కరూ ఉన్నతస్థితిలో ఉండే ప్రయత్నం చేయాలి తప్ప ప్రతి చిన్నదానికి దుయ్యబడుతూ చిలువలు పలువలు చేయడం హాస్యాస్పదము. ముఖ్యమంత్రిగారి అమెరికా పర్యటనను ప్రతిపక్షాలవారు కూడ అవగాహన చేసుకొని వారుకూడ సమర్థించడం మంచిదని నా అభిప్రాయం. తెలుగుదేశంపార్టీ తప్పులు చేస్తుంటే ఎత్తి చూపించవచ్చు కాని తమలపాకు ఒకటి, తలుపు చెక్క రెండు అనే పద్ధతిలో పోవద్దు.

శ్రీ మహ్మద్ రజబ్‌అలీ :— అధ్యక్షా, మన దేశం సామ్రాజ్యవాదుల దోపిడీకి గురయ్యి అనేక సంవత్సరములనుంచి బీదరికంలో ఉన్న సంగతి మనందరికి తెలుసు. మనదేశంలో అతర్భాగమయిన ఆంధ్రరాష్ట్రం అలాంటి ఫ్యూడల్ దోపిడీలకు గురయ్యి మొత్తం బీదరికంతో అన్ని రంగాలలో దరిద్రంతో కొట్టుమిట్టాడుతున్న సంగతికూడా తెలియనిదికాదు. అయితే ఈ దేశానికి ఈ దరిద్రం ఈనాడు పట్టినది కాదు. గత 200 సంవత్సరాలుగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో మొదలయ్యి అనేక మంది దోపిడీచేసి ఈ అధ్వాన్న స్థితిలో వదిలివేశారు. మనదేశం 35 సంవతరాల తరువాత స్వాతంత్ర్యం లభించిన తరువాత, అనేక రాష్ట్రాలలో ఖనిజపదార్థాలు అనేకం ఉండికూడా, అనేకమయిన మెటీరియల్సు మన దేశంలో మన రాష్ట్రంలో ఉండికూడా, పారిశ్రామికవంతం కాకుండా, స్వయం సమృద్ధికాకుండా భారతదేశంలో అంతర్భాగమయిన మన రాష్ట్రంకూడా మరీ అధ్వాన్నస్థితిలో వున్నసంగతి మనకు తెలుసు. ఏదయినా ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేసి స్వయంసమృద్ధి చేయడా డానికి కావలసినకృషిలో కార్యక్రమంగానే మన ముఖ్యమంత్రిగారు విదేశపర్యటన పేరుతో అమెరికా వెళ్ళారు. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. దానితోబాటుగా

వారి పర్యటనలో వారు చాలావిషయాలు సాధించడానికి వెళ్ళారు. వారు చేసినకృషిని 7 పేజీలలో మనకు చెప్పారు. ఇతర ప్రచార సాధనాలద్వారా వారి ప్రసంగాలు విన్నాము. అనేక సమస్యలు సాధించడానికి వారుచేసిన కృషిని శంకించవలసిన అవసరంచేను. ఏమేరకు ఫలప్రదం అవుతుందో ఆశించడంలో తప్పులేదు. ఇలాంటికృషి చేయవలసిన అవసరం ఉంది. మనంకూడా ఒక రకంగా ఇబ్బంది పడుతున్నాము కనుక ఎంతవరకు ఫలప్రదం అవుతుందోనని ఆశావాదులు ఆశించడంలో తప్పులేదు. వారి ప్రకటనలద్వారా, వారి ప్రసంగాలద్వారా రు. 159 కోట్ల రూపాయలని చెప్పారు. ఈ రు. 159 కోట్లు మనం ఇక్కడ ఇచ్చే ఎక్విప్‌మెంటుతోసహా అవుతుందా ? లేక అక్కడినుంచే వచ్చేటటువంటిదా ? ఈ విషయం స్పష్టంగాలేదు. అనేక పద్ధతులలో స్థలాలు ఇవ్వడం, యితర విషయాలలో యివ్వడం, యిక్కడ వున్నటువంటి బ్యాంకులు బ్యాంకింగు చేయడం అనే విషయం స్పష్టంగా లేనందున ఈ రు. 159 కోట్ల రూపాయల గురించి చాలామంది వ్యాఖ్యానాలు చేస్తున్నారు. కాబట్టి ఈ రు. 159 కోట్లు అక్కడినుంచే వస్తుంది అంటే చాలా సంతోషం. అదనముగా ఇక్కడి బ్యాంకులు అప్పులు ఇవ్వడానికి అవకాశంవుంది. దానిని కూడా తెలుసుకోవలసిన అవసరం వుంది. ఐతే మరొకవిషయం మాత్రం మనవిచేస్తున్నాను. ఈ దేశ పురోభివృద్ధికి, ఈ రాష్ట్ర పురోభివృద్ధికి అనేకమంది ఏరకంగా తోడ్పడ్డారో పాలకులైనవారు ముఖ్యంగా ఈదేశాన్ని దారిద్ర్యంనుంచి తొలగించడానికి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ గారు విదేశాలనుంచి అప్పులు తెచ్చారు. చాలా మోయలేని అప్పులుకూడా వున్నాయి. అప్పులవల్ల చాలా దుస్థితులు వచ్చేలా వున్నాయి. ఈదేశం ఋణగ్రస్తంగా ఉన్న సంగతి తెలియనిదికాదు. మనదేశం సెల్ఫ్‌సఫిషియన్సీ కావాలని సోవియట్ రష్యా మనకు అపూర్వమయిన సహాయాన్ని ఉదారంగా అందించింది. భారత దేశంలో ఉన్నటువంటి కోటానుకోట్ల ప్రజలు ఇది గమనిస్తున్నారు. అమెరికాలో ఉన్నటువంటి తెలుగువారు మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినవారు అక్కడ వారి అవసరాలను తీర్చుకున్న తరువాత మిగిలిన డబ్బును ఈ మాతృదేశానికి ఇచ్చి వారి భక్తి ప్రపత్తులను చూపుతున్నారు. అక్కడ వారు సుఖసంపదలతో మంచిగా బ్రతుకుతున్నారు అని అంటున్నారు. వారు మనకు సహాయంచేయడానికి వచ్చినపుడు వారికి కావలసిన విధంగా ప్రభుత్వం తోడ్పడి ఇక్కడ ఉన్నటువంటి ఖనిజసంపద్ద్వారా లేదా ఇతర మెటీరియల్సును అందించడానికి దీనిని సద్వినియోగం చేసుకోవడానికి

మన రాష్ట్రం స్వయంసంవృద్ధి పొందడానికి తోడ్పడవలసిన అవసరంవుంది. భిలాయి, రూర్కేలా పారిశ్రామికవంతంగా ఉంది ఎంతో అభివృద్ధిచెంది మరింతునకలుగా ఉన్నాయి. మనదేశంలో ఇనుము, ఉక్కు పరిశ్రమలు ఎన్నో ముందుకుపోతు న్నాయి. వాటిని ఆధునికంగా అభివృద్ధి పరచడానికి అక్కడినుంచి సాంకేతిక నిపుణు లను పంపించారన్న విషయం గమనించవలసిన అవసరం ఉంటుంది.

ఇప్పుడు మన ఎన్. టి. రామారావుగారి పర్యటన గురించి కొన్ని వ్యాఖ్యానాలు జరిగాయి. వారు అక్కడకు వెళ్ళేముందు కొన్ని అనుమానాలకు తావునిచ్చే విధంగా పత్రికలలో వచ్చిన వార్తలు ఆధారం తీసుకొని మత పర్యటన విధంగా చిత్రీకరిం చారు. వారు మసలిన తీరును ఆధారంగాచేసుకుని పెద్ద ప్రకటనలు రావడం జరిగింది. దానిపైన మేము మా పార్టీతరపున ఈ విషయంలో ఒక లేఖ వ్రాశాము. మీరు ఈ రాష్ట్రానికి ఒక సెక్యులర్ పద్ధతిలో ఎన్నుకోబడినారు. మన రాష్ట్ర ప్రతినిధిగా విదేశాలకు వెళ్ళారు. ఆ వుద్దేశ్యం మేరకు మీరు పర్యటనచేసి శుభవంతంగా తిరిగి రావలసిన అవసరం వున్నదని వ్రాశాము. లార్డు వెంకటేశ్వరుడు మన రాష్ట్రంలో చాలా పెద్ద దేవుడు. ఈ సందర్భంలో ఆయన లాకెట్సులాంటివి తీసుకువెళ్ళడం మంచిది కాదనికూడా స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఆ రకమయిన పద్ధతులు మన రాష్ట్రానికి మంచిది కాదు. మీరు ఎన్నుకోబడిన పద్ధతులు అలా విషాగ్రహం లేవు. దానిని మడికట్టుకోవలసిన అవసరం వుంటుందని మా పార్టీ స్పష్టంచేస్తోంది. నిజంగా వారుకూడా తరువాత కొంత స్పష్టంచేసారు. అన్ని మతాలకు సంబంధించిన చిహ్నాలు తీసుకువెళ్లారు. వివిధరకాల బహుమతులు ఇవ్వడం జరిగింది అని వారు స్పష్టంచేసారు. ఈ దేవుళ్ళ లాకెట్లు తీసుకుపోవడం అనేది ఒక చీప్ మినిస్టరుగా 6 కోట్ల ఆంధ్రులకు ప్రతినిధిగా వుంటూ ఒక ప్రభుత్వానికి ప్రతినిధిగా వెళ్తున్నపుడు ఆ పని చేయకూడదని విస్పష్టంగా చెప్పడంకూడా జరిగింది. అది మరలా ఇక్కడ నేను పునశ్చరణ చేస్తున్నాను. దానిలో ఒకరకమయిన అపోహలకు దారితీసే అవ కాశం ఉందని రామచంద్రారెడ్డిగారుకూడా చెప్పారు. ఇక్కడ ఒకరకమైన మతపరమైన కాస్మోపాలిటన్ మన రాష్ట్రంలో వుంది. అలాంటిదశలో ఇతర మతాల వారికి ఇబ్బంది కలిగేదిగా వుంటుంది. దానిపైన ఎక్కువ చెప్పదలచుకోలేదు. మతపర మయిన ప్రచారాలు, మంచివాడయినా పిచ్చివాడిని చేయవలసిన అవసరం వుంటుంది. ఆ పిచ్చితనాన్ని చూచి బజారులో గేలిచేయడం జరుగుతుంది. ఒక పెద్ద మౌఢ్య

మయిన, గొప్పగుంటలాటి విషయం. ఇది కంపుగొట్టే విషయం. వారు ఏధ్యే యంతో ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి వచ్చారో ఆ పద్ధతిలో కొనసాగడం, ఆ రక మయిన ధ్యేయాన్ని పూర్తిచేయడం అనేది కొనసాగాలని మనవి చేస్తున్నాను. వారు అమెరికా వెళ్ళి వచ్చినందుకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆశించిన ఫలితం ఆశావంతంగా కార్యాచరణకు వచ్చినపుడు మాత్రమే వారిని మెచ్చుకొనవల సిన అవసరం వుంటుందని మనవిచేస్తూ మీరు నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతుంటున్నాను.

1-30 P. M.

MR. SPEAKER :— Now I adjourn the House till 8-30 a m. to-morrow.

(The House then adjourned to meet again at 8-30 a. m. to-morrow, i.e., the 29th June 1984.)